WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, జూన్ 22, 2024 | సంపుటి - 20 | సంచిక 282 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



# బిఆర్ఎస్‌కు ఝలక్

- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేత పోచారం
- పోచారం ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించిన సిఎం రేవంత్
- తండ్రీకొడుకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం
- తెలంగాణ అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నట్లు ప్రకటన
- రైతు సంక్షేమం కోసమే అని ప్రకటించిన శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,జూన్21(నినాదం):

2లో..

భారాసకు భారీ షాక్ తగిలింది. తెలంగాణ మాజీ స్పీకర్, భారాస బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పోచారంతో పాటు ఆయన కుమారుడూ కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల సందడి సద్దు మణగడంతో కాంగ్రెస్ ఆకర్ష్‌కు పదను పెట్టింది. చాపకింది నీరులా వ్యయహారం చక్కబడింది. అనూహ్యంగా పోచారం శ్రీనివాసరెడ్డి స్వయంగా సిఎం రేవంత్‌ను తన ఇంటికి ఆహ్వానించారు. దీంతో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపి బలరామ్ నాయక్ తదితరులు నేగా పోచారం ఇంటికి వెళ్లారు. కాసేపట్లోనే ఈ ప్రకటన వచ్చింది.

# ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు దక్కని ఊరట

## కవిత కస్టడీ జూలై 9 వరకు పొడిగింపు

## కేజ్రీవాల్ బెయిల్‌పై హైకోర్టు స్టే..తీర్పు రిజర్వ్

న్యూఢిల్లీ(నినాదం):



ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు ఊరట దక్కడం లేదు. ఆమె బెయిల్‌ను కోర్టు తిరస్కరించడమే గాకుండా జులై9 వరకు కస్టడీని పొడిగించింది. ఇక ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ బెయిల్ వ్యవహారం హైకోర్టుకు చేరింది.

2లో..

# బరితెగింపు..!

పెద్దపల్లి జిల్లాలో రేషన్ మాఫియా

## దొంగల గుప్పిట్లో పేదల బియ్యం | అన్ని వేళలా అక్రమ రవాణా

- సివిల్ సప్లై అధికారులనే బెదిరిస్తున్న వైనం
- ఐకెపి సెంటర్లను తలపిస్తున్న అక్రమ నిల్వలు
- వారంలో నాలుగు డంపుల స్వాధీనం
- జిల్లాను పంచుకున్న ఇద్దరు డాన్‌లు



పెద్దపల్లి రూరల్, జూన్ 21 (నినాదం):

సహజంగా అర్ధరాత్రివేళ జరిగే రేషన్ అక్రమ దందా..., పెద్దపల్లి జిల్లాలో పట్టపగలే ధర్జాగా సాగుతోంది.సివిల్ సప్లై బృందం వరుస దాడులు చేపడుతున్నా, లక్షలు పంచుతున్నా మనే ధీమాతో మాఫియా మాత్రం తమ దందాను ఆపడంలేదు. రవాణాకు అనువుగా ఉండేందుకు ప్రధాన రహదారులను ఆనుకునే బియ్యం డంపులను ఏర్పాటు చేసుకుంటున్నరు. వీరిదందాలో భాగంగా ఊరి పొలిమేర ప్రాం తాల్లో నిల్వచేసిన డంపులకు రక్షణగా పెద్దమొత్తంలో తమ మనుషుల్ని కాపలాగా పెడుతున్నరు. పోలీసులు మినహా ఇతర ఎవరు వాటివద్దకు వచ్చినా భౌతిక దాడులకు సైతం ఆ ముఠా సభ్యులు వెనుకాడటంలేదు. ఇటీవల సుల్తానాబాద్ పట్టణం మార్కండేయకాలనీ, ఇదే మండలంలోని దేవునిపల్లి, ధర్మారం మండలం నర్సింహులపల్లిల్లో జరిగిన పలు దాడుల్లో సివిల్ సప్లై అధికారులకు ఎదురైన పరిస్థితులే పై అంశానికి అద్దంపడుతున్నాయి. కాగా సదరు డంపులు పోలీ సు ఠాణాలకు సైతం కూతవేటుదూరంలోనే ఉండటం పలువురిలో ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. రాత్రిపగలు తేడాలేకుండా సాగుతున్న రేషన్ అక్రమ రవాణా సత్తాఏంటో స్పష్టమవుతోంది.



డిఎస్ఓను చుట్టుముట్టిన రేషన్ అక్రమ రవాణా దారులు

## నియంత్రణలో నిరంతరం..

రేషన్ అక్రమ రవాణాలో అక్రమార్కులు ఎంత బరితెగించినా జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేం కుమార్ సైతం విధుల్లో ఏమాత్రం రాజీపడటంలేదు. సమాచార మందిన నిమిషాల్లోనే అక్రమ నిల్వల్ని హస్తగతం చేసుకుంటున్నరు. మహిళల్ని,ఎంతటి మాస్ గ్యాంగును ఉసిగొల్పినా వారికి తన దూకుడు రుచిచూపిస్తున్నారు. ఒకేవారంలో నాలుగు డంపుల్ని పట్టుకోవటమే ఇందుకు చక్కటి నిదర్శనం. గడిచిన ఆరు నెలల్లో మొత్తం 45 కేసులకు గాను రూ 17,32,587 విలువ గల 11,90 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారు.

## అందరి సహకారం ఇద్దరి వ్యవహారం ..

ఇలా ఉండగా ఎన్నో ఏళ్లుగా నిరాటంకంగా జిల్లాలో సాగుతున్న ఈ రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అసలు వారసులు సుల్తానాబాద్ మండలంలోని ఒకే ఊరికి చెందిన ఇద్దరు బిల్లారంగాలు.వీరు తొలుత ఒకేచోటనుండి దందాను సాగించినా కొంతకాలానికి జిల్లాను రెండుగా పంచుకున్నారు.ఒకరుజూలపల్లి,ఎలిగేడు,పెద్దపల్లి,సుల్తానాబాద్ పరిధి. మరొకరు కమాన్ పూర్, పాలకుర్తి, అంతర్గాం, ధర్మారం, వెల్గటూర్ లలో దందాను నిర్వహిస్తారు. సివిల్ సప్లై,ఎన్ ఫోర్స్ మెంట్ తదితర ఎన్ని దాడులయినా కేసుల్లో మాత్రం వీరి పేర్లు ఉండవు. కేసులకోసం డమ్మీ నిందితుల్ని సిద్ధంగా ఉంచుకోవటం,ఆపై వారిని బయటికి తీసి ఎంతోకొంత ముట్టచెప్పటం ఈ ఇద్దరికీ అతి సాధారణతంతు.

### మరింత నిఘా పెంచుతాం

### డిఎస్ఓ ప్రేమ్ కుమార్

రేషన్ అక్రమ రవాణా విషయంలో ప్రతిక్షణం అలర్ట్‌గా ఉంటున్నాం. ఒకే వారంలో నాలుగు అక్రమ నిల్వల్ని స్వాధీన పర్చుకున్నాం. అక్రమ రవాణాకు పాల్పడితే ఎవ్వరినీ ఉపేక్షించేది లేదు. మరింత నిఘా పెంచి తొందరలోనే పూర్తి దందాకు ఫల్ స్టాప్ పెడతాం.



### కలిసొచ్చిన కరీంనగర్ సిపి ఎఫెక్టు..

వీరిలో ఒకరికి కరీంనగర్ సిపి మహంతి అడ్మినిస్ట్రేషన్ సైతం కలిసొచ్చింది.అక్కడి పోలీసులు అక్రమ దందాలకు కళ్లెం వేయటంతో కరీంనగర్ ఆ పరిసర ప్రాంతాల్లోని చిరు దొంగలు సుల్తానాబాద్ దారిపట్టారు. దీంతో అప్పటివరకూ పెద్దపల్లికే పరిమితమైన బిల్లా వ్యాపారం కరీంనగర్, చొప్పదండి,జగిత్యాల తదితర ప్రాంతాలకు సైతం విస్తరించింది.

### లక్షలు పంచి కోట్లు గడించి ..

ఏముంది విషయం రేషన్ బియ్యానిదే కదా అనుకుంటే పొరాపాటే నినాదం జరిపిన పరిశోదనప్రకారం జిల్లాలో రేషన్ అక్రమ రవాణాపై ఈ ఇద్దరూ ప్రతి నెలా తలా కోటి సంపాదిస్తారు. మామూళ్లు పోనూ వెనకేసేది రూ 80 లక్షల పైనే ఈ లెక్కన ఈ బిల్లా రంగాలు ఈ దందాలో ఇప్పటికే సర్కారు సొమ్ము తలా వంద కోట్లు కొల్లగొట్టినట్లు వారి జీవన విధానమే రుజువుచేస్తోంది.

### కలెక్టర్ కల్పించుకుంటేనే కళ్లెం..

పేదప్రజలకోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పంపిణీ ఇలా పక్కదారి పట్టి ప్రయివేటు వ్యక్తుల జేబులు నిండటాన్ని సామాజికవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పక్కజిల్లాలో రవ్వంతైనా లేని రేషన్ అక్రమ రవాణా పెద్దపల్లిలో మాత్రం ధర్జాగా సాగటం వెనుక ఆంతర్యమేంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ చొరవచూపి ఈ సర్కారు సంపద విధ్వంసానికి అడ్డుకట్టవేయాలని పలువురు కోరుతున్నారు.



దేవునిపల్లిలో బియ్యం అక్రమ నిల్వ



సుల్తానాబాద్ లో పట్టుబడిన రేషన్ బియ్యం



# పోచారం కాంగ్రెస్‌లో చేరికతో బిఆర్ఎస్ ఆగ్రహం

## ఇంటిముందు ఆందోళనకు దిగిన బాల్క సుమన్

## అరెస్ట్ చేసిన పోలీసులు

2లో..

హైదరాబాద్, జూన్21(నినాదం):



పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరిన క్రమంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్, ఇతర భారాస నేతలు పోచారం శ్రీనివాసరెడ్డి నివాసానికి చేరుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అక్కడ ఉన్న సమయంలోనే నిరసనకు దిగారు. ఈక్రమంలో భారాస, కాంగ్రెస్ నేతల మధ్య తోపులాట, ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో బాల్క సుమన్, భారాస నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ ఇంటి దగ్గర బాల్క సుమన్ నేతృత్వంలో ఆందోళన నిర్వహించారు.

# చొప్పదండి ఎమ్మెల్యే సత్యం భార్య ఆత్మహత్య

## భర్తకు ఫోన్ చేసిన మరుక్షణం ఉరేసుకుని బలవన్మరణం

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



కరీంనగర్/హైదరాబాద్, జూన్21(నినాదం):

కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య రూపాదేవి ఆత్మహత్య చేసుకున్నారు. హైదరాబాద్ అల్వాల్ పంచశీల కాలనీలోని ఇంట్లో గురువారం రాత్రి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. గత 12 సంవత్సరాల క్రితం రూపదేవిని ప్రేమించి వివాహం చేసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.. భార్య రూపాదేవి మధ్య మనస్పర్ధలు ఉన్నట్లు అనుమానం వ్యక్తమవుతుంది. రూపాదేవి మేడ్చల్ మునిరాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు.గత సంవత్సర కాలంగా కొంపల్లిలో పేట్ బషీరాబాద్ లోని దవేరియా విల్లాస్ లోని నివాసం ఉండేవారు. అయితే గత నెల రోజుల క్రితమే హైదరాబాద్, అల్వాల్ లోని పంచశీల కాలనీ రోడ్ నెంబర్ 12కి షిఫ్ట్ అయ్యారు. ఎమ్మెల్యే సత్యం`రూప

తరువాయి 2లో..

# రూ.2లక్షల రుణమాఫీ

- తెలంగాణ రైతాంగానికి శుభవార్త
- కేబినేట్ భేటీలో కీలక నిర్ణయం
- ఐదేళ్ల కాలంలో తీసుకున్న రుణాలకు వర్తింపు
- 2018 డిసెంబరు 11 కటాఫ్ తేదీగా నిర్ణయం
- 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకు పరిగణన
- మీడియాకు వివరాలు వెల్లడించిన సిఎం రేంవత్



హైదరాబాద్,జూన్21(నినాదం):

తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల వరకు రుణమాఫీ చేయాలని నిర్ణయించింది. ఏకమొత్తంలో రణమాఫీ చేయడంతో పాటు, విధివిధానాలను రూపొందించనుంది. ఈ క్రమంలో రుణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదం ఇచ్చింది. రుణమాఫీకి కటాఫ్ నిర్ణయించింది. డిసెంబర్ 9వ తేదీని రుణమాఫీ కటాఫ్ తేదీగా ఏకగ్రీవ తీర్మానం చేసింది రాష్ట్ర కేబినెట్. అంతేకాదు.. రుణాలన్నింటినీ ఏకకాలంలో మాఫీ చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 9, 2023 ముందు నాటికి తీసుకున్న రుణాలన్నింటినీ ఒకే విడతలో మాఫీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 47 లక్షలకు పైగా మంది రైతులకు ఊరట లభించనుంది. న్నికల హామీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతుల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో

తరువాయి 2లో..

# పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తే చర్యలు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, నినాదం:

రైస్ మిల్లర్లకు ప్రభుత్వం నుంచి ఎలాంటి వేధింపులు ఉండవని పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మాదాపూర్ హైటెక్స్‌లో మూడు రోజుల పాటు జరిగే మూకాంబికా రైస్, గ్రెయిన్‌టెక్ ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ప్రదర్శనలో బహుళజాతి, ప్రైవేట్ కంపెనీలకు చెందిన 120 స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ రైస్ మిల్లింగ్ పరిశ్రమను ముఖ్యమైన రంగంగా గుర్తిస్తామన్నారు. రైస్ మిల్లింగ్ వ్యాపారం, అనుమతులు, స్థాపన సులభతరం చేస్తామని ఆయన తెలిపారు. రైతులు, మిల్లర్లకు మేలు జరిగేలా చూస్తామన్నారు.

నినాదం



## చొప్పదండి ఎమ్మెల్యే సత్యం భార్య ఆత్మహత్య

**మొదటిపేజీ తరువాయి**

దేవికి ఇద్దరు పిల్లలు. కుమారుడు యోజిత్ (11 ) , కుమార్తె రిషిక శ్రీ (9). గత కొంత కాలంగా ఎమ్మెల్యే దంపతుల మధ్య విభేదాలు ఉన్నట్లు సమాచారం. రూపాదేవి తాను చనిపోతున్నట్లు వీడియో కాల్ చేసి ఎమ్మెల్యే సత్యంకు చెప్పగా.. ఆయన వెంటనే చొప్పదండి నుంచి కారులో హైదరాబాద్ కు బయలుదేరారు. అయితే ఆల్వాల్ చేరుకునేలోగానే రూపాదేవి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఇంటి సమీపంలో ఉన్న లేనివో ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె చనిపోయారని వైద్యులు తెలిపారు. భార్య మృతిని తట్టుకోలేక ఎమ్మెల్యే సత్యం హాస్పటల్లో స్పృహ తప్పి పడిపోయారు. కొంపెల్లిలోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో ఉన్న ఎమ్మెల్యేని మేడిపల్లి సత్యాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి మృతదేహాన్ని ఉదయం తరలించారు. ఆమె బలవన్మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

## పోచారం కాంగ్రెస్‌లో చేరికతో బిఆర్ఎస్ ఆగ్రహం

**మొదటిపేజీ తరువాయి**

ఆ క్రమంలో పోచారం ఇంట్లోకి బీఆర్ఎస్ నేతలు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బాల్క సుమన్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఆ క్రమంలో పోలీసులు బీఆర్ఎస్ నేతలను అడ్డుకోగా ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి చోటుచేసుకుంది. ఎంత సేపటికీ వినకపోవడంతో బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని సమాచారం తెలుసుకుని ఆయన ఇంటి వద్దకు చేరుకుని బాల్క సుమన్ నేతృత్వంలో ఆందోళన చేపట్టారు. అప్పటికే పోచారం సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి చేరుకుని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అయితే ఈసారి ప్రకటించనున్న మంత్రి వర్గంలో పోచారానికి మంత్రి పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

## సింగరేణికి నష్టం రాకుండా చూస్తా

### తెలంగాణ బిడ్డగా అది తన బాధ్యత
### కేంద్ర గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి
### సింగరేణికి కొత్త గనులు కేటాయించాలన్న భట్టి
### త్వరలోనే అఖిలపక్షంతో ప్రధానిని కలుస్తానని వెల్లడి




హైదరాబాద్,జూన్21(నినాదం):

సింగరేణి సంస్థకు నష్టం వాటిల్లకుండా చూస్తానని, తెలంగాణ బిడ్డగా అది తన బాధ్యత అని కేంద్ర గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లో బొగ్గుగనుల వేలాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పిన అంశాలను పరిశీలిస్తామని, సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు నష్టం రాకుండా చూస్తానని అన్నారు. ఆదాయం కోసమే బొగ్గుగనుల వేలం వేయడం లేదని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టామని కిషన్ రెడ్డి చెప్పారు. ఒడిశాలోని నైని బ్లాక్‌లో సింగరేణికి లాభం వచ్చే విధంగా ప్రొడక్షన్ స్టార్ట్ చేస్తామని అన్నారు. దీనిపై త్వరలోనే ఒడిస్సా, తెలంగాణ ప్రభుత్వాలతో మాట్లాడతామని కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కాలరీస్ లో కేంద్ర ప్రభుత్వానికి 49శాతం వాటా ఉందని చెప్పారు. సింగరేణిని కాపాడుకునే బాధ్యత కేంద్రంపైనా ఉందని చెప్పారు. గత ప్రభుత్వ విధానాల వల్ల సింగరేణి నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు. కమర్షియల్ మైన్ యాక్షన్ పారదర్శకంగా జరుగుతుందని, బిడ్డర్స్ కు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. పదేండ్ల క్రితం పరిశ్రమలకు పవర్ హాలీడే ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదని, కొత్త పాలసీ వల్ల నిరంతరం విద్యుత్ సరఫరా అవుతోందని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అవకాశం ఇస్తే అఖిల పక్షంగా వచ్చి ప్రధానిని కలుస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 10వ బొగ్గు వేలం పక్రియను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. సింగరేణికి భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ ప్రకారం సింగరేణి కి బొగ్గు బ్లాకులు కేటాయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున మల్లు భట్టి విక్రమార్క వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఢల్లీ నుంచి కాకుండా మొట్టమొదటి సారి కమర్షియల్ బొగ్గు గనుల వేలం పక్రియ హైదరాబాద్ లో నిర్వహిస్తున్నారని తెలిపారు. కిషన్ రెడ్డికి తెలంగాణ పరిస్థితులు బాగా తెలుసన్నారు. సింగరేణి సంస్థ తెలంగాణకి ఆయువు పట్టు, కొంగుబంగారం అన్నారు. సింగరేణి బొగ్గు వల్లే మన రాష్ట్రంలో థర్మల్ ప్లాంట్స్ నడుస్తున్నాయన్నారు. 130 ఏళ్ల అనుభవం ఉన్న సింగరేణి సంస్థకు కొత్త బ్లాక్ లు కేటాయించాల్సిన అవసరం ఉందని తెలిపారు. త్రైప్రాక్షిక ఒప్పందాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. 1400 వందల మిలియన్ టన్నులు బొగ్గును తియ్యడానికి అవకాశం ఇంకా ఉందని తెలిపారు. 2015లో కొత్త చట్టం వల్ల సింగరేణి తనకు ఉన్న అర్హతలను కోల్పోయిందని తెలిపారు. సత్తుపల్లి, కోయగూడ, మరో రెండు బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని కేంద్రం వద్ద ప్రతిపాదన ఉందన్నారు. సింగరేణి ప్రభుత్వ సంస్థ, ?కేంద్రం సింగరేణికి సహకారం ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గతంలో ప్రైవేట్ సంస్థల చేతుల్లోకి కోల్ బ్లాక్ కు వెళ్లాయన్నారు. రిజర్వేషన్లు పక్కన పెట్టీ ప్రైవేటీకరణ దిశగా వేలం పాట నడవడం వల్ల సింగరేణికి నష్టం వాటిల్లిందన్నారు. 2039 నాటికి సింగరేణి మూతపడే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. రిజర్వేషన్ కోటా లో బొగ్గు బ్లాక్ లు కేటాయించాలని కోరారు. రిజర్వేషన్ల అంశంలో కిషన్ రెడ్డి చొరవ చూపాలని అన్నారు. కిషన్ రెడ్డి అవకాశం ఇస్తే అఖిల పక్షంగా వచ్చి ప్రధానిని కలుస్తామని తెలిపారు. సింగరేణి సంస్థకు కొత్త గనులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి సంస్థ బతకాలి అంటే కొత్త గనులు కేటాయించడం ఎంతో అవసరముందుని తెలిపారు. సత్తుపల్లి, కొయగూడ బ్లాక్ ల పాత లీజు రద్దు చేసి..వాటిని సింగరేణికి కేటాయించాలి కోరుతున్నామన్నారు. సింగరేణి భవిషత్ కోసం మరో 0.5 పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సింగరేణి సంస్థను కాపాడేందుకు చట్టంలో మార్పులు చేయాలని కోరుతున్నామని భట్టి కోరారు.

## ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్‌కు గడ్డుకాలం

**- పోచారం వెంటే అనుచరగణం - ఖాళీకానున్న గులాబీ పార్టీ**

**నిజామాబాద్ :** మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరడంతో జిల్లాలో ఇక బిఆర్ఎస్ ఖాళీ కానుందన్న ప్రచరం సాగుతోంది. ఆయన అనుచరులు కూడా త్వరలోనే పార్టీని వీడుతారని అంటున్నారు. మాజీ మంత్రి, బాన్సువాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి మరీ కలిశారు. సీఎం వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఉన్నారు. సీఎం ఆహ్వానం మేరకు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయన కుమారుడు భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి చేరిక ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి బాటలోనే బాన్సువాడ బీఆర్ఎస్ శ్రేణులు పయనిస్తున్నాయి. ఆయనతో పాటు కాంగ్రెస్‌లో చేరిపోతున్నారు బీఆర్ఎస్ శ్రేణులు. ఫలితంగా త్వరలోనే బీఆర్ఎస్ శిబిరం ఖాళీ అవనున్నట్లు కనిపిస్తోంది. ఇక ఉమ్మడి జిల్లా వ్యాప్తంగానూ ఇదే పరిస్థితి నెలకొంది. కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గ నేతలు సైతం కాంగ్రెస్ వైపు తొంగి చూస్తున్నారు. పోచారం వెంట కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. గతంలోనూ ఇదే సీన్ జరిగింది. అప్పట్లో టీడీపీ నుంచి టీఆర్ఎస్‌లో(బీఆర్ఎస్) చేరిన మొదటి నేత పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఇప్పుడు కూడా పోచారం వెంట అదే సీన్ రిపీట్ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

# బిఆర్ఎస్‌కు భారీ షాక్

**మొదటిపేజీ తరువాయి**

అనంతరం రేవంత్, పోచారం మీడియాతో మాట్లాడారు. రైతుల సంక్షేమానికి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఎన్నో సేవలందించారని రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. ఈ విషయంలో పోచారం సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. వ్యవసాయం దండగ కాదని.. పండగ చేసే బాధ్యత తమదని చెప్పారు. రైతు సంక్షేమ రాజ్యం కోసం సహకరించే అందరి మద్దతు తీసుకుని ముందుకెళ్తామన్నారు. పోచారం లాంటి వారి సలహాలు తీసుకుని ముందుకు వెళతామని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించామన్నారు. అండగా పెద్దలు నిలబడాలని కోరినట్టు వెల్లడిరచారు. తెలంగాణ రైతుల సంక్షేమం కోసం పోచారం కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు. 'రైతుల సంక్షేమంపై వారి సలహాలు సూచనలు తీసుకుని ముందుకెళతాం. రైతు రుణమాఫీ విధివిధానాలపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోబోతున్నాం. భవిష్యత్‌లో పోచారం శ్రీనివాస్ రెడ్డికి సముచిత గౌరవం ఇస్తాం. నిజామాబాద్ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఆయన సహకారం తీసుకుంటాం. ఇది రైతు రాజ్యం.. రైతు సంక్షేమ రాజ్యం.. రైతు సంక్షేమం కోసం అవసరమైన అందరినీ కలుపుకుని పోతాం.' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఉదయం పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి వెళ్లి పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఇప్పటికే ప్రాథమిక చర్చలు పూర్తి అయిన వేళ ఇవాళ మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. సుమారు రెండు గంటల చర్చల అనంతరం పార్టీలో చేరుతున్నట్టు మాజీ స్పీకర్ పోచారం మీడియాకు తెలిపారు. రైతు బిడ్డను కాబట్టి.. వ్యవసాయంతో ఉన్నటువంటి అనుబంధం తెలుసు కాబట్టి వారు తీసుకుంటున్న నిర్ణయాలకు అండగా ఉండాలని, రైతులు బాగుపడాలని, వారి కష్టాలు తీరాలని ఉద్దేశంతో రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. కొన్ని సమస్యలు వస్తాయి.. వాటిని అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నారు. వారి కేబినెట్‌ను అభినందిస్తున్నాను. నా జీవితంలో రాజకీయంగా ఆశించేది ఏం లేదు. రైతులతో పాటు వ్యవసాయం బాగుండాలి. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రగతిలో చేదోడు వాదోడుగా ఉండాలని నిర్ణయించుకున్నాను అని పోచారం తెలిపారు. టీఆర్ఎస్ కంటే ముందు టీడీపీలో ఉన్నాను. ఆనాడు ఉన్న పరిస్థితులను బట్టి టీఆర్ఎస్‌లో చేరాను. కాంగ్రెస్ పార్టీతోనే నా రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. మళ్లీ చివరగా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. రేవంత్ కార్యక్రమాలు నచ్చి వారి నాయకత్వాన్ని బలపరచాలని కాంగ్రెస పార్టీలో చేరాను. రైతుల సంక్షేమాన్ని మాత్రమే నేను కోరుకుంటున్నాను. రేవంత్‌ను భగవంతుడు ఆశీర్వదించాలని ప్రార్థిస్తున్నానని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న పరిణామాలను గమనిస్తు న్నానని.. సీఎం రేవంత్‌ను మనస్ఫూర్తిగా ఇంటికి ఆహ్వానించానని పోచారం తెలిపారు. రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టుల ప్రగతికి తీసుకున్న నిర్ణయాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయన్నారు. తాను రైతుబిడ్డనని.. అందుకే ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు అండగా ఉండాలనే రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు వివరించారు. సమస్యలను అధిగమిస్తూ సీఎం రేవంత్ ధైర్యంగా ముందుకెళ్తున్నారు. నా జీవితంలో ఆశించేది రైతు సంక్షేమం తప్ప ఇంకేమీ లేదు. గతంలో వ్యవసాయ మంత్రిగా పనిచేశాను. అందరి సహకారంతో రాష్ట్ర భవిష్యత్ కోసం పనిచేస్తాం. నా రాజకీయ జీవితం ప్రారంభమైందే కాంగ్రెస్‌తో. ఆ తర్వాత తెదేపా, భారాసలో పనిచేశాను. రేవంత్ చేపడుతున్న కార్యక్రమాలకు అండగా ఉండాలనే కాంగ్రెస్‌లో చేరాను. తను ఇప్పుడు పదవులకోసం పాకులాడే అవసరం లేదన్నారు. 20 ఏళ్లు రాష్ట్రానికి నాయకత్వం వహించే ఓపిక ఆయనకు ఉంది. మాకు వయసైపోయింది.. పనిచేసే నాయకుడిని ప్రోత్సహించాలని పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో విఫలమైన బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి ప్రస్తుతం



దారుణంగా తయారైంది. పార్టీలోని కీలక నేతలు క్రమంగా పార్టీని వీడుతున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మాజీ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లగా, శ్రీనివాస్ రెడ్డితో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భేటీ అయ్యారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గం నుంచి 2009 నుంచి 2023 వరకు వరసగా ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎంపిక కావడం విశేషం. ఆ క్రమంలోనే పోచారం తెలంగాణ ప్రభుత్వంలో 2014`2019 వరకు వ్యవసాయ మంత్రిగా, 2019 జనవరి 17 నుంచి 2023 డిసెంబర్ 6 వరకు తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ నుంచి కీలక నేతలైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎంపీ రంజిత్ రెడ్డి, కేకే, కడియ శ్రీహరి, కడియం కావ్యాలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతేకాదు మరికొన్ని రోజుల్లో ఇంకొంత మంది నేతలు కూడా కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేపథ్యంలోనే పోచారంతో సీఎం భేటీపై ఎమ్మెల్యే దానం నాగేందర్ రెడ్డి స్పందించారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరనున్నట్లు తెలిపారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని స్పష్టం చేశారు. కేసీఆర్ విధానాలే బీఆర్ఎస్ పార్టీని ముంచాయని వ్యాఖ్యానించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డే కాదు, చాలామంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని దానం అన్నారు. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్లో బీఆర్ఎస్ మొత్తం ఖాళీ అవుతుందన్నారు. ఇక చేరనున్న వారిలో కాలే యాదయ్య, అరికపూడి గాంధీ, గూడెం మహిపాల్ యాదవ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, కుత్బుల్లా పూర్ ఎమ్మెల్యే వివేకానంద్, కొత్త ప్రభాకర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్ ఉన్నారని చెప్పారు. దీంతోపాటు మల్లారెడ్డి కూడా కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. చేరికలపై రెండు మూడు రోజులుగా సీఎం నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, సునీల్ కనుగోలు చర్చించారని అన్నారు. మరోవైపు హరీష్ రావుతో కలిసి పలువురు బీజేపీకి వెళ్లేందుకు ట్రై చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి అందరు నేతలు వెళ్లి పోతే ఇక చివరికి మిగిలేది కేసీఆర్, ఆయన కొడుకు కేటీఆర్, కుమార్తె కవిత, మేనల్లుడు హరీశ్ రావు మాత్రమే మిగిలే విధంగా అనిపిస్తుంది.

## విదేశీ గ్రాడ్యుయేట్లకు వెంటనే గ్రీన్ కార్డ్
### మాజీ అధ్యక్షుడు ట్రంప్ కొత్త ప్రతిపాదన

వాషింగ్టన్,జూన్21:

అధ్యక్ష ఎన్నికల్లో తలపడుతున్న మాజీ అధ్యక్షుడు ట్రంప్ గెలుపు కోసం నానా తంటాలు పడుతున్నారు. ఇదులో భాగంగా అమెరికా కళాశాలల నుంచి గ్రాడ్యుయేట్ అయిన విదేశీ విద్యార్థులకు నేరుగా గ్రీన్‌కార్డు ఇవ్వాలని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించారు. కంపెనీలు విదేశాల నుంచి ప్రతిభావంతులను నియమించుకోవడంపై మీ ప్రణాళికలేంటని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా సమాధానమిచ్చారు. ఎన్నికల ప్రచారంలో వలస విధానంపై తరచూ విరుచుకు పడే ఆయన నోటినుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. కళాశాలల నుంచి గ్రాడ్యుయేట్ కాగానే ఈ దేశంలో ఉండేందుకు వీలుగా డిప, `లొమాతో పాటే నేరుగా గ్రీన్ కార్డ్ ఇవ్వాలని అనుకుంటున్నాను. అది రెండేళ్లు.. నాలుగేళ్లు.. ఇలా విద్యాభ్యాసం వ్యవధితో సంబంధం లేదు. జూనియర్ కాలేజ్‌లకు కూడా దీన్ని వర్తింపజేయాలని భావిస్తున్నానని ట్రంప్ అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తొలిరోజే దీనిపై దృష్టి సారిస్తానని వెల్లడిరచారు. కరోనా వైరస్ కారణంగానే గతంలో దీన్ని అమలు చేయలేకపోయానని సమర్థించుకున్నారు. వీసా సమస్యల కారణంగా భారత్, చైనా వంటి దేశాల నుంచి వస్తున్న చాలామంది అమెరికాలో ఉండలేకపోతున్నారని తెలిపారు. వారంతా సొంత దేశాలకు వెళ్లి వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారని పేర్కొన్నారు. రెండోసారి అధ్యక్ష పీఠం కోసం బరిలోకి దిగనున్న ట్రంప్ సాధారణంగా ప్రచార కార్యక్రమాల్లో విదేశీ వలస విధానంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తుంటారు. కానీ, అందుకు భిన్నంగా ఈసారి ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. అక్రమ వలసదారులు దేశంలో నిరుద్యోగం, హింస, నేరాలు, వనరుల దోపిడీకి కారణమవుతున్నారని పలు సందర్భాల్లో తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను అధికారంలోకి వస్తే వారందరినీ తిప్పి పంపిస్తానని హామీ ఇచ్చారు. అక్రమంగా వలస వచ్చేవారిపైనే తమ దృష్టి ఉంటుందని ట్రంప్ ప్రచార బృందం పలుమార్లు వివరణ ఇచ్చింది. కానీ, ఆయన అధికారంలో ఉన్నప్పుడు చట్టబద్ధ వలసదారులపైనా ఆంక్షలు విధించారు. కుటుంబ ఆధారిత వీసాలు, వీసా లాటరీ విధానంలో మార్పులు చేశారు. 2017లో అధికారం చేపట్టిన వెంటనే 'బై అమెరికన్, హైర్ అమెరికన్ పేరిట ఉత్తర్వులు జారీ చేశారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో దక్కని ఊరట

**మొదటిపేజీ తరువాయి**

కిందికోర్టు ఇచ్చిన బెయిల్‌పై హైకోర్టు స్టే విధించింది. దీంతో ఇద్దరికీ బెయిల్ కష్టాలు ప్పడం లేదు. ఈ క్రమంలో సీబీఐ ప్రత్యేక కోర్టులో బీఆర్ఎస్ ఎంఎల్సి కవితకు ఎదురుదెబ్బ తగిలింది. లిక్కర్ పాలసీపై సీబీఐ దాఖలు చేసిన కేసులో కవితకు జ్యుడిషియల్ కస్టడీ పొడిగించారు. కవిత జ్యుడిషియల్ కస్టడీ ముగియడంతో ఆమెను వర్చువల్‌గా కోర్టు ముందు అధికారులు హాజరుపరిచారు. జులై 7వరకు కస్టడీ పొడిగిస్తూ సిబిఐ ప్రత్యేక కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మార్చి 15వ తేదీన హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆమె జ్యుడిషియల్ కస్టడీలోభాగంగా న్యూఢల్లీలోని తీహార్ జైల్లో ఉన్నారు. బెయిల్ కోసం న్యాయస్థానాల్లో పోరాటం చేస్తున్నారు. ఆ తర్వాత ఇదే కేసులో ఆమెను సీబీఐ సైతం విచారించి అరెస్టు చూపించింది. మరోవైపు ఇదే కేసులో అరెస్టయిన ఢల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు సాధారణ బెయిల్ మంజూరు చేసింది కానీ.. ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది. కవిత బెయిల్ కోసం ఆమె తరపు న్యాయవాదులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కనీసం మధ్యంతర బెయిల్ కూడా దక్కలేదు. బీఆర్ఎస్ పార్టీ న్యాయ విభాగం కూడా శ్రమిస్తోంది. ఇటీవల కవిత కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసినప్పటికీ.. ఆమెకు బెయిల్ లభించలేదు. తనను అక్రమంగా అరెస్టు చేశారని.. ఇది మనీలాండరింగ్ కేసు కాదని, పొలిటికల్ లాండరింగ్ కేసని అప్పట్లో కవిత చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. ఇప్పుడు ఆమె కస్టడీని కూడా కోర్టు పొడిగిస్తూ వస్తోంది. ఈ కేసులో కవితే ప్రధాన నిందితురాలని, ఆమెకు బెయిల్ వస్తే సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఈడీ వాదిస్తూ వస్తోంది. కాగా.. ఈమేరకు ఛార్జిషీట్ కూడా దాఖలు చేసింది. కాగా.. ఈ కేసులో 100 కోట్ల ముడుపులు చేతులు మారాయని.. అందులో కీలక సూత్రధారి, పాత్రధారి కవితేనంటూ ఈడీ, సీబీఐ అధికారులు స్పష్టం చేస్తున్నారు. చార్జిషీట్లలోనూ ఇదే విషయం చెప్పారు. ఢల్లీలిక్కర్ స్కాంలో అరెస్టు అయిన వారు సుదీర్ఘ కాలంగా జైల్లో ఉంటున్నారు. ఢిల్లీ డిప్యూటీ సీఎం మనష్ సిసోడియా అరెస్ట్ అయి ఏడాది దాటిపోయింది. కేజ్రీవాల్‌కు బెయిల్ లభించడం లేదు. ఆయన సీఎం పదవికి కూడా రాజీనామా చేయడం లేదు. అప్రూవర్లుగా మారిన ఇతర నిందితులు మాత్రం బెయిల్ తెచ్చుకున్నారు. ఇకపోతే ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు గురువారం ఢల్లీ కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. మరికొన్ని గంటల్లో తీహార్ జైలు నుంచి విడుదలవుతారన్న సమయంలో హైకోర్టు రూపంలో మరో షాక్ తగిలింది. ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఈడీ హైకోర్టును ఆశ్రయించింది. అత్యవసరంగా విచారించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. దీంతో ఢల్లీ కోర్టు తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ పరిణామంతో ఆప్ షాక్‌కు గురైంది.ఇక తీర్పును రిజర్వ్ చేసే వరకు కేజ్రీవాల్‌ను జైలు నుంచి బయటకు వచ్చేందుకు అనుమతించాలని కేజ్రీవాల్ తరపున హైకోర్టును కోరారు. కానీ కేజ్రీవాల్ అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది. మొత్తం రికార్డులను పరిశీలించాలని కోరుతున్నందున 2`3 రోజుల పాటు ఉత్తర్వులను రిజర్వ్ చేస్తున్నట్లు కోర్టు తెలిపింది. దీంతో తుదితీర్పు వచ్చే వరకు కేజ్రీవాల్ తీహార్ జైల్లోనే ఉండనున్నారు. ఇదిలా ఉంటే ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును ఛాలెంజ్ చేసిన ఈడీ.. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఆధారాలున్నాయని వాదించింది. అయితే ఇరు పక్షాల వాదనలు విన్న ఢల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం తీహార్ జైలుకు తరలించారు. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సుప్రీంకోర్టు.. 21 రోజులు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనంతరం జూన్ 2న తిరిగి తీహార్ జైల్లో లొంగిపోయారు. మొత్తానికి ఇంత కాలానికి గురువారం ఢల్లీ కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తే.. కొన్ని గంటల వ్యవధిలోనే హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

# రూ.2లక్షల రుణమాఫీ




రుణామాఫీలు చేస్తామని హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అయితే, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉండటం కారణంగా ఆలస్యమైంది. ఇప్పుడు ఎన్నికల కోడ్ లేకపోవడంతో రుణాల మాఫీపై స్పీడ్ పెంచింది సర్కార్. ప్రధానంగా ఆగస్ట్ 15 లోపు రైతు రుణాలు మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఆ ప్రకటన మేరకు.. ప్రభుత్వం స్పీడ్ పెంచింది. రైతు రుణాల మాఫీ ప్రధానంశంగా రాష్ట్ర మంత్రివర్గం శుక్రవారం నాడు భేటీ అయ్యింది. ఈ భేటీలో రైతు రుణమాఫీ ఎలా చెయ్యాలి. దశల వారీగా చేయాలా? ఒకేసారి చేయాలా? అర్హులు ఎవరు? ఎవరి రుణాలు మాఫీ చేయాలి? అంశాలపై కూలంకశంగా చర్చించారు. అనంతరం.. రైతు రుణమాఫీని ఏకకాలంలో చేయాలని తీర్మానం చేశారు. అది కూడా ఆగస్ట్ 15 లోపు ఈ పక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. రుణమాఫీపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 9 2023లోపు తీసుకున్న రుణాలన్నీ మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటల బీమా, మద్దతు ధరపై ఈ కేబినెట్ సమావేశంలో ప్రధానంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంది. ఇందుకు అవసరమైన నిధుల సమీకరణతో పాటు విధివిధానాలను కూడా చర్చించి ఒక నిర్ణయం తీసుకోనున్నారు. అయితే.. ఈ పథకాలకు ఎవరెవరు అర్హులు అన్న దానిపై నిర్ణయం కూడా తీసుకోనున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ ట్యాక్స్ చెల్లింపు దారులు రైతు రుణమాఫీ వర్తించే అవకాశం లేదు. ఇప్పటికే అధికారులు మహారాష్ట్ర, రాజస్థాన్ వెళ్లి అక్కడ అధ్యయనం చేసి నివేదిక సమర్పించారు అధికారులు. ఈ కేబినెట్ మొత్తం రైతులకు సంబంధించిన ప్రయోజనాలపైనే ఎక్కువగా చర్చించారు. కేబినేట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి వివరాలను మీడియాకు వెల్లడిరచారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ విధానమని, రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ.. ఏదైనా మాట చెబితే అది శిలా శాసనం. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొని నిలబడి.. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మా నాయకుల గొప్పతనం.. కమిట్ మెంట్. 2022 మే 6 వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ రుణమాఫీ హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత ప్రభుత్వం 2014, 2018లో రుణమాఫీ చేసింది. మొదటి సారి రూ.16వేల కోట్లు, రెండో సారి రూ.12వేల కోట్లు రుణమాఫీ చేసింది. అప్పటి ప్రభుత్వం 2018 డిసెంబరు 11 కటాఫ్ తేదీగా నిర్ణయించింది. మా ప్రభుత్వం 2018 డిసెంబరు 12 నుంచి మొదలు పెట్టి.. 2023 డిసెంబరు 9 వరకు కటాఫ్ తేదీగా పరిగణనలోకి తీసుకుంది. ఐదేళ్ల మధ్య కాలంలో ఈ రాష్ట్రంలో ఉన్న రైతులు తీసుకున్న రుణాలు రూ.2లక్షల వరకు మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. రుణమాఫీతో 47 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరనుందని తెలిపారు. రుణమాఫీ విధివిధానలను జివోలో తెలియచేస్తామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసా అమలుపై మంత్రివర్గ ఉపసంఘం వేశామని అన్నారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీ విధివిధానాలు ఖరారు చేస్తుందని అన్నారు. జులై 15లోపు ఉప సంఘం నివేదిక ఇస్తుంది. ఆ నివేదిక ఆధారంగా రైతు భరోసా విధివిధానాలు ఖరారు చేస్తాం. రుణమాఫీ కోసం రూ.31వేల కోట్లు అవసరమని అంచనా వేశాం. రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వ నిర్ణయాలను ఇకపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందిస్తారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి, కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రైతు రుణాలను ఒకే దఫాలో మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. అయితే, ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని కోరుతున్నారు.

నినాదం

## సంపాదకీయం

# కులరహిత సమాజం మన లక్ష్యం కావాలి !

కులరహిత సమాజం కావాలని అందరూ కోరుకుంటున్నారు. కానీ వారే మళ్లీ కులాల కుంపట్లు పెడుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో కులగణన ప్రధాన అంశంగా మారింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని హామీ ఇచ్చింది. ఇది ఓ రకంగా కాంగ్రెస్‌కు ఇండియా కూటమికి కలసి వచ్చింది. అందుకే కూటమి సీట్లు పెరిగాయి. బిజెపి సీట్లు తగ్గాయి. దేశంలో రాజకీయ పార్టీలు కులాలను ఎగదోస్తూ పబ్బం గడుపుకుంటున్నాయి. నిజానికి ఆర్థిక సర్వే జరగాలి. ఏకులంలో ఎంతమంది అన్నది కాకుండా కేవలం ఆర్థిక పరిస్థితులను మదింపు చేసి కుటుంబాల సంఖ్యను లెక్క తీస్తే వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అమలయ్యేలా చేయాలి. ఆర్థికంగా కుంగిపోతున్న వారిని కులాలుగా కాకుండా దారిద్య రేఖకు దిగువన ఉన్నవారిగా చూడాలి. కానీ రాజకీయ పార్టీలు ఓట్ల కోసం ఇలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ప్రజలు కూడా కులాలు ఉండాలనే కోరుకుంటున్నారని, మొన్నటి ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. యూపిలో ఫలితాలే ఇందుకు నిదర్శనం. అందుకే కులాలు, మతాలు ఉండవద్దంటున్న వారే ఉమ్మడి పౌరస్మృతి అనగానే ఉలిక్కిపడుతున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టులు ముందుంటారు. వారి తరవాత ముస్లిం ఓట్ల భయంతో కాంగ్రెస్ తదితర పార్టీలో జతకడతాయి. దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అన్న పదం రాగానే ఈ పార్టీలకు వణుకు పుడుతుంది. దేశం ఏమైనా ఫర్వాలేదు. దేశంలో ఓట్లతో లబ్ది పొందడమే వారికి కావాలి. కులాలు వద్దంటారు. మతాలన్నీ సమానమంటారు. అందరిలో ప్రవహించేది ఒకే రక్తం అంటూ గొంతు చించుకుంటారు. చట్టం వద్దకు వచ్చే సరికి కులాలు మతాల ఆధారంగా చట్టాలు ఉండాలంటారు. బిసిలకు వేరు...ఎస్సీలకు వేరు..మైనార్టీలకు వేరు..ఇలా అనేక రకాల చట్టాలు ఉండాలని కోరుకుంటున్న రాజకీయ నేతలకు బుద్ది చెప్పాల్సిన సమయం వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా మార్పులు వస్తున్నాయి. ప్రజలంతా ఒక్కటే అన్న భావన పెరుగుతోంది. ప్రజలంతా ఒకే విధమైన చట్టానికి కట్టుబడి ఉండాల్సిందే. కులాలు, మతాల వారీగా చట్టాలను అమలు చేయడం కుదరదని గుర్తించాలి. ఒకేదేశం..ఒకే చట్టం నినాదం చట్టంగా మారితేనే..దేశంలో ఐక్యత సాధిస్తాం. ఇంతకాలం ఇలా నినదించిన బిజెపి ఇప్పుడు తన లక్ష్యానికి అనుగుణంగా దేశంలో కులరహిత సమాజం కోసం ముందుకు సాగాలి. నిజానికి కుల, మతాచారాలు వేరు. చట్టాలు వేరు. ఒకరి ఆచారాలను మరొకరు గౌరవించాల్సిందే. ఎవరి అంతర్గత ఆచారాలను కూడా విమర్శించడం లేదా తక్కువ చేయడం సరికాదు. దానికీ చట్టాలకి తేడా ఉంది. ఉమ్మడి పౌరస్మృతి అంటే ఎలా ఉంటుందో కేంద్ర ప్రభుత్వం ఒక ముసాయిదా చట్టాన్ని రూపొందించాలి. ప్రపంచంలో అనుసరిస్తున్న విధానాలు పరిశీలించాలి. రాజకీయాలతో సంబంధం లేకుండా కఠినంగా ముందుకు సాగాలి. దొంగతనాలు, దోపిడీలు, పెళ్లిళ్లు, విడాకులు వంటి విషయాల్లో చట్టాలు మానవులందరికీ ఒకే రకంగా ఉండాలి. కులానికో, మతానికో పద్దతి అంటూ ఉండరాదు. దీనిపై ప్రజల్లో కూడా చర్చ చేయించాలి. చర్చకు పెడితే ఇప్పటివరకు ఉన్న అనేక అపోహలు తొలగిపోతాయి. మోడీ సర్కార్ గత పది సంవత్సరాలుగా ఉమ్మడి పౌరస్మృతి గురించి చెబుతున్నా నేటికీ దానిని చట్ట రూపంలోకి తీసుకురాలేదు. రాజ్యాంగబద్ధమైన నిర్ణయం ఇప్పటికీ తీసుకో లేదు. ఉమ్మడి పౌరస్మృతిని ముస్లింలు లేదా ఇతర మతం వారెవరైనా గుడ్డిగా వ్యతిరేకించాల్సిన అవసరం కూడా లేదు. మానవులుగా మన హక్కులకు భంగం కలగ కుండా చూడాలి. ఉమ్మడి పౌరస్మృతి అనగానే ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నారని రాజకీయ పార్టీలు చేస్తున్న విమర్శలు లేదా ఆరోపణలను ప్రజలే తిప్పి కొట్టాలి. ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతున్న రాజకీయ పార్టీల తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఎందుకంటే ఇప్పటికే మతప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. ఇంకా కులాలు, ప్రాంతాలుగా, మతాలుగా దేశాన్ని విభజించాలన్న భావన నుంచి బయటపడాలి. ప్రజలంతా ఒక్కటిగా చట్టానికి లోబడే వ్యవహారాల్లో కులమతాలకు ప్రాధాన్యం ఉండరాదు. ఏ మతానికి చెందిన వారయినా ఇతర మతాల వారితో సఖ్యంగా ఉండాల్సిందే. పరస్పరం గౌరవించు కోవాల్సిందే. కులం,మతంపట్టింపులు లేనివారు కూడా దీనిని బలంగా నమ్ముతున్నారు. దళితులు, గిరిజనులకు రిజర్వేషన్లు వేరు. ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడం వేరు. ప్రజల ఆర్థిక స్థితిగతుల ఆధారంగా వారికి ప్రభుత్వ పథకాలు అందాల్సిందే. కులాల వారీగా పథకాలు అన్నది సరికాదు. ఆర్థిక వెనకబాటు కారణంగా ఏ కులమైనా..ఏ మతమైనా లబ్ది పొందాల్సిందే. ఉమ్మడి చట్టం లేకుంటే రానురాను ఇంకా కులాలు, మతాల వారిగా చట్టాలు కావాలని కోరేవారి డిమాండ్ పెరుగుతుంది. ఇది దేశ విచ్ఛిన్నానికి దారితీస్తుంది. మేం ఫలాన మతం లేదా కులాల వారం కనుక..మాకు ఇన్ని ఓట్లు ఉన్నాయి కనుక మాకు చట్టం వేరుగా ఉండాలన్న డిమాండ్ వచ్చినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. హిందూమతంలోనే కులాల వారీ భిన్న ఆచారాలు,భిన్న వ్యవహారాలు ఉన్నాయి. వీరిని వర్గాలుగా గుర్తించి ప్రత్యేక చట్టాలను రూపొందించలేదం. కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తే అదేదో ముస్లింలకు సంబంధించిందని ఇప్పటికీ గోల చేస్తున్నారు. అక్కడి కొన్ని పార్టీలు ఇంకా 370 పునరుద్దరణ జరగాలని కోరుకుంటున్నాయి. వారికి ప్రజల బాధలు పట్టవని గుర్తించాలి. దేశంలో ఒక్కో ప్రాంతానికి ప్రత్యేక చట్టాలు ఉంటే ఎంతటి అనర్థాలకు దారితీస్తుందో కశ్మీర్ పాఠాలు చెబుతాయి. దేశం నుంచి విడివడ్డ పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో హిందువుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో వేరుగా చెప్పనక్కర లేదు. ఒక కులానికి చెందిన వారు మరో కులం, మతానికి చెందిన వారిని వివాహం చేసుకో కూడదని తీర్మానాలు చేస్తున్న పంచాయత్‌లు సాగుతూనే ఉన్నాయి. పరువు హత్యలకు పాల్పడుతున్నారు. ఇవన్నీ సమ్మతమా అన్నది ఆలోచన చేయాలి. ఒకప్పటి సతీసహగమనాన్ని తన్ని తరిమేసాం. అంటరానితనాన్ని రూపుమాపుకున్నాం. అస్పృశ్యతను రూపుమాపుకున్నాం. ప్రపంచంలో మార్పులు వస్తున్నాయి. ఏకధృవ ప్రపంచం ఏర్పడ్డది. ఇలాంటి సందర్భంలో ప్రజలంతా ఒక్కటే అన్న భావన వచ్చింది. అయినా ఇంకా ఎవరికి వారు తమ కులాన్ని, మతాన్ని రాజకీయ అవసరాల కోసం మార్చాలని చూస్తున్న తీరు ఉపేక్షించ రాదు. అందుకే చట్టాలు పటిష్ఠంగా ఉండాలి. కఠినంగా వాటిని అమలు చేస్తూ ఉండాలి. ఇప్పటికే రాష్ట్రాల వారీగా చట్టాలు ఉన్నాయి. వీటినీ సమీక్షించాలి. దేశవ్యాప్తంగా ఒకే చట్టం ఉండాలి. ప్రజలను ఒక్కటి చేసేలా చట్టాలు ఉండాలి. రాష్ట్రాలు ఇష్టం వచ్చినట్లుగా చట్టాలు చేయడం, బుజ్జగింపు చర్యలు తీసుకోవడం సరికాదు. ఈ అసమానతలు తొలగాలి.ఇలాంటి స్థితిలో అందరూ సమానమే, ఒకటే అనే భావనను అంగీకరించాల్సిందే. అప్పుడే దేశం ఒక్కటిగా ఉంటుంది. ఉమ్మడి పౌరస్మృతి మాత్రమే దీనికి పరిష్కారం చూపగలదు. దీనికోసం ఇంకా కాలయాపనచేయడం సరికాదు. రాజకీయ పార్టీల అభిప్రాయాల ను తీసుకుంటూనే..దేశహితం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగాలి. ఎన్‌డి కూటమి నేతలే ఇందుకు అడుగు వేయాలి. రాజ్యాంగ రచయిత అంబేడ్కర్ స్ఫూర్తి మరింత ఆదర్శం కాగలదు. దేశాన్ని కట్టిపడేసి భారత్ ఒక్కటే అన్న భావనను తీసుకుని రావాలి.

## జయశంకర్‌కు కోదండరామ్ నివాళి

హైదరాబాద్:
ఆచార్య జయశంకర్ సార్‌కు టీజేఏసీ చైర్మన్ కోదండరాం నివాళి అర్పించారు. ప్రత్యేక రాష్ట్రం అందరి జీవితాల్లో వెలుగు నింపుతుందని ఆశించామని... అయితే కలలు మాత్రం నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లలో తెలంగాణ ఆకాంక్షలను తుంగగలో తొక్కారని అన్నారు.జయశంకర్ సార్ కలలు కన్న తెలంగాణ సాకారం కాలేదన్నారు. ప్రొఫెసర్ జయశంకర్‌కు ఆయననివాళి అర్పించారు. కాంట్రాక్టుల్లో అవినీతి తారాస్థాయికి చెరిపోయిందని వెల్లడిరచారు. ప్రజలు చైతన్యవంతమైతేనే సమాజం బాగుపడుతుం దన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన యువత సహా రాష్ట్ర ప్రజలంతా అసంతృప్తితో ఉన్నారని అన్నారు.వ్యవసాయంతో నష్టపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాలకు అండగా నిలిచేలా ముందుకు వస్తోందని అన్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా యోగా డే ఉత్సవాలు





### శ్రీనగర్‌లో యోగాసనాలువేసిన ప్రధాని
### యోగాతో ఆరోగ్యాన్ని సాధించ వచ్చని వెల్లడి

శ్రీనగర్ :
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. శ్రీనగర్‌లోని దాల్ సరస్సు నద ఒడ్డున యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. షేర్`ఏ`కశ్మీర్ సమావేశ కేంద్రం వద్ద ప్రధాని మోడీ యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2015లో తొలిసారి యోగా గురించి ప్రస్తావించాక మార్పు మొదలైందని, యోగా నేర్పేందుకు వందల సంఖ్యలో సంస్థలు వెలిశాయని, యోగాతో శారీరకంగా, మానసికంగా మార్పులు వస్తాయని, యోగా నేర్పే మహిళలకు పద్మ శ్రీ అవార్డు కూడా దక్కిందని మోడీ ప్రశంసించారు. భారత దేశంలో అనేక వర్సిటీలు యోగా కోర్సులు ప్రారంభించాయని, యోగా, ధ్యానంతో ఏకాగ్రత పెరుగుతోందని, యోగా ఇవాళ కోట్ల మందికి దైనందిన కార్యక్రమంగా మారిందని కొనియాడారు. యోగా ప్రాముఖ్యతను అనేక దేశాల నేతలు తనని అడిగారని, యోగా ప్రాముఖ్యత రోజు రోజుకు పెరుగుతోందన్నారు. దాల్ సరస్సు ఒడ్డున మోదీ 7000 మందితో యోగా చేయవలసి ఉండగా వర్షం కారణంగా కార్యక్రమానికి అంతరాయం కలిగింది. కార్యక్రమాన్ని ఇండోర్ స్టేడియంకు మార్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. యోగాను ప్రపంచ మంచికి శక్తివంతమైన ఏజెంట్‌గా చూస్తోందని మోదీ తెలిపారు. యోగా మనకు జీవించడంలో సహాయపడుతుందని అన్నారు. ఇది మనలోని లోతైన భావాలతో కలుపుతుందని, మన చుట్టూ ఉన్నవారి సంక్షేమాన్ని గ్రహించడంలో యోగా సహాయపడుతుందన్నారు. నేటి ప్రపంచంలో యోగా అనేది ఒక విజ్ఞాన శాస్త్రమని, మనిషి మనసుపై దృష్టి పెట్టడమే దీనికి పరిష్కార మర్గామని మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద సంస్థలు,విశ్వవిద్యాలయాలు యోగాపై పరిశోధనలను ప్రచురిస్తున్నాయి. యోగా ఇప్పుడు పరిమితం కాదు. ప్రపంచం కొత్త యోగా ఆర్థిక వ్యవస్థను చూస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు యోగాను నేర్చుకోవడానికి భారతదేశానికి వస్తున్నారని మోదీ వెల్లడిరచారు. ఇది యోగా టూరిజాన్ని పెంచుతోందని మోదీ తెలిపారు. ప్రస్తుతం 100కి పైగా సంస్థలు ఆయుష్ మంత్రిత్వ శాఖ యోగా బోర్డు ద్వారా ధృవీకరించ బడినందుకు సంతోషిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో క్రమంగా యోగా చేసే వారి సంఖ్య పెరుగు తోందన్నారు. యోగ ద్వారా మనం పొందుతున్న శక్తిని అనుభూతి చెందగలమని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు. యోగా దినోత్సవం సందర్భంగా దేశంలోని ప్రజలకు, ప్రపంచంలోని ప్రతి మూలలో యోగా చేస్తున్న వారికి ప్రధాని శుభాకాంక్షలు తెలియజేశారు. పదేళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. విదేశాల్లో యోగా చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని, జర్మనీలో ఇవాళ కోటిన్నర మంది నిత్యం యోగా చేస్తున్నారని, ప్రపంచ యోగా గురువుగా భారత్ మారిందన్నారు. అంతర్జాతీయ యోగా గురించి 2014లో ఐరాసలో ప్రస్తావించినప్పుడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 177 దేశాలు సమర్థించాయని గుర్తుచేశారు. అప్పటినుంచి యోగా దినోత్సవం రికార్డు సృష్టిస్తుందని అన్నారు.ఇక పోతే భారత సరిహద్దుల్లో మంచుతో ఉన్న ఎత్తైన శిఖరాల మధ్య ఆర్మీ సైనికులు యోగా డే సందర్భంగా యోగా సాధన చేశారు. అంతేకాదు మంచు మధ్య యోగా చేస్తూ సూర్య నమస్కారాలతో ఫిట్‌గా ఉండాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు. దీంతోపాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో యోగా శిబిరాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని యోగా మెళకువలు నేర్చుకున్నారు. రోవైపు తూర్పు లడఖ్‌లో కూడా ఆర్మీ సైనికులు యోగా ఆసనాలు వేశారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా చేస్తూ కనిపించారు. ఈ దృశ్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేయగా ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. దేశంలోని అనేక చారిత్రక కేంద్రాల్లో మంత్రులు, పిల్లలు, మహిళలు సహా అనేక మంది పాల్గొని యోగా చేస్తున్నారు. యోగా ద్వారా శారీరక అవయవాలతో పాటు మనస్సు, మెదడు, ఆత్మకు సమతుల్యత చేకూరుతుందని యోగా నిపుణులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల శారీరక, మానసిక సమస్యల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని వెల్లడిరచారు. యోగాతో క్రమశిక్షణ, ఏకాగ్రత లభిస్తాయని నిపుణులు వివరించారు. మంచి ఆరోగ్యానికి... యోగా బాటలు వేస్తుందని అన్నారు. యోగాతో శాంతివస్తుందని మహర్షులు, ఆచార్యులు చెప్పారన్నారు. యోగాతో ప్రపంచానికి శాంతి లభిస్తుందన్నారు. యోగా మనల్ని బలవంతులుగా చేస్తుందన్నారు. ఆరోగ్యం, శాంతి, సంతోషానికి సూచిక యోగా అని అన్నారు. కొన్నేళ్ల క్రితం అయితే ఆధ్యాత్మిక కేంద్రాల్లోనే యోగా కనిపించేదని, కానీ ప్రస్తుతం ప్రపంచం నలుమూలలా విస్తరించిందన్నారు.

## ఆచార్య జయశంకర్ స్ఫూర్తి ఆదర్శం

### ఆయన స్ఫూర్తితోనే మరింత ముందుకు
### నివాళి అర్పించిన సిఎం రేవంత్ తదితరులు

హైదరాబాద్:

తెలంగాణ కోసం జరిగిన మహోద్యమంలో ఆచార్య జయశంకర్ ఆద్యంతం అందరికీ స్ఫూర్తిగా నిలిచారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆశలే శ్వాసగా ఆయన జీవితం గడిపారని అన్నారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఆయనను స్మరించుకున్నారు. ఆయన చిత్రపటం వద్ద సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు నివాళి అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో చాలా చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ భవన్‌లో మాజీమంత్రులు జగదీశ్ రెడ్డి తదితరులు జయశంకర్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన సమయంలోనే తెలంగాణ ప్రాంతానికి జరగనున్న అన్యాయంపై ఆచార్య జయశంకర్ మాట్లాడారని చెప్పారు. జీవితాంతం తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం, వివక్షపై తెలంగాణ ప్రజలను జాగృతం చేశారన్నారు. జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తితోనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం ఆయన స్ఫూర్తితోనే కెసిఆర్ కృషి చేసారన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా వరంగల్‌లో ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ భవన్ లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధన కోసం జయశంకర్ సార్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సార్ చూపిన బాటలో పయనిస్తామన్నారు.

## రాష్ట్రంలో ఘనంగా యోగా వేడుకలు

### నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో పాల్గొన్న కిషన్ రెడ్డి
### దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు

న్యూఢిల్లీ/హైదరాబాద్:
యోగా అంటే శరీరాన్ని, మనసును కలిపే పక్రియ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన యోగా మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాణులు ప్రకృతితో మమేకమవ్వడమే యోగా అంతరార్థమని తెలిపారు. ఇవాళ ప్రపంచమంతా యోగా వైపు చూస్తోందని చెప్పారు. యోగా అలవాటు చేసుకుంటే విజయాలన్నీ చేకూరతాయన్నారు. ప్రధానిగా మోదీ నిర్ణయాన్ని ప్రపంచమంతా ఆచరిస్తోందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. మోదీ వల్ల యోగాకు అన్ని దేశాల్లో ప్రాముఖ్యత లభించిందని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరూ నేర్చుకోవాల్సిన విద్య యోగా అని వివరించారు. హైదరాబాద్‌లోని కన్హ శాంతివనంలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమలో తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. వరంగల్‌లోని సీకేఎం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చినజీయర్ స్వామి పాల్గొన్నారు. కరీంనగర్‌లోని జ్యోతినగర్ మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొని యోగాసనాలు వేశారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడంతో పాటు మరో పది మందితో యోగా చేసేలా కృషి చేయాలని బండి సంజయ్ పేర్కొన్నారు. యోగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు మాత్రమే కాకుండా ప్రతి నిత్యం యోగా చేయడం అలవర్చుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించు కుని దేశ వ్యాప్తంగా యమోగా వేడుకలు ఘనంగా జరిగాయి. పలు రాష్ట్రాల్లో యోగాలో మంత్రులు, ప్రముఖులు పాల్గొన్నారు. బిజెపి అధ్యక్షుడు నడ్డా, కేంద్రమంత్రులు యోగా డేలో యోగాసస నాలు వేశారు. ఈ కార్యక్రమానికి వందల సంఖ్యలో చిన్నారులతో పాటు పలువురు హాజరయ్యారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 నుండి ఏటా జూన్ 21న జరుపుకుంటున్నారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం యోగా వేడుకల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రాష్ట్రంలో ఘనంగా నిర్వహించారు. నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ యోగాసనాలు వేశారు. స్వచ్ఛంద, ఆధ్యాత్మిక సంస్థలు ఆధ్వర్యంలో పలుచోట్ల యోగా శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేశారు. యోగా విశిష్టతలు, దాని ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆస్తులు, అంతస్తులు ఎన్ని ఉన్నా ప్రయోజనం లేదని సంపూర్ణ ఆరోగ్యమే ఓ వరమని మంత్రులు పలువురు చెప్పారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని... ఒత్తిళ్లను దూరం చేసుకోవచ్చని తెలిపారు. మరోవైపు పలుచోట్ల మంత్రులు, ప్రజలు యోగా వేడుకల్లో పాల్గొన్నారు. మంత్రులందరూ ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ వాసులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని ఆసనాలు వేశారు. యోగా ప్రాధాన్యతను వివరిస్తూ... ఆసనాల వల్ల కలిగే ప్రయోజనాలను శిక్షకులు వివరించారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్

### ప్రత్యేక రాష్ట్రం కోసం తపించిన మహోన్నతుడు
### వర్ధంతి సందర్భంగా పలువురు నివాళి

వరంగల్ :
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్లారా చూడాలని ఉందని తరుచుగా చెప్పిన జయశంకర్ ఆ కల నేరవేరకుండానే 2011, జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆచార్యకు పలువురు నివాళి అర్పించారు. ఆయన త్యాగనిరతిని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలి పోయారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆగష్టు 6, 1934న వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేటలో జన్మించారు. ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్`ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్` ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టి ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు. బెనారస్, అలీగఢ్ విశ్వవిద్యాలయాలనుంచి ఆర్థికశాస్త్రంలో పట్టా అందుకున్న జయశంకర్ ఓయూలో పీహెచ్‌డీ చేశారు. 1975 నుంచి 1979 వరకు వరంగల్ సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశాడు. 1979 నుంచి 1981 వరకు కేయూ రిజిస్ట్రార్‌గా, 1982 నుంచి 1991 వరకు సీఫెల్ రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి గా పనిచేశారు. 1969 తెలంగాణా ఉద్యమంలో జయశంకర్ చురుగ్గా పాల్గొన్నారు. అంతకుముందు 1952లో నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్`ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో కూడా పాల్గొన్నారు. 1954లో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చారు. 2001 నుంచి కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించారు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారు. ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి, తర్వాత మరణించాలని అనేవారు. :తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పేరుమార్చి ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంగా పేరుపెట్టారు. అలాగే 2016 అక్టోబరు 11న తెలంగాణలో కొత్తగా ఏర్పాటుచేసిన 21 జిల్లాలలో ఒక జిల్లాకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా నామకరణం చేసారు.

## జయశంకర్ సార్‌కు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్



**మల్కాజిగిరి, జూన్ 21(నినాదం న్యూస్):**
తెలంగాణా సిద్ధాంత కర్త, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితమంతా తపించిన మహా మనీషి, స్వర్గీయ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ ఈస్ట్ ఐ ఎన్ నగర్ లో ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జయశంకర్ సార్ ఉద్యమ కార్యాచరణ, వారి త్యాగనిరతిని స్మరించుకుంటు, ఆయన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, రావుల అంజయ్య, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, జేఏసీ వెంకన్న, సర్వే నరేష్, బైరుఅనిల్, కాటంరాజు, బిక్షపతి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్కూల్ నుంచి కాపాడండి మహాప్రభో

**కోడంగల్ జూన్ 21 నినాదం న్యూస్:**



కార్పొరేట్ స్కూల్ లో ఎల్ కెజి, యుకెజి విద్యార్థులకే ఫీజులు రూ.20000నుండి 45000 వరకు ఉన్నాయని ఇంతపెద్ద మొత్తం లో ఫీజులు వసూలు చేయడం సరికాదని బిఆర్ ఎస్ పార్టీ బొంరాస్ పేట్ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ అన్నారు. ప్రభుత్వం దీనిపై ఆలోచన చేసి కొన్ని నిబంధనలు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే స్కూల్ ఫీజులకంటే ఎక్కువగా పుస్తకాలు, యూనిఫామ్ లు పేరిట డబ్బులు దండుకుంటున్నారన్నారు. ఇలాంటి విషయంపై తెలంగాణ ప్రభుత్వం తగుచర్యలు తీసుకొని అధికఫీజులు వసూలును అడ్డుకోవాలని, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

## ఆర్‌యుబి నిర్మాణం కోసం రైల్వే అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మర్రి



**మల్కాజిగిరి, జూన్ 21(నినాదం న్యూస్) :**
మల్కాజిగిరి గిరి సర్కిల్ లోని గౌతమ్ నగర్ రైల్వే గేట్ వద్ద ఆర్ యు బి నిర్మాణం కొరకు రైల్వే ప్రాజెక్టు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆర్ యు బి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌతమ్ నగర్ రైల్వే గేట్ వద్ద నిత్యం పలుమార్లు రైల్వే గేట్ పడడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో రాకపోకలకు ప్రజలకు ఇబ్బంది కలగడం వంటి సమస్యలను అధిగమించేందుకు ఆర్ యు బి నిర్మాణం మంజూరైన పనులను త్వరలో చేపట్టేందుకు స్థల పరిశీలన చేసి ప్రతిపాదనలను పరిశీలించి, ప్రజలకు అనుకూలమైన రాకపోకల మార్గం నుండి ఆర్ యు బి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు ఏడీఎం రవి ప్రకాశ్, ప్రాజెక్టు అధికారులు సుదర్శన్, జీహెచ్ఎంసి ఇంజనీర్ లు లౌక్య, దివ్యజ్యోతి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, రావుల అంజయ్య, జేఏసి వెంకన్న, సర్వే నరేష్, కార్యకర్తలు, మహిళలు, బస్తీ, కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, ఇతర పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ ఎగ్జామ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకుల ధర్నా

**మల్కాజిగిరి, జూన్ 21(నినాదం న్యూస్):**



మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి చౌరస్తాలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నీట్ పేపర్ ఎగ్జామ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కా ర్య క్ర మం ను నిర్వహించారు. ఈ వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వైఫల్యం వల్లనే కొంతమంది అధికారులు రాజకీయ నాయకులకు కుమ్మక్కై, నీట్ పేపర్లు లీక్ చేసి లక్షలాది రూపాయలను దోచుకున్నారని, దీని ఫలితంగా అర్హులైన విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వై ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, నాయకులు బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, బి కే శ్రీనివాస్, సంతోష్ రాందాస్, నయీమ్ ఖాన్, సయ్యద్ మబ్బు, కొండ గౌడ్, నరేందర్ గౌడ్, మహేందర్ గౌడ్ సాయినాథ్ గౌడ్,సయ్యద్ మబ్బు, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్, పిట్టల నాగరాజు, ప్రభావతి, సుమలత యాదవ్, అర్వరాజు, సత్యమూర్తి, బాబు,కె చెన్నారెడ్డి, సత్యనారాయణ, బ్రహ్మయ్య, బబితా, మైమునా బేగం, యాది, కృష్ణ, మల్కాజిగిరి చికెన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి రాజు, శ్రీరామ్యాదవ్, మోహన్ రెడ్డి, కన్నా, ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే లక్ష్యం

### -ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, జూన్ 21(నినాదం న్యూస్):**
మేడ్చల్ ఆర్ ఇ వి ఎల్ వర్కర్స్ యూనియన్ (బి ఆర్ టి యు అనుబంధ యూనియన్) కార్మిక గుర్తింపు ఎన్నికల లో గెలుపొందిన సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బి ఆర్ టి యు జెండాను ఆవిష్కరించారు. రానే ఇంజన్ వాల్యూ గేట్ సమీపం లో కార్మికులతో మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, మెరుగైన వేతన ఒప్పందం కొరకు, ఇతర సౌకర్యాలపై సంస్థతో పోరాడి మన కార్మిక హక్కులను ఏ విధంగా సాధించుకున్నమో, అదేవిధంగా ఇక ముందు కూడా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. రాబోయే రోజుల్లో కార్మికల హక్కులకు భంగం వాటిల్లకుండా అందరి సహకారం సమన్వయం చేసుకుంటూ ముందు వెళ్ళడానికి బి ఆర్ టి యు అనుబంధ సంస్థకి కార్మికులు యూనియన్ కు సంపూర్ణ మద్దతునిస్తామన్నారు. అనంతరం రాణి ప్లాంట్ హెడ్ రెడ్డి కుమార్ ని కలిసి కార్మికుల సంక్షేమానికి సహకారం అందించాలని కోరారు. రానే ఇంజన్ వాల్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు నారాయణ, అడ్వైజర్ శంభూ ప్రభాకర్, కొత్తపేట రమేష్, ప్రధాన కార్యదర్శి నరసింహచారి, విట్టల్, యాదగిరి, గోపాల్, శీను, సుదర్శన్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సారుకు జోహార్లు

**కోడంగల్ జూన్ 21 నినాదం న్యూస్:**
తెలంగాణ జాతిపిత తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బొంరాస్ పేట్ మండలం లో ఘనంగా జరుపుకున్నారు. మండల విద్యా వనరుల కేంద్రం మరియు మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ ముల్కీ ఉద్యమం నుండి మొదలుకొని మలిదశ ఉద్యమం వరకు ఉపాధ్యాయుడిగా ప్రొఫెసర్ గా, రిజిస్టర్ గా అనేక హోదాలలో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల యొక్క ఆకాంక్షను మరియు తెలంగాణ ప్రజల యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కొరకు కేవలం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ముఖ్యమని భావించి తెలంగాణ విద్యావంతుల వేదికను 2004లో ప్రారంభించి భావజాల వ్యాప్తి చేస్తూ అనేక పుస్తకాలు రచించి వాటి ద్వారా ప్రజల మనోభావాలను వివరిస్తూ వారికి జరిగిన నష్టాన్ని గణాంకాలతో లిఖించి ప్రజలకు వివరించారని కొనియాడారు. కరపత్రాలు ద్వారా తెలంగాణ ప్రజలకు



నీళ్లు, నిధులు ,నియామకాలలో జరిగే అన్యాయాన్ని సవివరమైన లెక్కలతో అప్పటి ప్రభుత్వాలకు వివరిస్తూ పాలకులకు, అధికారులకు తెలంగాణ ఏర్పాటు ను నొక్కి చెప్పారని అన్నారు. తన జీవితకాలమంతా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా ఉండిపో యారని, ప్రజల పక్షాన పోరాడుతూ అనేక అవమానాలు, ఆర్థిక భారాలు భరించారని, తనకు వచ్చిన జీతమును తెలంగాణ ప్రజల ఆకాంక్షల కొరకే ఖర్చు చేస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ ఉద్యమాన్ని నడిపించారని గుర్తు చేశారు. మలిదశ ఉద్యమంలో జేఏసీ ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ప్రజల చెంతకు తీసుక పోవడంలో ముందుండి నడిపించారన్నారు. తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా విద్యార్థులు 1200 మంది తమకు తాముగా ఆత్మబలి దానాలు చేసుకొని భవిష్యత్ తరాలు అభివృద్ధి పథంలో నడవాలని దానికి తెలంగాణ రాష్ట్రం ఒక్కటే మార్గం అని తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన ఆ అమరుల ఆత్మబలిదానాలు తర్వాత ఇక పిల్లలను కోల్పోయి తెలంగాణ తెచ్చుకోవడంలో అర్థం లేదని తాడోపేడో తెలుసుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు పిల్లలు చావకూడదు అని పిలుపునిస్తూ అహింసా మార్గంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉన్న సాధనం బాబాసాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ప్రకారం చిన్న రాష్ట్రాల ఏర్పాటు సాధ్యము అనే అంశాన్ని రాజ్యాంగం ద్వారా మరియు రాజకీయ ప్రక్రియ ద్వారా సాధ్యమని భావించి పోరాటం కొనసాగించారని ఆయన పోరాటపటిమని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడమే ముఖ్యమైనప్పటికీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర అభివృద్ధిలో బుద్ధి జీవులు మేధావులు విద్యార్థులు సబ్బండవర్గాల పక్షాన నిలబడి ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ అమరవీరుల ఆశయాలు మరియు తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఉద్యమకారుల యొక్క ఆలోచనలు అమలుపరిచే విధంగా ప్రయత్నం చేయాలని సూచించిన మేధావి మన ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. రాష్ట్రవతరణను చూడకముందే 2011లో భౌతికంగా మన నుండి దూరము కావడం చాలా బాధాకరమని తెలియజేస్తూ వారు సూచించిన మార్గాన్ని మనమందరం సమిష్టిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారి పద్మావతి,ఉపతహసీల్దార్ కావలి రవి,మండల అభివృద్ధి అధికారి వెంకన్ గౌడ్,,గెజిటెడ్ హెడ్మాస్టర్ హరిలాల్, మరియు విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్ కోశాధికారి అనిల్ కుమార్ కార్యదర్శి గౌరారం గోపాల్ ఉపాధ్యాయులు కాశీపతి ,శ్రీహరి ,సి ఆర్ పి సోమ్లా నాయక్ ఎమ్మార్సీ సిబ్బంది గౌస్ ,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటిక వద్ద గ్రామస్తుల నిరసన


**రంగారెడ్డి ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్) :**
మాకు బొంద పెట్టుకునే హక్కు లేదా అని రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం, కొజ్జాగూడ గ్రామస్తులు ప్రశ్నించారు. తరాలుగా ఆ గ్రామంలోని సర్వే నంబర్ 85 లో స్మశాన వాటిక నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం అదే గ్రామానికి చెందిన జొన్నాడ నర్సింలు ఈ భూమి తను కొనుగోలు చేశానని తనదని అంటున్నాడని తెలిపారు. ఇందుకుగాను అక్కడి స్మశాన వాటిక వద్ద గ్రామస్తులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన వేణుగోపాల్ దొరకు సంబంధించిన భూమిని తరాల కిందట స్మశాన వాటికకు కేటాయిస్తూ మౌఖికంగా తెలిపారని అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు గ్రామంలోని అన్ని కులాల వారు ఇక్కడ స్మశాన వాటిక నిర్వహిస్తున్నారని అన్నారు. 1.16 ఎకరాలకు సంబంధించిన ఈ భూమిని జొన్నాడ నర్సింలు తన పేరున అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఇప్పుడు దానిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. రెవెన్యూ రికార్డు (పహాణీ) ల్లో 1955 నుండి ఈ భూమి స్మశాన వాటికగా నమోదు చేయబడి ఉందన్నారు. నర్సింలు తండ్రిని కూడా ఇక్కడే ఖననం చేశారని తెలిపారు. గ్రామంలోని 150 కుటుంబాలకు, 500 మంది జనాభా ఉంటారని, వీరంతా దీనిని ఉపయోగిస్తారని అన్నారు. దీంతో పాటు ఇతర సర్వే నెంబర్లను కూడా అతని పేరున రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని, ఇందులో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి భవనాలతో పాటు ఒక గుడి కూడా ఉందని తెలిపారు. అతనికి భూమి రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చిన సి.తరుణ్ కుమార్, సిహెచ్.



వేణుగోపాల్ రావు లు ఎవరో తమకు తెలియదని అన్నారు. 70, 80 సంవత్సరాల క్రితం మరణించిన వేణుగోపాల్ రావు పేరున ఉన్న ఈ భూమి 2021లో వీరి పేరు పైన ఎలా పట్టా అయిందని ప్రశ్నించారు. ఇది తప్పకుండా అక్రమ రిజిస్ట్రేషన్ అయి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపైన రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు రిజిస్ట్రేషన్ రద్దు చేసి, 85 సర్వే నెంబర్ లోని 1.16 ఎకరాల భూమిని స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు. అప్పటివరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీపై చర్యలు తీసుకోండి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 21 నినాదం న్యూస్:**
వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు అదేకాకుండా పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫార్మ్స్ షు లాంటి వస్తువులు అన్ని పాఠశాలలనే అమ్ముతున్నారు అవి అధిక ధరలకు అమ్ముతున్నారు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా విద్య హక్కు చట్టాన్ని కాలరాస్తూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు జిల్లాలో తాండూర్ పరిగి కొడంగల్ వికారాబాద్ ప్రాంతాల్లో తమ ఇష్టానుసారంగా ఒక్కొక్క పాఠశాలలో ఒక్కొక్క రకంగా ఫీజులు వసూలు చేస్తున్నారు అలాగే నర్సరీ నుండి టెన్త్ క్లాస్ వరకు 30 వేల నుండి గరిష్టంగా 80 వేల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు దీనివలన పేద మధ్యతరగతి విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు తల్లిదండ్రులు పాఠ్యపుస్తకాలు కొనలేక చెప్పుకోలేక వారు అప్పులు చేసి పాఠ్యపుస్తకాలు స్కూల్ ఫీజులు కట్టడం జరుగుతోంది కనీస సౌకర్యాలు పాఠశాలలో కల్పించకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యను బోధిస్తున్నామని పాఠశాల యాజమాన్యం చెప్తా ఉంది విద్యార్థులకు సరిపడా తరగతి గదులు టాయిలెట్స్ మరుగుదొడ్లు గ్రౌండ్ సౌకర్యాలు లేని పాఠశాలలు కూడా ఇష్టానుసారైనా ఫీజులు తీసుకుంటున్నాయి ఈ



పాఠశాలలపై డిఇఓ గారు స్పందించి ఈ ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది లేనిపక్షంలో డీఈఓ కార్యాలయం ముట్టడిస్తామని అలాగే గుర్తింపు లేని పాఠశాలలపై కూడా చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అక్బర్ జిల్లా కార్యదర్శి సతీష్ జిల్లా కమిటీ సభ్యులు ముత్యం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా చేయడం ఆరోగ్యానికి మేలు

**కోడంగల్ జూన్ 21 నినాదం న్యూస్**
యోగా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో యోగా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు యోగాసనాలు చేశారు. అనంతరం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, యోగా చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని, ప్రతిఒక్కరూ ప్రతిరోజూ యోగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. యోగా చేయడం వల్ల, మధుమేహం,గుండె జబ్బులు వంటి ప్రమాదాలు జరిగే అవకాశం చాలా తక్కువ ఉంటుందన్నారు. యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని, ఏకాగ్రత పెరుగుతుందని, మనసుకు ఉల్లాసం, ప్రశాంతత చేకూరుతుందని విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాల ల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు



### సంపూర్ణ ఆరోగ్యానికి

## మానసిక ప్రశాంతతకు యోగ ఎంతో ఉపయోగం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 21 నినాదం న్యూస్:**
శుక్రవారం కోర్ట్ హావరణలో జాతీయ యోగ దినోత్సవం పురోస్కరించుకుని కోర్ట్ ఆవరణలో యోగ దినోత్సవం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ యోగాను రోజూచెయ్యడము వలన మనశిక ప్రశాంతథానే కాకుండా ఆరోగ్యానికి యోగ చాలా మేలు చేస్తుంది మనిషి యొక్క శరీరములో ప్రతి భాగము పనిచేయుటకు ఉపయోగ పడుతుంది, ఈ యోగ వలన రక్త ప్రసరణ పెరుగుదల మనిషి ఆరోగ్యము మెరుగుగా ఉండడము రోజు యోగ చేయడము వలన బాడీలో నొప్పుతగ్గడము ఎప్పుడు మనిషి ఉల్లాసంగా ఉండేందుకు యోగ చాలా ఉపయోవా పడుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిశోర్, సీనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి, డి.బి శీతల్ ప్రిన్సుపాల్ జూనియర్ న్యాయమూర్తి శ్రీకాంత్, అదనపు జూనియర్ న్యాయమూర్తి శృతి దూత, మరియు బార్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్. ప్రధాన కార్యదర్శి వెంకటేష్



న్యాయవాదులు కమల్ రెడ్డి యాదవ్ రెడ్డి బస్వరాజ్ పటేల్ నాగరాజు జగన్ రమేష్ గౌడ్ మోహన్ రాథోడ్ టి.వెంకటేష్ మరియు కోర్ట్ సిబంది పాలుగొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలి



**మెదక్ ప్రతినిధి జూన్ ,21 ( నినాదం న్యూస్):**
ప్రభుత్వ విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు జిల్లా పాలన అధికారి తీసుకుంటున్న చర్యలు క్షేత్రస్థాయిలో సత్ఫలితాలనుస్తాయని మెదక్ జిల్లా టీచర్స్ అసోసియేషన్ యూనియన్ పేర్కొన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ ఆధ్వర్యంలో టీచర్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బడి బాట సాంగ్ రూపొందించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి కలెక్టర్ ను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయ సంఘాలకు తగు సూచనలు చేస్తూ నాణ్యమైన గుణాత్మక విద్యను అందించుటకు విశేష కృషి చేయాలని హైస్కూల్లో పని చేస్తున్న సైన్స్ మ్యాక్స్ ఉపాధ్యాయులకు ఈ విద్యా సంవత్సరం ఆ సబ్జెక్టులలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా ఉత్తమ ఫలితాలు సాధ్యపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడమే కాకుండా క్షేత్రస్థాయిలో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం గల ఉపాధ్యాయులతో విద్యాబోధన చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లేందుకు సలహాలు సూచనలు అందించడం ద్వారా సాధ్యపడుతుందని చెప్పారు. బడిబాట కార్యక్రమం పై వీడియో సాంగ్ రూపొందించి ప్రచారం చేయడం ద్వారా విద్యతోనే నైతిక విలువలు ఏర్పడతాయని సమాజంలో విద్య యొక్క పాత్ర ఎంత ముఖ్యమైనదో విద్యార్థి దశ నుండే వీటి ప్రాముఖ్యత గురించి వివరించి ప్రచారం చేయడం ప్రభుత్వ విద్యా ప్రమాణాలపై వారికున్న మక్కువ తేటతెల్లమవుతుందని ఉపాధ్యాయ సంఘాలు కలెక్టర్ ను కొనియాడారు పూల బొకేలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ మెదక్ జిల్లా టీచర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఖర్జూరపంట-లాభాలు ఇంట

### -మెదక్ జిల్లా రామాయంపేట ఆదర్శ రైతు అన్నె సత్యనారాయణ సాగు

### -సేంద్రియ, జీవమృత పద్ధతుల్లో సాగు

### -మార్కెట్‌లో మంచి డిమాండ్



**మెదక్ ప్రతినిధి జూన్ 21 ( నినాదం న్యూస్):**
మెదక్ జిల్లా రామాయంపేట లో అన్నె సత్యనారాయణ అనే ఆదర్శ రైతు తనకున్న 14 ఎకరాల్లో, 13 ఎకరాల్లో ఖర్జూరం పంటను సాగు చేశారు. ఖర్జూరం పంట మొక్కలను ఇంగ్లాండ్ ,ఇరాన్, ఇరాక్ దేశాల నుంచి తీసుకొచ్చారు. తెలంగాణలో ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా "బరిహి" అనే రకం మొక్కలు అనుకూలంగా పెరుగుతాయని తీసుకొచ్చి సాగు చేశారు. 13 ఎకరాల్లో ఖర్జూరం పంట కోసం దాదాపు పది కోట్ల వరకు పెట్టుబడిగా పెట్టారు. ఈ రకం మొక్కలు ఒక్కసారి నాటితే దాదాపు 80 సంవత్సరాల వరకు కాపు కాస్తాయని, ఈ ఖర్జూరం పంటను సేంద్రియ, జీవమృత పద్ధతుల్లో నాటడం వల్ల ఖర్జూరం ఎంతో రుచిగా ఉందని, మార్కెట్లో కూడా ఈ రకం ఖర్జూరం పంటకు చాలా డిమాండ్ ఉందన్నారు. ఈ ఖర్జూరం పంటకు ఎలాంటి రసాయనాలు మందులు లేకుండా పండించామని, ఈ ఖర్జూరం పంట వల్ల ఎకరానికి పెట్టుబడి పోను 10 లక్షల వరకు లాభం ఉంటుందని , ఈ పంటను ఈరోజు క్షేత్ర పర్యటన కోసం రాష్ట్రం నుండి దాదాపు 50 మంది రైతులు వచ్చారని ఈ పంట విధానాన్ని పరిశీలించారని అలాగే డెమో కూడా చూపించడం జరిగిందని, జనగామ జిల్లా రఘునాధపల్లి నుండి ఒక రైతు 5 ఎకరాల్లో సాగు చేస్తున్నాడని అతనికి కూడా అలాగే లాభాలు కలిసొస్తాయని అతడు కూడా ఈరోజు వచ్చాడని రైతు సత్యనారాయణ తెలిపారు. ఇలాంటి వినూత్న పంటలతో ఆదర్శంగా నిలుస్తున్న రైతును అధికారులు అభినందించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ శంబాజీ, డాక్టర్ శ్రీకాంత్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నర్సయ్య, రాజ్ ,నారాయణ, రచన, సంతోష్ పాల్గొన్నారు.

హెచ్ఎం నూతన పదవి బాధ్యతలు స్వీకరణ

## ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా మోతుకూరి శ్రీనివాస్



**ఆళ్లపల్లి జూన్ 21 నినాదం న్యూస్:**
మండల కేంద్రంలోని ఆళ్లపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా శుక్రవారం మోతుకూరి శ్రీనివాస్ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో పిఆర్టియు హీరాలాల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ పై గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసిన పోలీసులు



**మణుగూరు జూన్ 21( నినాదం న్యూస్) :** మణుగూరు మండలంలో గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు యువకులను సీఎస్పీ వద్ద ఎస్సై మేడాప్రసాద్ చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని బైకు ఇద్దరు యువకులను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై మేడాప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం మణుగూరు ప్రాంతంలో నిత్యం గుట్టు చప్పుడు కాకుండా గంజాయి రవాణా చేస్తూ దొరక్కుండా తిరుగుతున్న యువకులు సమాచారం రావడంతో సీఎస్పీ వద్ద వారిని చాకిచకంగా పట్టుకోవడం జరిగిందని వారు రవాణా చేస్తున్న 14 కేజీలు గంజాయి విలువ 3,40,000 విలువైన గంజాయిని పట్టుకోవడం జరిగిందని ఎస్సై మేడాప్రసాద్ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్టు చెప్పారు.

## బాగేశ్వరరావు మృతికి నామ సంతాపం

**-ఫోన్‌లో కుటుంబ సభ్యులకు పరామర్శ**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 21(నినాదం న్యూస్):**



బోనకల్ మండలం ఆళ్లపాడు గోవిందాపురం గ్రామానికి చెందిన భాగం రమేష్ తండ్రి భాగం బాగేశ్వరరావు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఫోన్ లో వారి కుటుంబ సభ్యులు రమేష్, తదితరులను పరామర్శించి, తన ప్రగాఢ సంతాప, సానుభూతిని వ్యక్తం చేశారు.దైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించారు. బాగేశ్వరరావు తో ఉన్న అనుబంధాన్ని , చొరవను ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకొని, బాధపడ్డారు. టీడీపీ లో ఉన్నప్పుడు ఆయనతో ఉన్న సహచర్యాన్ని మననం చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్ధించారు నామ నాగేశ్వరరావు.

## ఐటీడీఏ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి

**-ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ విడుదల చేయాలి**

**-టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు**



**ఆళ్లపల్లి జూన్ 21 నినాదం న్యూస్:**
మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజనవిరామసమయంలో ఐటిడిఏ పరిధిలో గల ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.తదనంతరం టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ, విద్యా రంగ, ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్య లు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమములు ఉదృతం చేయాలనీ ఆయన ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.గిరిజన సంక్షేమ శాఖ లో సవరించిన సర్వీస్ రూల్స్ వెంటనే ప్రకటించాలి.బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ను విడుదల చేయాలని ఏ కన్వర్ట్ డ్ ఆశ్రమ పాఠశాలలకు పోస్టులను మంజూరు చేయాలని పండితులు,వ్యాయామ ఉపాధ్యాయులపోస్టులను పాఠశాల సహాయకులుగా ఉన్న తీకరించాలని ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల(%లూ ఎవీ% )పోస్టులను మంజూరు చేయాలని జీవో 317అప్పీ ళ్ళ ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24న ఐటీడీఏ కార్యాలయం ఎదుట జరుగు నిరసన ప్రదర్శనకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చాట్ల శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు బావు సింగ్, లక్ష్మి బాయమ్మ, హైమా వతి, పూర్ణ, నాగమణి, భానుచందర్, జోగయ్య, రాంబాబు, కవీందర్, వసంత రావు, వెంకన్న, రవీందర్, బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ హై స్కూల్లో ఘనంగా యోగా దినోత్సవం



ఖమ్మం, నినాదం న్యూస్ : చింత కానీ మండలం నాగులవంచ గ్రామంలో శ్రీ గ్లోబల్ హైస్కూల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల చిన్నారులు యోగాసనాలు,సూర్య నమస్కారా లు అందరినీ ఆకట్టుకున్నాయి .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాం డెంట్ ఈ. దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి మన భారత దేశం యోగాను వర ప్రసాదంగా అందించింది అన్నారు. శారీరకంగా, మానసికంగా ఒత్తిడి తగ్గించడానికి యోగ ఉపయోగపడుతుందని తెలియచేసారు. పతంజలి మహర్షి ద్వారా వేల సమత్సరాలుగా మన దేశంలో యోగా ఆసనాలు, ధ్యానం ప్రాణాయామం వీటిద్వారా మనకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతున్నదని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్ధులు,పాల్గొన్నారు.

## విత్తన విక్రయ షాపుల ఆకస్మిక తనిఖీలు

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 21 (నినాదం న్యూస్):**

విత్తన విక్రయ షాపుదారులు, రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులకు సంబంధించి, బిల్లులు ఇవ్వాలని, అట్టి బిల్లులు, ఖాళీ ప్యాకులు పంట సీజన్ పూర్తయే వరకు భద్రపర్చుకొనేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ బర్మాషెల్ రోడ్, గాంధీ చౌక్ లోను లక్ష్మి వెంకటరమణ సీడ్స్, ఉషశ్రీ మార్కెటింగ్ ఏజెన్సీ, లక్ష్మి మణికంఠ ఏజెన్సీ విత్తన, ఎరువుల విక్రయ షాపుల ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా షాపులలో ఉన్న విత్తనాలు, నిల్వ వివరాల బోర్డును పరిశీలించారు. షాపులలో స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్ లను, విత్తన బస్తాలపై లాట్ నంబర్, ఎం.ఆర్.పీ. రేటు, బ్యాచ్ నెంబర్, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించారు.లి ఎరువులు, విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను పరిశీలించి, దుకాణదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ఏ ఏ ప్రాంతాల నుండి వస్తున్నది, ఏ ఏ రకాలు అడుగుతుంది అడిగి తెలుసుకున్నారు. ఇతర షాపులకు అమ్మినది, రైతులకు నేరుగా అమ్మినది రిజిష్టర్లు విడి విడిగా నిర్వహించాలన్నారు.

# రైతుల కొనుగోలు చేసిన విత్తనాలకు నిర్వాహకులు బిల్లు అందించాలి



**ఖమ్మం, జూన్ 21, ( నినాదం న్యూస్ ):**
విత్తన విక్రయ షాపుదారులు, రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులకు సంబంధించి, బిల్లులు ఇవ్వాలని, అట్టి బిల్లులు, ఖాళీ ప్యాకులు పంట సీజన్ పూర్తయే వరకు భద్రపర్చుకొనేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక బర్మాషెల్ రోడ్, గాంధీ చౌక్ లోను లక్ష్మి వెంకటరమణ సీడ్స్, ఉషశ్రీ మార్కెటింగ్ ఏజెన్సీ, లక్ష్మి మణికంఠ ఏజెన్సీ విత్తన, ఎరువుల విక్రయ షాపుల ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా షాపులలో ఉన్న విత్తనాలు, నిల్వ వివరాల బోర్డును పరిశీలించారు. షాపులలో స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్ లను, విత్తన బస్తాలపై లాట్ నంబర్, ఎం.ఆర్.పీ. రేటు, బ్యాచ్ నెంబర్, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించారు. ఎరువులు, విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను పరిశీలించి, దుకాణదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ఏ ఏ ప్రాంతాల నుండి వస్తున్నది, ఏ ఏ రకాలు అడుగుతుంది అడిగి తెలుసుకున్నారు. ఇతర షాపులకు అమ్మినది, రైతులకు నేరుగా అమ్మినది రిజిషర్లు విడి విడిగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఏ ఏ కూరగాయలు పండిస్తారు, పూల సాగు చేస్తున్నది, ఏ విత్తనాలు ఎక్కువగా రైతులు అడుగుతుంది, మార్కెటింగ్ ఎక్కడ చేసేది అడిగి తెలుసుకున్నారు. రైతుల ఎక్స్ పోజివ్ సందర్శనలు చేపట్టాలని, సాగులో సక్సెస్ అయిన రైతు అనుభవాలను, ఇతర రైతులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. గ్రామాల్లో నేరుగా విత్తనాల విక్రయం జరుగుతున్నాదా, రైతులు ఏదైనా దృష్టికి తెస్తే, వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. షాపుల వద్ద విత్తన కొనుగోలుకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఎక్కడి నుండి వచ్చింది, ఏ పంట సాగు చేస్తున్నది, గత సీజన్ లో ఏ పంట సాగు చేసింది, ఏ రకం విత్తనాలు కొంటున్నది, షాపు వారు ఎం.ఆర్.పి. రేటుపై ఇస్తున్నారా, అదనంగా అడుగుతున్నారా అడిగి తెలుసుకున్నారు. సాగులో ట్రాన్స్ ప్లాంట్, బ్రాడ్ కాస్ట్, డ్రమ్ సీడ్ పద్ధతుల్లో ఏ పద్ధతికి ఎంత పెట్టుబడి, దిగుబడి వివరాలు సమర్పించాలని, ఏ పద్ధతి లాభదాయకంగా ఉంటుందో, ఆ పద్ధతిలో సాగుచేసేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. వ్యవసాయ అధికారుల తనిఖీల షెడ్యూల్ ప్రకారం, షాపుల తనిఖీలు పకడ్బందీగా చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో విత్తనాలు ఎలాంటి కొరత లేదని, అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. రైతులు ప్యాక్ చేసిన విత్తనాలు మాత్రమే కొనాలని, లూజ్ విత్తనాలు, సీల్ తీసిన విత్తనాలు కొనవద్దని ఆయన అన్నారు. విత్తనాలు కొనే ముందు రైతులు హాలోగ్రామ్ చూసి కొనాలని ఆయన తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలోను, రైతు వేదికల వద్ద రైతులకు అవగాహన కార్యక్రమాలు విస్తృత పరచాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, సహాయ సంచాలకులు ఏ. శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా నిర్వహించిన యోగ డే



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 20 ( నినాదం న్యూస్):**
ఖమ్మం జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవం" సందర్భంగా నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో సిద్ధార్థ యోగ విద్యాలయం ఆధ్వర్యంలో యోగ దేవేడుక ను నిర్వహించడం జరిగింది. ముందుగా ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ కోదండరావు సాధకులచే ఆయుష్ డిపార్టుమెంటు ఏర్పాటుచేసిన కామన్ యోగా ప్రోటోకాల్ సిలబస్ ను ప్రాక్టీసు చేయించగా అధిక సంఖ్యలో ఆరోగ్యభిలషులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్సాహంగా సాధన చేయటం జరిగింది.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సిద్ధార్థ యోగ విద్యాలయం వ్యవస్థాపకులు, ఎ లివింగ్ చరక గా రాష్ట్రపతి చే అవార్డు పొందిన, ప్రముఖ ప్రకృతి వైద్యులు డా. రామచంద్ర యోగా అనేది ప్రకృతి ఇచ్చినటువంటి వరం గొప్ప అని అలాగే యోగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందడం భారతీయులుగా మనందరికీ గర్వకారణం అని తెలుపుతూ. యోగ సాధకులుగా ఉన్న మనం ఈ చైతన్యాన్ని ప్రతి కుటుంబానికీ చేరువ అయ్యేలా బాధ్యత తీసుకుని సమాజం మొత్తం యోగాను వారి జీవన విధానంలో భాగంగా చేసుకొనే దిశగా పూనుకోవాలని, ప్రకృతి సిద్ధమైన ఆహారపు విధానాల్ని అవలంబిస్తూ, శారీరక రుగ్మతలకు దూరంగా ఉంటూ మానసిక పరమైన ఒత్తిడిని తగ్గించుకుంటూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్యకర సమాజాన్ని ఏర్పాటుచేయడంలో మీరంతా భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్ కోదండరాం కృష్ణమూర్తి హారతి అప్పారావు యోగ సభ్యులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్‌కు నివాళులు అర్పించిన పార్టీ నాయకులు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 21(నినాదం న్యూస్):**
నేడు ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు సీనియర్ నాయకులు గుండాల కృష్ణ గారు , ఉప్పల వెంకటరమణ గారు జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ సార్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణనే స్వప్నించి, శ్వాసించి మూడు తరాల ఉద్యమకారులకు ప్రేరణగా నిలిచిన మహా మనిషి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చివరి శ్వాస వరకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ఆవశ్యకత గురించి ఎన్నో కార్యక్రమాలు చేశారని తెలంగాణ సిద్ధాంత కర్తగా ఉద్యమకారులకు దిశ నిర్దేశం చేశారని అంతటి గొప్ప మహనీయుడిని స్మరించుకోవడం మనఅందరి అదృష్టం అని వారికీ నివాళులు అర్పించడం తెలంగాణ రాష్టంలో వున్న ప్రతిఒక్క బిడ్డ భాధ్యత అని కొనియాడారు. సార్ జూన్ 21, 2011న జయశంకర్ సార్ కన్నుమూశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ, కార్పొరేటర్ బుర్రి వెంకట్ ,జక్కుల లక్ష్మయ్య ,ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు, నగర ప్రచార కార్యదర్శి షేక్ షకినా, పగడాల నరేందర్, 21వ డివిన్ ఇన్ చార్జి షేక్.ఉస్మాన్,ఆసిఫ్,నన్నెబోయిన సురేష్ ,పిడతల రాంమూర్తి ,చంద్రాకాని శ్రీనివాస్ ,లింగయ్య ,ఖాదర్ ,తలారి కిట్టు , బురాన్, నరేష్, నాగేశ్వరరావు, కోడిరెక్క ఉమాశంకర్, సైదా హుస్సేన్ ,ఉపేందర్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు భారతి,సురేష్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## యోగాసనాలు ఆరోగ్యానికి సోపానాలు : సింగరేణి ఇన్చార్జి జిఎం



**మణుగూరు జూన్ 21( నినాదం న్యూస్):**
అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మణుగూరు సింగరేణి కాలరీస్ లో యోగా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జిఎం లక్ష్మిపతి గౌడ్ మాట్లాడుతూ....... యోగ ఆసనం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉండటమే కాక శారీరకంగా మానసికంగా ఉల్లాసం కలిగి ఉండటం జరుగుతుందని ఆయన అన్నారు. ఐక్యరాజ్యసమితి వేదికగా ప్రపంచంలో 193 దేశాలు ప్రతి సంవత్సరం జూన్ 21 యోగా దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా మారిందని అని అన్నారు. ప్రపంచ దేశవ్యాప్తంగా జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితిలోని ఏకగ్రీవంగా తీర్మానించుకోవడం జరిగిందని ఆయన అన్నారు. దీనిలో భాగంగానే సింగరేణి కాలరీస్ సంస్థ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ఆదేశాల ప్రకారం ప్రతి సంవత్సరం అన్ని ఏరియాలలో యోగ డేని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. యోగ సాధన వల్ల కలిగే ప్రయోజనాలు పట్ల ప్రజల్లో ఉద్యోగుల్లో వారి వారి కుటుంబ సభ్యులు అవగాహన కార్యక్రమము చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. యోగ సాధన వల్ల చాలా రకాల జబ్బులు నయం చేసుకోవచ్చు అని శాస్త్రీయంగా నిరూపించబడిందని ఆయన తెలిపారు. యోగ ఆసనాలు వల్ల ఒత్తిళ్లు మనుషులకు వచ్చే సమస్యలు ఈ రోజుల్లో నిత్యం ఎదుర్కొంటున్నామని దీనివలన శారీరిక రుగ్మతలు యోగ ఆసనాలు వలన దూరం చేస్తుందని తెలిపారు. దీని ద్వారా మనిషిలో జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుందని శారీరిక బరువును కూడా తగ్గిస్తుందని మనిషికి వచ్చే అలసటను కూడా క్షణాల్లో తగ్గిస్తుందని పని పట్ల ఏకాగ్రత నూతన ఉత్సవం దీనివల్ల ఫిజికల్ ఫిట్నెస్ కలుగుతుందని ఆయన తెలిపారు. యోగాసనాలు ప్రతి ఒక్కరు చేయాలని సింగరేణి కాలరీస్ లో వారి వారి కుటుంబాలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని లక్ష్మీపతి గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ ఓ టు జిఎం శ్యాంసుందర్ వెంకట్రావు జిఎం పర్సనల్ రమేషు శ్రీనివాస్ మూర్తి సింగరేణి యూనియన్ నాయకులు రాజగోపాల్ కృష్ణంరాజు సింగ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**- వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష**



**ఖమ్మం, జూన్ 21, ( నినాదం న్యూస్ ):**
అధికారులు, సిబ్బంది తమ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవస్థపై గట్టి నమ్మకం ఉన్నట్లు, అందరు అధికారులు బాధ్యతాయుతంగా తమ తమ విధుల నిర్వహణ చేయాలన్నారు. పరిపాలనలో భాగంగా పథకాల అమలు, లబ్ధి చిట్టచివరి లబ్ధిదారునికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫైళ్ల నిర్వహణ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ ఫైనాన్స్, ఇన్వెస్ట్ మెంట్ పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు హెల్త్ క్యాంపు నిర్వహించి, అందరి హెల్త్ ప్రొఫైల్ సేకరించనున్నట్లు, ఇందుపై పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యం ఎంతో ప్రధానమైనదని, ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ, విధుల నిర్వహణ చేయాలన్నారు. కార్యాలయాల సముదాయంలో డైనింగ్ హాల్, టాయిలెట్స్, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వందశాతం ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ రహితంగా కార్యాలయాల నిర్వహణ చేపట్టాలన్నారు. జిల్లా అధికారులను సమస్యల గురించి అడిగి, కావాల్సిన సామాగ్రి, చేపట్టాల్సిన చర్యలపై నివేదిక సమర్పించాల్సిందిగా తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, అధికారులను పరిచయం చేసుకున్నారు. అధికారులు, సిబ్బంది కలెక్టర్ కి అభినందనలు తెలిపారు. అనంతరం కలెక్టర్, భవన సముదాయం అంతా కలియతిరిగి, కార్యాలయాలను పరిశీలించారు. సంక్షేమ అధికారి కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్ లో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భావన సముదాయంలో బ్యాంకు, ఏటీఎం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. అవసరాలను బట్టి కార్యాలయాల మార్పులు చేయాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, కేర్ టేకర్ వెంకన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి



**ఆళ్లపల్లి జూన్ 21 నినాదం న్యూస్:**
మండలంలో నకిలీ విత్తనాలను అరికట్టి ,నకిలీ విత్తనాల వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శుక్రవారం నాడు సందిబందం గ్రామంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం బొమ్మల కనకరాజు అధ్యక్షతన జరిగింది,ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆళ్లపల్లి మండలంలో లైసెన్స్ లేకుండా విత్తనాల వ్యాపారం చేసే వారిపై వ్యవసాయ శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరారు, వ్యవసాయం మీద ఆధారపడిన గిరిజన,గిరిజనేతర పేదలను అనేక రకాల నకిలీ విత్తనాలు అమ్మి మోసం చేస్తున్నారని అన్నారు, ఏజెన్సీ ప్రాంతంలో ఇష్టా రాజ్యంగా వడ్డీ వ్యాపారం నడుస్తుందని ,అమాయక ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న ఫైనాన్స్ కంపెనీలను ,ఇతర దోపిడీ దారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు,అదే విధంగా పోడు సాగు దారులకు పెండింగ్ లో ఉన్న పట్టాలు వెంటనే ఇవ్వాలని,పోడు సాగుదారులను ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెట్టవద్దని ఆయన డిమాండ్ చేశారు,తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముసలి రామక్రిష్ణ, కొమరం రాందాస్,కొమరం పాపారావు, కొమరం రాంబాబు, దొడ్డి రాము ,కొమరం శారద , మాజీ వార్డు మెంబర్ బొమ్మల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో శారీరక, మానసిక ఉల్లాసం సాధ్యం

**ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర**



**ఆళ్లపల్లి జూన్ 21 నినాదం న్యూస్:**
యోగాతో ఆరోగ్యం మెరుగుపడడమే కాక రోగాలకు దూరంగా ఉండవచ్చని ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర విద్యార్థులతో వివరించారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశ వర్కర్లు స్టాప్ సిబ్బందితో నేషనల్ యోగ డే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు తమ జీవితంలో యోగా అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి యోగ భాగం కావాలన్నారు. ప్రతిరోజు యోగ సనాలు చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, యోగా అనేది ఆరోగ్యకరమైన శరీరంలో ఆరోగ్యకరమైన మనసును లక్ష్యంగా చేసుకునే జీవన విధానం అన్నారు. యోగా అంటే శరీరాన్ని పంచడం లేదా తిప్పడం మరియు శ్వాసను పట్టుకోవడం మాత్రమే కాదని, మనం వాస్తవి కతను చూసే మరియు అనుభవించే స్థితికి మనల్ని తీసుకురావడం ఒక సాంకేతికతను వివరించారు. ఈకార్యక్రమంలో సమ్మక్క, లక్ష్మీ,పార్వతి, కాంప్లెక్స్ ప్రధానో ఉపాధ్యాయులు శాంతారావు, ఉపాధ్యాయులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ నగర ఉపాధ్యక్షుడిగా ఫజల్



**ఖమ్మం, నినాదం న్యూస్ :** నగరంలోని ఎయమ్సీ కూరగాయల రిటైల్ మార్కెట్ చిరువ్యాపారస్తులు,హమాలీల సమావేశంలో నగరానికి చెందిన ఫజల్ కి నియామకపత్రం అందచేసిన జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు కొత్త సీతారాములు,నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు. 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ ఈ సందర్భంగా ఎండీ ఫజల్ మాట్లాడుతూ తన మాతృ సంస్థ అయిన ఐఎన్టిసి యూనియన్ లోకి రావడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా అన్నారు రేవంత్ రెడ్డి చేసే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో చూసి మరల ఐఎన్టీయూ జాయిన్ కావడం ఎంతో సంతోషంగా ఉందని తన వంతు సహాయ సహకారాలు యూనియన్కి ఎప్పుడు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 21 (నినాదం న్యూస్):** ఐనవోలు మండల పరిధిలోని పంతిని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థి, విద్యార్థినీ లకు, పుస్తకాలు, వస్తువులను పంపిణీ చేసిన వర్ధన్నపేట శాసనస భ్యులు,మాజి ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వంలో ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షి యల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. రెసిడెన్షియల్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత స్థాయికి వెళు తున్నారు ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత



విద్యను అందించడం లక్ష్యంగా మంచి విద్యను బోధించడం

జరుగుతుంది. ఉచితంగా అందిస్తున్న విద్యను అభ్యసించి పై స్థాయికి వెళ్ళాలని కోరారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారు కూడా భాగస్వాములు అవ్వాలని కోరారు.పాఠశాలలో ఎమ్మెల్యేకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు కలిసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనందం, ఏపీపీ చైర్మన్లు జ్యోతి, మాధవి, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ, ఉపాధ్యాయులు, ఎంఈఓ, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంపీటీసీ, పిఎస్సిఎస్ డైరెక్టర్, ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు, మండల గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి, విద్యార్థినీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యానికి యోగ అవసరం



**కోదాడ,జూన్ 21:( నినాదం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేలో ఇండియా కోదాడ,సూర్యాపేట జిల్లా కబడ్డీ ట్రైనింగ్ సెంటర్ కోచ్ జాతీయ క్రీడాకారులు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు ఆధ్వర్యంలో స్థానిక కేఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అనేది మానసిక ప్రశాంతతకు జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కొని ముందుకు పోవుటకు ప్రతి ఒక్కరికి ఉపయోగపడే ఒక సాధనం అని దీనిని అన్నిరకాల వయసు గలవారు ప్రతి రోజు సాధన చేయొచ్చని తెలిపారు.ఈరోజుల్లో ప్రతి ఒక్కరికి వయసుతో సంబంధం లేకుండాహార్ట్ఎటాక్, డయాబెటిక్స్, పెరా లసిస్ రకరకాల వ్యాధులు సక్రమిస్తున్న రోజుల్లో వాటన్నిటిని అరికట్టాలంటే యోగా ఒక ప్రత్యేకమైన సాధనం అని వారు అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు యోగా సాధన చేస్తే జీవితంలో సాధించలేనిది ఏదీ లేదంటూ వారు తెలియజేశా రు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు,కోచులు మాతంగి సైదులు,తులసి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కివి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 21 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించి అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ ప్రాంతంలో కివి పాఠశాలలో విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొని యోగాస నాలు వేస్తూ యోగా ప్రాముఖ్యతను, నిత్యజీవితంలో యోగా వలన కలిగే లాభాలను ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి వివరిం చగా వారు తెలుసుకు న్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిత్యజీవి తంలో యోగ ఒక భాగమై తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థు లందరూ దానిని నేర్చుకుని నిత్యజీవితంలో ఉపయో గించుకో వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, యోగా టీచర్ రవితేజ, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## యోగాతో శారీరక మానసిక ఉల్లాసం

### కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య



**కాటారం జూన్ 21 నినాదం న్యూస్):**ప్రపంచ యోగ దినోత్స వంను పురస్కరించుకొని కాటారంలోని ఆదర్శ నగర్ కాలనీలో ఎంపీపీ సమ్మయ్య ఆధ్వర్యంలో కాలనీకీ చెందిన యువకులు అందరు కలిసి యోగ చేసారు.ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..ప్రపంచం దేశాలకు మన దేశం ఇచ్చిన అతి పెద్ద కనుక యోగ, యోగ ఒత్తిడిని తగ్గించడం ద్వారా శరీరాన్ని సులభతరం చేస్తోంది నిత్యం బిజీ జీవితంలో రాజకీయ నాయ కులు, వ్యాపారులు, ఉద్యోగోలు అనేకఒత్తిడిలను ఎదు ర్కొంటు న్నారన్నారు. దీనివలన అనేక ఆనారోగ్య సమస్యలు ఎదుర్కొంటు న్నారని, ప్రతి రోజు ఒక్క గంటసేపు యోగ చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఉంటారని, అలాగే బీపీ, షుగర్ అనేక అనారోగ్య సమస్యలు యోగ ద్వారా దూరం అవుతా యని ఈ సందర్భంగా ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో గంట రాజబాపు,గడ్డం కొమరయ్య, ఆత్మకూరి కుమార్, శశి కుమార్ రెడ్డి , రాజేంద్ర ప్రసాద్, శ్యామ్, నవీన్, నందు పాల్గొన్నారు

## బండ్ ప్లాంటేషన్ పనులు ప్రారంభించండి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 21 (నినాదం న్యూస్):** చెరువు కట్టల పైన బండ్ ప్లాంటేషన్ పనులను ప్రారంభించాలని బల్ది యా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఉద్యానవన విభాగ అధికారులను ఆదేశించారు.క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా కమీషనర్ శుక్రవారం వరంగల్ పరిధి క్రిస్టియన్ కాలనీ లోగల నర్సరీ గొర్రెకుంట ప్రాంతంలో కట్టమల్లన్న చెరువు, ఎనుమా ముల ప్రాంతంలో ముసలమ్మ కుంట ప్రాంతాలలో పర్యటించి బండ్ ప్లాంటేషన్ కార్యచరణ ప్రణాళికను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ క్రిస్టియన్ కాలనీ నర్సరీని పరిశీలించి పెంచబడుతున్న మొక్కలు, నిల్వ స్థితి గతు లు అడిగి తెలుసుకుని మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉండాలని అన్నారు. నగర పరిధిలో కుంటలు చెరువులు ఆక్రమణకు గురి



కాకుండా కట్టల పైన మొక్కలను పెంచాలని అందుకు ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని కమీషనర్ అన్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్, హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రిన్సి, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం






- వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమారి
- యుక్త వయస్సు నుంచే యోగా సాధన చేయాలి
- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిత్యానంద

**నల్గొండ బ్యూరో,జూన్ 21(నినాదం న్యూస్) :** శారీరక శ్రమ ప్రాధాన్యత తగ్గిన తరుణంలో ప్రతి ఒక్కరూ యోగాను రోజువారీ జీవితంలో భాగంగా చేసుకుంటే ఆరోగ్య వంతమైన సమాజం సాధ్యం అవుతుందని నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ సిహెచ్.ఎన్. రాజకుమారి పేర్కొన్నారు. అంతర్జా తీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధి లోని సెంట్రల్ బ్యూరోఆఫ్ కమ్యూ నికేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ వైద్య కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర్ రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ప్రిన్సి పాల్ డాక్టర్ సిహెచ్.ఎన్.రాజకుమారి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిత్యానంద, జిల్లా యువజన అధికారి ప్రవీణ్ సింగ్, వైద్య కళా శాల అధ్యాపక సిబ్బంది, యోగ గురువు శంకరయ్య అతిధు లుగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరోగ్యసమా జంతోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం అని పేర్కొన్నారు. పని ఒత్తి డికి గురిఅవుతున్న వైద్యులకు యోగాతో ఉపశమనం లభిస్తుంది అన్నారు. ఆహారం, పర్యావరణం కలుషితం అవుతున్న తరుణం లో యోగా సాధన చాలా ముఖ్యంగా మారింది అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిత్యానంద అన్నారు. యు వజన అధికారి ప్రవీణ్ సింగ్ మాట్లాడుతూ ప్రపంచానికి యోగా లాంటి అద్భుత వ్యాయామ విద్య ను ప్రపంచానికి అందించిన ఘనత భారతదేశానికే దక్కుతుందని తెలిపారు. యోగా గురువు శంకరయ్య విద్యార్థులుతో యోగాసనాలు, సూర్య నమస్కారాలు సాధన చేయించారు. విద్యార్థులకు 'యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ' అనే అంశంపై వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగా ద్వారా ఒత్తిడిని జయించవచ్చు

### జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు






**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 21 నినాదం న్యూస్):** ఒత్తిడిని జయించడానికి యోగా అవసరమని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌస్ లో ఆయుష్, వైద్యఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వ ర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా వేడుకలలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేటి కాలంలో ప్రతిఒక్కరూ ఉరుకుల పరు గుల జీవితం గడుపుతూ నిత్యం ఏదో ఒకపనిఒత్తిడికి గురవుతూ మానసిక, శారీరక రుగ్మతల బారిన పడుతున్నారని అన్నారు. ప్రతిరోజు యోగా, ప్రాణాయామం చేయడం వల్ల ఒత్తిడిని జయించి శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతార న్నారు. చిన్నా, పెద్దా అనే వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరు రోజు వారి దైనందిన జీవితంలో ఒక గంటపాటు క్రమం తప్పక యోగా కోసం కేటాయిస్తే ప్రాణాంతక వ్యాధుల బారి నుండి రక్షణకు అవకాశం ఉంటుం దన్నారు.మన దేశంలో పుట్టిన యోగా నేడు అంతర్జాతీయ స్థా యి ఖ్యాతిని గాంచిందని, విదేశీయులు సైతం యోగా చేయడం తప్పని సరి చేసుకున్నారని తెలిపారు. మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతునిగా ఉండాలంటే శారీరక శ్రమ అవసరమన్నారు. మానసిక స్థితిని అదుపులో ఉంచుకోడానికి, వత్తిడిని అదువులో ఉంచుకోడానికి, పరిపూర్ణ తతో, ఉల్లాసంగా ఉండటానికి యోగా మంచి సాధనంగా పని చేస్తుందని అన్నారు. నేటి రోజుల్లో ఆయుష్షు పెరిగింది కానీ అనేక వ్యాధులతో మనిషి బాధపడు తున్నాడని, మానసిక స్థితి తగ్గిపోతున్నదని, వ్యాధి నియంత్రణ శక్తికి క్రీడలు, వ్యాయామం, యోగా లాంటివి అలవాటు చేసుకోవాలన్నారు.అనంతరం యోగా గురువు మాధవాచారిని అదనపు కలెక్టర్ జిల్లాఅధికారులు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధి కారి డాక్టర్ మధుసూదన్, ఆయుష్ విభాగం డాక్టర్ తనూజా రాణి, డిపిఆర్వో శ్రీనివాస్, డిఆర్డీఓ నరేష్, ఉప వైద్యాధికారి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నా మెమోరియల్ హైస్కూల్లో ఘనంగా యోగా దినోత్సవం

**చౌటుప్పల్ జూన్ 21(నినాదం న్యూస్):** చౌటుప్పల్ మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అన్నా మెమోరియల్ పాఠశాలలో యోగ కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. యోగా దైనందిక జీవితంలో ఒక భాగం అని, ప్రతిరోజు యోగా చేయటం ద్వారా శారీరకదారు డతనే కాకుండా మానసిక ప్రశాంతత చేకూరు తుందని, తత్ఫలి తంగా మనిషి ఆరోగ్యకరంగా ఉంటాడని అదేవిధంగా ఎల్ల ప్పుడూ ఉత్సాహవంతులుగా ఉంటారని అది వ్యక్తి మానసిక అభివృద్ధికి సహకరిస్తుందని,ప్రతి ఒక్కరు కూడా ప్రతిరోజు యోగా సాధన చేయాలని ప్రిన్సిపల్ అన్నారు. యోగ



సాధనలో స్కూల్ విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని యోగ సాధన చేశారు.

## కిట్స్ వరంగల్ ప్లేఫీల్డ్స్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 21 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్ వరంగల్-కిట్స్‌డబ్ల్యు) వారు అధ్యాపకులు, విద్యార్థుల ప్రయోజనం కోసం వివిధ యోగా ఆసనాలు, యోగా ప్రాక్టీస్ సెషన్‌ను కిట్స్ వరంగల్ ప్లే ఫీల్డ్స్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ,కిట్స్ గవర్నింగ్ బాడీ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు, కిట్స్ యాజమాన్య సభ్యులు, కోశాధి కారి పి నారాయణ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే, కిట్స్ అడిషనల్ సెక్రటరీ వి సతీష్ కుమార్, కార్యనిర్వా హక డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, అధ్యాపక, విద్యా ర్థుల బృందంను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రిన్సిపాల్



ప్రొఫెసర్ కె అశోక రెడ్డి మాట్లాడుతూ యోగా వల్ల మానవ శరీరంలో శక్తి, సమతుల్యత, నూతనోత్తేజం పెరుగుతాయన్నారు. మానవ ఆరో గ్యాన్ని కాపాడేందుకు మన దైనందిన జీవితంలో సమతుల్యతను నెలకొల్పడమే యోగా. యోగా శ్వాస, ఆసనా లతో ముడిపడి ఉంటుందని, ఇది వెన్నునొప్పి ఉపశమనంలో సహాయ పడు తుంది. ఆర్థరైటిస్ లక్షణాలను తగ్గించగలదు, గుండె ఆరో గ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గించుకోవడం, చిరునవ్వుతో మీ శరీరాన్ని గౌరవించడం ద్వారా విద్యార్థులు శాం తిని పొందవచ్చును అని సగర్వంగా తెలిపారు.ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి యోగా ఉత్తమ మార్గం, ఇది వినూత్న నైపుణ్యాన్ని ప్రేరేపిస్తుంది.సంపూర్ణమైన జీవితానికి సమగ్ర విధా నం యోగా అని, అంతే కాకుండా యోగా ప్రపంచానికి భారత దేశం ఇచ్చిన గొప్ప ఆరోగ్య బహుమతి అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యాపకులు, వివిధ విభాగాల విభాగాధిపతులు, వివిధ విభాగాల డీన్‌లు, అధ్యాపకులు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ పిఆర్ఓ డాక్టర్ డి ప్రభాకరాచారి, సిబ్బంది, 120 విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగభ్యాసంతో సంపూర్ణ ఆరోగ్యం



**నూతనకల్ జూన్ 21నినాదం న్యూస్):** యోగభ్యాసంతో దీర్ఘకాలిక వ్యాధులు నయమై సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు యోగాసనాలు వేయించి యోగ ప్రాముఖ్యతను విశేషతను తెలియజేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయులు యాదగిరి గౌడ్, రాజేశ్వరి, యశ్వంత్, వీరన్న, మతిన్,వంశీ, నవ్య, రాజేశ్వరి, మౌనిక, సునీత, ప్రియాంక, అనూష ,అశ్విత్, హేమలత ,ప్రియాంక, మహేశ్వరి, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**మిర్యాలగూడ,జూన్ 21(నినాదం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా క్లబ్ మిర్యాలగూడ నందు ఘనంగా వేడుక నిర్వహించి యోగ ప్రదర్శన చేసి మిర్యాల గూడలో యోగా సాధకులు ఎక్కువ కావాలని అందరూ యోగవైపు ప్రయాణం చేసే విధంగా ఆరోగ్యం కాపాడుకొని నిరంతర యోగ సాధన చేసే విధంగా ప్రజలందరినీ మేలుకొల్పే విధంగా ప్రయత్నం చేస్తూ దాంట్లో భాగంగా ఊరేగింపు కూడా నిర్వహించారు .అట్టి ఊరేగింపు ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్ నుండి బయలుదేరి రాజీవ్ చౌక్ నుండి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ వరకు వెళ్లి తిరిగి రావడం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన గురుజి చీదళ్ల వెంకటేశ్వర్లు, కోల సైదులు ముదిరాజ్, కంచర్ల వెంకటేశ్వర్లు, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, పంతులు నాయక్, మజ్జిగపు అంజిరెడ్డి, పోలిశెట్టి నాగేశ్వరరావు, పైడిమర్రి సురేష్, చెక్క రాజేంద్రప్రసాద్, కంచర కుంట్ల దయాకర్ రెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి కటకం రామకృష్ణ,కొండూరు నరేందర్, వెంపటి హరే రామ్, డాక్టర్ నాగేశ్వరరావు,రమేష్ రెడ్డి,జైని శ్రవణ్ కుమార్, వెంకటయ్య, కర్నాటి ప్రసాదు, బంటు లింగయ్య ముదిరాజ్, గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, వీరవెల్లి శ్రీనివాస్ సుమారు 60 మంది పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం..

### బీజేపీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి

**కాటారం. జూన్ 21(నినాదం న్యూస్):** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూ రుతుందని బిజెపి కాటారం మండలం అధ్యక్షులు బండం మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగ దినోత్స వంను పురస్కరించుకొని కాటారం మండల కేంద్రంలోని గిరిజన బాలుర



పాఠశాల, కళాశాలలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులతో కలిసి యోగస నాలు చేశారు. బండం మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రతిరోజు యోగసనాలు వేయడం ద్వారా ధీర్ఘ కాలిక వ్యాధుల నుండి ఉపషమనం లభిస్తుందని అన్నారు. ప్రపంచ దేశాలకు భారతదేశం అందించిన గొప్ప వరం యోగా అని అన్నారు. కార్యక్రమంలో సునీల్, శ్రీశైలం, కొండ శ్రీరామ్, రాజేష్, గంట మహేష్, పాఠశాల, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీస్ ఎక్సైజ్ దాడులు





**కాటారం జూన్ 21 (నినాదం న్యూస్):** కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిండెంట్ లింగాచారి, కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య, సిబ్బందితో కలిసి కాటారం మండలంలోని కొత్తపల్లి తండాలో గుడుంబా స్థావరాల పై ఆకస్మిక తనిఖీలు చేసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 500లీటర్ల బెల్లం పానకంతో ఉన్న డ్రంబులు, గుడుంబా తయారు చేసే సామాగ్రిని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 10లీటర్ల గుడుంబా, 10కేజీల బెల్లం, 5కేజీల పటికెను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్ నంద్ లాల్ పవర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 21 (నినాదం న్యూస్) :** స్వయం సహాయక సంఘాల ఆర్థిక బలో పేతానికి అధిక ప్రాధాన్యత ఇవ్వా లని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్‌పవర్ అన్నారు.శుక్రవారం గ్రామీణ అభివృద్ధి , వ్యవసాయ, జిల్లా పంచాయతీ శాఖల ద్వారా



చేపట్టిన పనులు పథకాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మహిళాశక్తిలో ఉన్న అన్ని అంశాలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశిం చారు. జల శక్తి అభియాన్ ద్వారా జల వనరులను జియో ట్యాగ్ ద్వారా గుర్తించాలని తెలిపారు. రైతులు లైసెన్స్ పొందిన ఆధికృత డీలర్ల దగ్గర ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు కొనాలని వాటికి సంబంధించిన బిల్లులను భద్ర పరచుకోవాలని సూచించారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతి

**చౌటుప్పల్ జూన్ 21(నినాదం న్యూస్ )**తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని బార్ అసోసియే షన్ చౌటుప్పల్‌లో ఘనంగా నిర్వహించారు. వారు తెలంగాణ కొరకు వారి జీవితము మొత్తం




త్యాగం చేశారని కొనియాడారు.కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు తాడూరు పరమేష్, లేడీ రిప్రజెంటేటివ్ అల్లి స్వాతి కార్యవర్గ సభ్యులు జంపాల శ్రీశైలం న్యాయవాదులు బాల్య వెంకటాచలం, రాధా కిషన్ రావు, బిక్షమయ్య, జక్కర్తి శేఖర్, ఖయ్యూం పాషా, బడుగు శ్రీకాంత్ మేడి సత్యనారాయణ చామట్ల జంగయ్య, దేశ గాని శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 21 (నినాదం న్యూస్) :** సూర్యా పేట పట్టణంలోని శ్రీ వెంకటే శ్వర డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి ఆధ్వర్యంలో యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వెంకటేశులు



మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని తట్టుకోవడానికి యోగా ఎంతగానో తోడ్పడు తుం దని తెలిపారు. నిత్యం యోగా అభ్యాసనం చేసిన శారీరక రుగ్మతలు తొలగి మానసిక ప్రశాం తత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి కేర్ టేకర్ వి.శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మధుసూదన్ ,సృజన ,ఎన్ సి సి కాడెట్స్ ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# యోగాతోనే మానసిక ప్రశాంతత

## జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్ లోకనాథ్ రెడ్డి




**వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 21 (నినాదం న్యూస్)** యోగ అనేది నిత్య జీవితంలో ఒక భాగం కావాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా అయిష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ సనాతన కాలం నుండి భారత దేశంలో ప్రతిరోజూ మన భారతీయులు చేసే యోగా ఆసనాలు నేడు ప్రపంచ ప్రాచుర్యం పొంది ప్రపంచ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నిత్యం యోగా ద్వారా ఆరోగ్యంతో పాటు మనశ్శాంతి, చురుకుదనం పెరుగుతుందన్నారు. యోగా చేసే విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు వారు నిత్య జీవితం లో చేసే పనుల్లో చాలా చురుకుగా ఉంటారన్నారు. గర్భిణీలు యోగా చేయడం ద్వారా సుఖ ప్రసవాలు జరుగుతాయని డాక్టర్లు చెప్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ విద్యార్థులు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటూ జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. తద్వారా విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు అన్నారు. ఐ.ఐ.టి, ఎన్.ఐ.టి. పెద్ద పెద్ద యూనివర్సిటీల్లో చదవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని విద్యార్థులను సూచించారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక యుగంలో మానసిక ఒత్తిడి, ప్రతి ఒక్కరూ లేచినప్పటి నుండి ఉరుకులు పరుగులతో పనిచేస్తుంటారని తద్వారా ఆరోగ్యం త్వరగా కోల్పోయే ప్రమాదం ఉంటుం దన్నారు. అందు వలన ప్రతిరోజూ యోగాచేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలని సూచించారు. అనంతరం దాదాపు 40 నిమిషాల పాటు యోగాసనాలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ , యూత్ అండ్ స్పోర్ట్స్ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, నేషనల్ కోచ్ మరియు వనపర్తి డిస్ట్రిక్ట్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సుగుణ , ప్రెసిడెంట్ రాంరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి విద్యార్థులు పాల్గొని యోగా చేశారు.

## రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల

# ఆలస్యానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణం

### మాధవ్ నగర్ ఆర్‌ఓబి నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ ధర్మపురి అరవింద్



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల అలస్యం కావడం తోనే రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల నత్తనడకన కొనసాగుతున్నాయని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపూరి అరవింద్ అగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మాధవ నగర్ లో కొనసాగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఎంపీ ధర్మపురి అరవింద్ అధికారులతో కలిసి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనుల పై అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణ పనులు 90% పూర్తయ్యాయని త్వరలోనే నిర్మాణ పనులు పూర్తిచేసుకుని సంక్రాంతి పండగకు ప్రారంభానికి సిద్ధమవుతుందన్నారు. మాక్లూర్ మండలం అడివి మామిడిపల్లి ఆర్ ఓ బి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లించిందన్నారు. దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్ని మండిపడ్డారు. ఆర్ఓబి బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు ,కాంట్రాక్టర్ కు ఎంపీ ధర్మపురి అరవింద్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# 24 నుండి జూనియర్ డాక్టర్ల సమ్మె

- తమ డిమాండు పరిష్కరించేంత వరకు సమ్మెలో కొనసాగుతాం



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్) :** ఈ నెల 24 నుండి తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేపడుతున్నట్లు జూనియర్ డాక్టర్లు శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగమోహన్ కు సమ్మె నోటీసులు అందించారు. తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ జూన్ 18 న వైద్య విద్యా డైరెక్టర్ ( డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ) డాక్టర్ వాణీ ని కలిసి అధికారిక సమ్మె, నోటీసును సమర్పించిందం జరిగిందన్నారు. గత నెలలో తాత్కాలికంగా నిలిపివేసిన సమ్మెను తిరిగి కొనసాగించడానికి ఈ చర్య తీసుకున్నామన్నారు. గతంలో సమ్మె నోటీసుకు స్పందనగా కొన్ని ప్రతిపాదనలు రావడం జరిగినప్పటికీ, మా డిమాండ్లలో ఒక్కటీ పూర్తిగా నెరవేర్చలేదన్నారు. గత సమ్మె సమయంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఏ ప్రభుత్వ ఆర్డర్ జీవో జారీ చేయబడదని, ఫలితంగా ఎన్నికల కోడ్ కాలం ముగిసే వరకు మా సమ్మెను నిలిపివేయడం జరిగిందన్నారు. గత నోటీసు జారీ అయినప్పటి నుండి దాదాపు ఒక నెల గడిచింది, అయినప్పటికీ మా డిమాండ్లను తీర్చడానికి ఎటువంటి ప్రధానమైన పురోగతి జరగలేదని వాపోయారు. అధికారుల నుంచి అనుకూల చర్యలు లేకపోవడంతో తిరిగి సమ్మెను ప్రారంభించడానికి తప్పని పరిస్థితిని కలిగించిందన్నారు. మా అన్ని డిమాండ్లు పూర్తిగా నెరవేర్చబడేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. తక్షణమే స్పందించి, మా డిమాండ్లను పూర్తిగా నెరవేర్చడంలో సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈనెల 24 నుండి జూనియర్ డాక్టర్స్ అందరూ సమ్మె కి వెళ్ళడం జరుగుతుందన్నారు. సమ్మె నోటీసులు అందించిన వారిలో తెలంగాణ జూడా ఉపాధ్యక్షుడు డాక్టర్ సురేష్ నీరడి, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ తెలిపారు.

# అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు: కలెక్టర్ ఆదర్శ్ రవి




**వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 21 (నినాదం న్యూస్):** ప్రజలకు సేవలు అందించడంలో అలసత్వం వద్దని సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఐడిఒసిలోని సమావేశ మందిరంలో విద్యా,వైద్యం, విద్యుత్, ఇరిగేషన్ శాఖలపై సమీక్ష నిర్వహించారు. జూన్ 22 న రాష్ట్ర అబ్కారీ, పర్యాటకశాఖ మంత్రి వనపర్తి జిల్లా పర్యటన ఉంటుందని, ముఖ్యమైనశాఖలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక్కో శాఖ పరంగా సమీక్ష నిర్వహిస్తూ నిర్దేశించిన లక్ష్యాలు, పూర్తి చేసినవి, సమస్యల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సబ్ స్టేశన్ల స్థితిగతులు, కొత్త సబ్ స్టేషన్ల భూ కేటాయింపు ఇతర సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ తీగల లైన్ షిఫ్టింగ్, లోవొల్టేజ్ ఉన్న గ్రామాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ట్రెజరీ చెక్కులు ఇవ్వడం జరుగుతుందని, పని ప్రారంభించడంలో ఆలస్యం చేయొద్దని ఆదేశించారు. బడిలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని ఆదేశించారు. గత సంవత్సరం విద్యార్థుల సంఖ్య,బడిబాట సందర్భంగా ఈసంవత్సరం విద్యార్థుల నమోదు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు . విద్యార్థులందరికీ, పాఠ్య పుస్తకాలు , నోట్ పుస్తకాలు, ఏక రూప దుస్తులు అందించే ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. జనవరి నుండి మే, 2024 మాసం వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వచ్చిన ఔట్ పేషెంట్ల సంఖ్య, ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేసిన సంఖ్య, కారణాలతో కూడిన నివేదికను సిద్ధంచేసి అందజేయాల్సిందిగా వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్‌కు సంబంధించి రిజర్వాయర్లలో నీటి లభ్యత,కాలువల్లో పూడికతీత, భూసేకరణ తదితర అంశాలతో కూడిన నివేదికను అందజేయాల్సిందిగా ఆదేశించారు. విద్యా, వైద్యం, విద్యుత్తు, సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎఇ అంత్యక్రియల్లో పాల్గొన్న

# ఎన్పిడిసిఎల్ సీఎండి వరుణ్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్):** తెలంగాణ ఉత్తర మండల విధ్యుత్ పంపిణి సంస్థ సీఎండి వరుణ్ రెడ్డి విద్యుత్ ఎఇ అంత్యక్రియల్లో పాల్గొ న్నారు. బోదన్ ఆపరేషన్స్ ఎఇ రవిచంద్ర గురువారం జరిగిన రోడ్డు ప్రమాధంలో దుర్మరణం చెందిన విషయం విదితమే. శుక్రవారం బోదన్ పట్టణంలో వినాయక్‌నగర్‌లో జరిగిన ఎఇ రవిచంద్ర పార్థివ దేహనికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించారు. ఈ సంధర్బంగా అంత్యక్రియలలో పాల్గోని ఎఇ కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతి తెలిపారు. ఎఇ రవి చంద్ర కుటుంబానికి ఎన్పిడిసిఎల్ అన్ని రకాలుగా సహయ సహకారాలు అందిస్తున్న సీయండి వరుణ్ రెడ్డి హమీ ఇచ్చారు. ఎఇ రవిచంద్ర అంత్య క్రియల్లో ఎస్ఇ రవిందర్, డిఇ ముక్తార్, ఎడిఇలు, ఎఇలు, విధ్యుత్ ఉద్యోగులు పాల్గోన్నారు. నిజామాబాద్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మెన్ అలుక కిషన్ తన మిత్రుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం పట్ల వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# విద్యార్థులకు నోట్ బుక్‌లను పంపిణీ చేసిన సైఫ్




## ఘనంగా పుట్టిన రోజు వేడుకలు

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, జూన్ 21(నినాదం న్యూస్):** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు ఎండి సైఫ్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్‌లను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం కూడా చేశారు. ఈ సందర్భంగా యువ నాయకుడు మహమ్మద్ సైఫ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి పలువురికి తినిపించారు. రెండు ప్రభుత్వ పాఠశాలలు దయానంద విద్యా మందిర్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాషా, ఇంతియాజ్, రహమతుల్లా, జహంగీర్ బాబా, మున్ను, అష్రఫ్, మహమ్మద్ కలీం, సుమేర్, ఇనాయత్, ఇమ్రాన్, సోహెల్, అయాజ్, మహమ్మద్ తదితరులు ఉన్నారు.

# రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ధర్నా



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్) :** రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఓకి వినతి పత్రం అందజేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల ఎలాంటి సానుకూల చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదన్నారు. ముఖ్యంగా రైతులకు సరిపడా అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలు, రుణాలను అందించాలని, నకిలీ విత్తనాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు వేయాలో వాటి వివరాలు తెలిపి గ్రామ సభలు నిర్వహించాలి. రైతులను చైతన్యపరిచి, వారిని అటువైపు మళ్ళించడానికి అధికార యంత్రాంగం సమాయత్తం చేయాలన్నారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంటలకు మద్దతు ధరలు రైతులను ఆదుకొని వారికి మద్దతుగా ఉన్నట్టు లేదు దేశంలో 100 పైగా పంటలు పండిస్తే కేవలం కేంద్ర ప్రభుత్వం 14 రకాల, పంటలకు మాత్రమే ఎంఎస్పీ మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులుపుకుందని వేల్పూర్ భూమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి , రోజుకు వారికి 600 రూపాయలు కూలీగా ఇవ్వాలని. అడిగిన ప్రతివారికి జాబు కార్డు ఇవ్వాలన్నారు . అలాగే రైతాంగపు ఇతర సమస్యలను పరిష్కరించాలని మా అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎర్రన్న, బి. సాయిలు , తడకల కృష్ణ గౌడ్, సహయ కార్యదర్శులు ఎల్ . పర్వయ్య , బి .దేవ స్వామి , శ్రీనివాస్ రెడ్డి , జిల్లా నాయకులు %ఖ%.గోపాల్, గుండ్ల నాగేష్ , రాపాని గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ మెడికల్ కళాశాలకు

# రేడియోలజీ సీట్ల మంజూరు



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు రేడియోలాజి విభాగంలో ఐదు ఎండి. పీజీ సీట్లను గురువారం జాతీయ మెడికల్ కౌన్సిల్ మంజూరు చేసింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇందిరా, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ప్రతిమారాజ్‌లు రేడియాలజి విభాగం వైద్యులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డా. నాగమోహన్ మాట్లాడుతూ ప్రజలకు రేడియాలజి విభాగంలో మరింత సేవలు అందనున్నాయని అన్నారు. అన్ని విధాలుగా సహకరిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యులు జలగం తిరుపతిరావు, కళాశాల సీనియర్ అసిస్టెంట్ పెద్దోళ్ళ నాగరాజు పాల్గొన్నారు.

# సింగరేణి వ్యాప్తంగా ఏఐటియుసి నాయకుల ధర్నా



**రామగిరి జూన్ 21 నినాదం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేయడాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ సింగరేణి వ్యాప్తంగా అన్ని గనుల మీద జిఎం కార్యాలయాల ముందు శుక్రవారం ధర్నా నిర్వహించి జిఎం లకు మెమోరడం అందజేయడం జరిగింది.. సింగరేణిలో బొగ్గు బ్లాక్‌లను కనుగొనడానికి ఎక్స్ప్లోరేషన్కు వేలకోట్ల రూపాయలు సింగరేణి యాజమాన్యం ఖర్చు చేసి బొగ్గు గనులను కనుగొంటే కేంద్ర ప్రభుత్వము సింగరేణికి కటాయించకుండా వేలం వేయడాన్ని రద్దు చేయాలని, కార్మికుల భవిష్యత్తును కాలరాస్తుందని తక్షణమే బొగ్గు గనులను వేలం వేయడాన్ని విరమించుకోవాలని ఏఐటీ యూసీ పక్షన వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవీ రావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ సెక్రటరీ ఎమ్మార్సీ రెడ్డి, డిటి రావు, గంగాధర్, వెంకట్ స్వామి, సంపత్, కుమార్, నరేష్, కెవిఎన్ రెడ్డి, బి శ్రీనివాస్, నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జేసీఐ అలుమ్ని క్లబ్ ఆధ్వర్యంలో యోగా గురువులకు సన్మానం



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్):** ప్రపంచ యోగా దినోత్సవం లో భాగంగా జేసీఐ అలుమ్ని క్లబ్ జోన్ 12 ఆధ్వర్యం లో శుక్రవారం పతాంజలి యోగా సెంటర్ వినా యకనగర్‌లో యోగా గురువులు యోగారత్న ప్రభాకర్, కిషన్, బాల శేఖర్, బంటు సంతోష్, భూమా గౌడ్, గంగాధర్, తిరుమల్, పతాంజలి యోగ సెంటర్ వినాయక్ నగర్ నిర్వాహకులు ఏ, జలంధర్ గౌడ్ లను సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం లో జేసీఐ అలుమ్ని క్లబ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయానంద్, పురుషోత్తం రెడ్డి, జేసీఐ జోన్ ఆఫీసర్ నయన్, జేసీఐ ఇందూర్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్, సాధకులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్‌దాడి

### ఆరుగురుని పట్టుకున్న పోలీసులు.. మరో ఏడుగురు పరారీ



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 21( నినాదం):** ఎలిగేడు మండలం లాలపల్లి శివారులో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. టాస్క్ ఫోర్స్ ఎస్సై రవిప్రసాద్ నేతృత్వంలో పేకాట ఆడుతున్న ఆరుగురును పట్టుకున్నారు. వీరి నుంచి రూ.16,080 నగదు, 6 మొబైల్స్, 4 బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. మరో ఏడుగురు పారిపోయారు. పట్టుబడిన నిందితుల్లో నల్ల మహేష్ రెడ్డి నాగుల సాయికుమార్, అజీజ్, ఆఫిజ్, తిప్పిరెడ్డి రవీందర్ రెడ్డి, తప్పట్ల అజయ్ కుమార్ లు ఉన్నారని పోలీసులు తెలిపారు. దాడిలో హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, మహేందర్, కానిస్టేబుళ్లు శేఖర్, అఖిల్ మల్లేష్, సునీల్ పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమైన ప్రజా ఆస్తులను ప్రజలకే అంకితం చేస్తాం

## నాగర్ కర్నూల్ ఎంపీ డా. మల్లు రవి





**వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 21 (నినాదం న్యూస్) :** గత ప్రభుత్వం హయాంలో అన్యాక్రాంతమైనప్రజాఆస్తులను,భూములను ప్రజలకే అంకితం చేస్తామని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీగా గెలిచి తొలిసారి శుక్రవారం వనపర్తి నియోజకవర్గం కు విచ్చేసిన డాక్టర్ మల్లురవి కి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విజయోత్సవ సభ కు ముఖ్య అతిధిగా ఎంపీ డాక్టర్ మల్లు రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బి ఆర్ ఎస్ పార్టీలు ఎన్నికల్లో ప్రజలను ఎంత ప్రలోభపెట్టిన,తమపై నమ్మకముంచి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్ని కలో కూడా ఇదే విధంగా స్పష్టమైన మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచిం చారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజల అవసరాలకు అనుగుణం గా విద్యా, వైద్యం,సాగునీరు, ఉపాధి రంగాలను ప్రాధాన్యతనిస్తూ కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను తెచ్చి అభివృద్ధి చేస్తాన న్నారు. గత ప్రభుత్వం సామాన్య పౌరుల హక్కులను కాలరేసేలా ప్రజాస్వామ్యం పేరుతో ప్రజా ధనం, ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టిందని విమర్శించారు. బీఅర్ఎస్ పార్టీ మునిగిపోతున్న పడవ అనీ,ఆ పార్టీ సీనియర్ నాయకులు మాజీ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఎన్నికలో గెలిచిన 39 మంది ఎమ్మెల్యే లలో సుమారు 27 మంది ఎమ్మెల్యేలు ఇతర నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు సుముకంగా ఉన్నారన్నారు. రాజకీయ భవిష్యత్ లేకుండా బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవ్వడం కాయమన్నారు.

ప్రజాక్షేత్రంలో ప్రజాస్వా మ్యంకు వ్యతిరేకంగా ఎటువంటి సిద్ధాంతం లేని నియం త్రుత్వ పరిపాలను చోటుండదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్,మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ పుట్టపాక మహేష్,పాకనాటి కృష్ణ,పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్,బ్రహం,ఎంపీపీ కిచ్చా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,శంకర్ ప్రసాద్,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## 'ఫ్యూచర్ లైన్ కిడ్స్'లో యోగా దినోత్సవం



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్) :** యోగా సాధన ద్వారా మనిషి శక్తి మంతుడై మాన సిక ఉత్తేజం, ఏకాగ్రత పొందుతారని ఫ్యూచర్ లైన్ కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రియాంక అన్నారు. అంత ర్జాతీయ యోగా దినోత్సవం నిజామాబాద్ నగరంలోని ఫ్యూచర్ లైన్ కిడ్స్ స్కూల్ లో శుక్రవారం యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యోగా శారీరకంగా, మానసి కంగా సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సలువైన సాధనమని అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాల లో యోగా అభ్యాన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలు ప్రదర్శించారు. పాఠశాల ఉపాధ్యాయులు సమలత, గౌతమి, లత, సంధ్య ,జమున, కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల,జూన్ 21(నినాదం న్యూస్):** విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యాభ్యాసం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ధరూర్ క్యాంపులో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం , పురాణిపేటలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హన్మాజీ పేటలోని ప్రాథమిక పాఠశాల, జాబితా పూర్ లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, పర్కపల్లిలోని ఎం.పి.పి.ఎస్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాలలో



భాగంగా మంజూరైన పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ పనులలో భాగంగా విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారా లేదా అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తున్నారా లేదా అని విద్యార్థుల అటెండెన్స్ గురించి అడిగి తెలుసుకున్నారు.పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు, టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతున్నారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతున్నదని, డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డి ఈ ఓ జగన్ మోహన్ రెడ్డి, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్):** వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామంలో ఆత్మహత్య చేసుకుని మరణించిన సింగరవేణ తిరుపతి కుటుంబాన్ని పరామర్శించి వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి మల్లేష్. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన ముదిరాజ్ ముద్దుబిడ్డ తిరుపతి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి జిల్లా ఫిషరీస్ సంఘం నుండి రూ.10వేల ఆర్థికసహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందించామన్నారు.కార్యక్రమంలో మండల ఫిషర్మెన్ అధ్యక్షులు ఏలవేన సదయ్య కాంగ్రెస్ నాయకులు చింతల శ్యాంసుందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి తిరుమలేష్ సింగరవేన నరేష్శ్యామ్ ఈదునూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా యోగ దినోత్సవం

**పాల్గొన్న అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, అడిషనల్ డీసీపీ ఆర్డ్ రిజర్వు అనోక్ జయ్**



**కరీంనగర్, జూన్ 21(నినాదం న్యూస్ )** అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారంనాడు కరీంనగర్ పోలీసులు యోగ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 100 మంది పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యోగ చేయడం వలన కలిగే ప్రయో జనాలను సిబ్బందికి తెలిపారు. మానసి కంగా వుండే ఒత్తిళ్లను అధిగమించి, ఆరోగ్యంగా ఉండేం దుకు యోగాసనాలు ఎంతో దోహదపడతాయన్నారు. ముఖ్యం గా పోలీస్ ఉద్యోగం నిర్వహించాలంటే శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా చాలా అవసరమన్నారు. సిబ్బంది అందరూ యోగా ను ఈ ఒక్క రోజు మాత్రమే చేయడం కాకుండా ప్రతిరోజు దినచర్యలో భాగంగా చేర్చుకుని సాధన చేయాలని, అందువల్ల మానసి కంగా వుండే ఒత్తిళ్లను అధిగమించి, మానసిక ఆరోగ్యం సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలతోపాటు రిజర్వు ఇన్స్పెక్టర్లైన రజినీకాంత్, కుమారస్వామి , శ్రీధర్‌రెడ్డి, సురేష్‌లు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన గంగిశెట్టి అరుణ్ కుమార్, రాజు, సరస్వతి , కరీంనగర్ జిల్లా బాడీబిల్డింగ్ సెక్రెటరీ శ్రీపతి దామోదర్లతో ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌కి మహిళల ఘన స్వాగతం



**జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్):** కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా స్థానిక మహిళ నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. హుజురాబాద్ నుండి జమ్మికుంటకు బండి సంజయ్ చేరుకోగానే స్థానిక బిజెపి మహిళ నేతలు ఆయనకు మంగళహారతులతో స్వాగతం పలికారు. మహిళల అభిమానానికి బండి సంజయ్ సంతోషం వ్యక్తం చేశారు నాపై మీరు చూపిస్తున్న అభిమానానికి ధన్యవాదాలు తెలుపుతున్నానని మీ అభిమానం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని మీ ఆడబిడ్డల ఆశీర్వాదం నాపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు ఇటుకల స్వరూప గర్రెపల్లి నిరుపా రాణి స్థానిక మహిళ నేతలు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎన్‌టిఏ సంస్థను ప్రక్షాళన చేయాలి

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్**



**కరీంనగర్, జూన్ 21(నినాదం న్యూస్ ):** బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నీట్ నేట్ నిర్వహించడంలో విఫలం అయినటువంటి అవినీతి అసమర్థ ఎన్‌టిఎ సంస్థని ప్రక్షాళన చేయాలి అని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేశారు. భాగ్యనగర్‌లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ మాట్లాడుతూ,దేశంలో ప్రతిష్టాత్మక పరీక్షలైన నీట్ పరీక్షలలో నెలకొన్న అవకతవకలపై సిబిఐచే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి నెట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు గుర్తించడానికి సిబిఐ విచారణకు ఆదేశించటాన్ని బీసీ సంక్షేమ సంఘం స్వాగతిస్తుంది అన్నారు.నీట్ పరీక్షలు నిర్వహించడంలో విఫలం అయినటువంటి ఎన్‌టిఎ సంస్థని పూర్తి ప్రక్షాళన చేసి బాధ్యులైన టువంటి అధికారులను వెంటనే తొలగించి విద్యార్థులకున్యాయం చేయాలి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాడూరి కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే మానసిక ఒత్తిడి దూరం

**ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్, జూన్ 21(నినాదం న్యూస్ ):** ఒత్తిడిని దూరం చేస్తూ, మానసికానందాన్ని శారీరక దృఢత్వాన్నిచ్చే దివ్యౌషధమే యోగా అని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కరీంనగర్ లోని జ్యోతిబాపూలే గ్రౌండ్ యోగా డే కార్యక్రమం జరిగింది. మేయర్ ముఖ్య అతిథిగా హాజరై యోగాసనాలు వేశారు. అతిదిగా వచ్చిన మేయర్ యాదగిరి సునీల్ రావును యోగా గురువు శాలువాతో సత్కరించారు.యోగా డే సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలంటే ప్రతి రోజు యోగా చేయాలన్నారు. అందుకే ఆనాటి పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్య మని చెప్పారని గుర్తు చేశారు. ప్రస్తుత మానవుని జీవనశైలి లో యోగా అనేది చాలా ప్రాధాన్యం అన్నారు. యోగా కోట్లమంది దైనందిన కార్యక్రమం అయిందన్నారు. యోగాను నేర్పేందుకు ప్రస్తుతం చాలా సంస్థలు వెలిశాయని. ప్రతి రోజు యోగా చేసే వారి సంఖ్య క్రమంగా పెరిగిందన్నారు. ప్రస్తుతం మన భారతదేశంతో పాటు విదేశాల్లో కూడ యోగా చేసే వారు ఎక్కువయ్యారన్నారు. మనిషి ఆయుశ్శును పెంచేది యోగా ఒక్కటే అని అన్నారు. ప్రతిరోజు ఉదయం ఒక గంటపాటు యోగాకు సమయం కేటాయించాలని వివిధ యోగాసనాలు వేసి అనారోగ్య సమస్యలను దూరం చేస్కోవాలని పిలుపు నిచ్చారు.


## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

**జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్‌లలో యోగా నిర్వహణ**




**జగిత్యాల, జూన్ 21(నినాదం న్యూస్):** పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పి అశోక్‌కుమార్ ఆదేశాలమేరకు స్థానక విరుపక్షీగార్డన్‌లో,అన్నీ పోలీస్‌స్టేషన్‌లపరిధిలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్‌అధికారులు, సిబ్బంది.డిఎస్పీ మాట్లాడుతూ యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగఅని పేర్కొన్నారు. యోగా వల్ల దేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని, ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని, యోగ వల్ల జరిగే లాభాలు గురించి వివరించారు. పోలీసు శాఖ అనేది చురుకు దనానికి, శారీరక పటుత్వానికి పెట్టింది పేరు అని అన్నారు. యోగ వల్ల అనారోగ్య సమస్యల నుండి దూరంగా ఉ0డవచ్చుని, పోలీసులు ఆరోగ్యం, చురుకుద నంగా ఉండటమే కాకుండా మానసికంగా కూడా వత్తిడిని జయించి ఆరోగ్యంగా ఉండవచ్చు అని సూచించారు. కార్యక్ర మంలో డిఎస్పిలు రవీంద్ర కుమార్, రఘు చంధర్,రంగారెడ్డి, డిసిఆర్బి, ఎస్బి,సీసీఎస్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,నాగేశ్వరరావు, లక్ష్మీనారా యణ, మరియు సిఐలు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి,రవి, ఆర్ఐలు జనీమియ, రామకృష్ణ, వేణు ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి



**మంథని జూన్ 21 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలో పోచమ్మ వాడకు చెందిన బుద్దార్తి వర్షిత్ (20) అనే యువకుడు శుక్రవారం విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు ఎస్ ఐ వెంకట కృష్ణ తెలిపారు. తమ ఇంటిలో కరెంట్ సమస్య ఉండటంతో మెయిన్ వైరు లాగుతున్న సమయంలో అది కట్ కాగా.. అది గమనించని వర్షిత్ ఆ వైరును పట్టుకోవడంతో షాక్‌కు గురయ్యాడు. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించిన ట్లు వైద్యులు తెలిపారన్నారు. మృతుని తండ్రి నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రామగుండం సీపీని కలిసిన కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి,జూన్21( నినాదం):** రామగుండం కమిషనరేట్లో పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్కను అందజేశారు. మరోవైపు ఇండస్ట్రియల్ టూర్‌లో భాగంగా జిల్లాకు వచ్చిన ట్రైనీ ఐఏఎస్ లను పెద్దపల్లి, మంచిర్యాల కలెక్టర్లు కోయ శ్రీ హర్ష, కుమార్ దీపక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాహుల్ రామగుండంలోని ఇల్లందు అతిథి గృహంలో కలిశారు. రామగుండం ఎరువుల కర్మాగారం, ఎన్టిపిసి పరిశ్రమల సందర్శనకు వచ్చిన 2022-23 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులతో కలెక్టర్ పరిపాలన విభాగం, పరిశ్రమలు, ఎన్టిపిసి, ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట రామగుండం ఇంచార్జి తహసిల్దార్ ఎం. తిరుపతి, పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యంగా జీవించడానికి మార్గాన్ని సుగమం చేసుకోవాలి

- **సనాతన యోగా శాస్త్రానికి వన్నె తెచ్చిన అల్ఫోర్స్ హై స్కూల్ యోగా ఉత్సవ్**
- **అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, జూన్ 21(నినాదం న్యూస్ ):** సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించడానికి ఎంతో కృషి చేస్తున్నారని వివిధ రకాల ప్రక్రియలను అమలు చేస్తున్నారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్లో యన్.సి.సి సమన్వయంతో వేడుకగా అట్టహాసంగా ఏర్పాటు, చేసినటువంటి అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి ఎటువంటి ఆరోగ్య సమస్య లేకుండా జీవితాన్ని గడపాలనుకుంటారని దానికి ఎటువంటి అవరోధాలు లేకుండా చూసుకోవాలని సూచిస్తూ ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఆరోగ్య సమజానికై చేయూతనిచ్చి ముందంజలో ఉండాలని తెలిపారు. నేడు ప్రపంచంలో చాలా మంది రోగాల బారిన పడుతున్నారని దీనికి ప్రధాన కారణం వ్యాయమం యోగా చేయకపోవడమని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగాను సాధన చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.యోగా ద్వారా ప్రతి ఒక్కరు ఒత్తిడినుండి ఉపశమనం పొందడమే కాకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ద్వారా ఉద్యోగాన్ని కొన సాగిస్తూ చక్కగా జీవితాన్ని కొనసాగించవచ్చని అభిప్రాయ పడ్డారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి 2014లో చేసిన ప్రతిపాదనను 2015లో ఐక్య రాజ్యసమితి వారు ఎటువంటి సందేహం లేకుండా ఆమోదించి 21 జూన్ను అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించడం ద్వారా భారతదేశ సనాతన ధర్మాలకు ఎంతో కీర్తిని తెచ్చిపెట్టినట్లయిందని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులకు పలు ఆసనాల విశిష్టతను యోగా గురువు ద్వారా తెలియజేశారు. విద్యార్థులు ఆలపించినటువంటి "యోగా ఒక సాధన యోగా ఒక జీవితం యోగానే ఆరోగ్యానికి శ్రీరామరక్ష" గేయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యోగా ఉత్సవాలు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లోని వివిధ పాఠశాలల్లో కళాశాలల్లో వేడుకగా నిర్వహించడం జరిగినదని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, యన్ సి సి క్యాడెట్స్ పూజశ్రీ, సూర్యప్రకాష్, యోగా శిక్షకులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాను విశ్వవ్యాప్తం చేసిన ఘనత మోదీ దే..

- **యోగా దినోత్సవ వేడుకల్లో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డుసభ్యులు కళ్యాణ్ చంద్ర**



**కరీంనగర్, జూన్ 21(నినాదం న్యూస్):** యోగ శారీరక, మానసిక ప్రయోజనాలను కలిగిఉందని, యోగ అభ్యసనంలోశ్వాస, భంగిమలు, ధ్యానయోగం, మానసిక వ్యాయామాలు వంటి అనేక శారీరక పద్ధతులు ఉంటాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. యోగ అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గంగారం శుక్రవారం గంగాధర మండలంలోని గురుకుల పాఠశాలలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ యోగ జీవితంలో సమతుల్యతను తెస్తుందని, ఆధ్యాత్మికంగా ఎదగవచ్చుని, శరీరాన్నికొత్తగా పున ర్జీవింపచేస్తుందన్నారు. ఒత్తిడి ,ఆందోళన, నిరాశ భయం లాంటి అనేక ఇతర ఆరోగ్య రుగ్మతలను తగ్గించడంలో యోగా సహాయపడుతుందన్నారు. ముఖ్యంగా అంతర్జాతీయ యోగ దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ దినోత్సవాన్ని జరుపు కుంటున్నామన్నారు. ప్రపంచంలోని దాదాపు 193 దేశాలు నేడు యోగా దినోత్సవం జరుపుకుంటున్నాయని, యోగా ప్రాముఖ్యతను తెలియజేసి ప్రపంచ దేశాలు యోగా దినోత్సవాన్ని జరుపుకునేలా చేసిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి రెండ్ల శ్రీనివాస్ , ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాజశేఖర్, మాజీ ఉప సర్పంచ్ గాలిపెల్లి శ్రీనివాస్, అడే పు విష్ణు, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, యోగా శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే మానసిక ఉల్లాసం ప్రశాంతత

- **303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఏరియా -3 కో ఆర్డినేటర్ అన్నమేని సుధాకర్ రావు**



**కరీంనగర్, జూన్ 21 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం 303డిస్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఏరియా -3 కో ఆర్డినేటర్ అన్నమేని సుధాకర్ రావు, డిప్యూటీ గవర్నర్లు బుర్ర జగదీశ్వర్ గౌడ్ ,గొట్టి ముక్కుల రవీందర్,రమణారెడ్డి ఆధ్వర్యంలో .జీపీ గ్రౌండ్ రా%శీ%పూర్,.అంబేత్కర్ స్టేడియం,.ఆర్ట్స్ కాలేజీ,జడ్పీడే కేర్ సీనియర్ సిటి జన్స్ సెంట ర్లను సందర్శించి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసనములలో పాల్గొని యోగా ద్వారా ఆరోగ్యంమానసిక ఉల్లాస ప్రశాంతాతను కలిగిస్తున్నా యోగాగురువులు మర్రి రాజేందర్, మహర్షి కుమార్, సురేంద్రచారి, శ్రవన్ రెడ్డిని వారు చేసే సేవలను కొనియాడుతూ, గురువులను ఘనంగా శాలువతో సత్కరించినారు.యోగ వలన మంచి ఆరోగ్యం పొందూతారు.ప్రతిఒక్కరు యోగ చేయాలని వక్తలు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏంఎల్ఎ ఉచ్చిడి మోహన్ రెడ్డి, కిషన్‌రావు,చాడ రవీందర్ రెడ్డి, దాసరి అశోక్,సుమన్, సినియర్ సిటిజెన్స్ పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కలిసిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు



**కరీంనగర్, జూన్ 21(నినాదం న్యూస్ ):** కరీంనగర్ లో బీఆర్ఎస్ కు చెందిన నలుగురు కార్పొరేటర్లు ఈరోజు ఉదయం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిశారు. పూలమాల వేసి శాలువాతో సన్మానం చేశారు. జ్యోతినగర్, కోతిరాంపూర్, కిసాన్ నగర్, విద్యానగర్ కార్పొరేటర్లు గంధం మహేశ్, ఐలేందర్ యాదవ్, ఎడ్ల అశోక్, కచ్చు రవి తదితరులు బండి సంజయ్ ను కలిశారు. బండి సంజయ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్న ఆయా నేతలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేటర్ స్థాయి నుండి బండి సంజయ్ అంచెలంచలుగా ఎదిగి కేంద్ర మంత్రి కావడం ఆనందంగా ఉందన్నారు. రాంపూర్ లో కలుషిత వాతావరణం సృష్టిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలని బండి సంజయ్ ను కోరినట్లు కార్పొరేటర్ ఐలెందర్ యాదవ్ చెప్పగా, కిసాన్ నగర్ లో ఉన్న దేవాలయాలను సందర్శించాలని కోరినట్లు ఎడ్ల అశోక్ పేర్కొన్నారు.

## స్మార్ట్ సిటీ అభివృద్ధి నిధులు తెచ్చింది ముమ్మాటికీ వినోద్ కుమార్



**కరీంనగర్, జూన్ 21(నినాదం న్యూస్):** కరీంనగర్ స్మార్ట్ సిటీ మంజూరులో కానీ కరీంనగర్ అభివృద్ధికి నిధులు తేవడం కానీ గత ఎంపి, ఇప్పటి కేంద్ర మంత్రి బండి సంజయ్ పాత్ర లేదు.నగర మేయర్ సునీల్ రావు గత ఐదు సంవత్సరాలుగా మాట్లాడుతూ, స్మార్ట్ సిటీ తేవడంలో కానీ, కరీంనగర్ అభివృద్ధిలో కానీ బండి సంజయ్ పాత్ర లేదని మాట్లాడి ఇప్పుడు బండి సంజయ్ ద్వారానే స్మార్ట్ సిటీ నిధులు తెచ్చాడాని మేయర్ సునీల్ రావు అన్నడం వారి రాజకీయ దివాలకోరుతనికి నిదర్శనం. స్మార్ట్ సిటీ నిధులు బండి సంజయ్ ద్వారా వచ్చాయి అని మేయర్ సునీల్ రావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా పార్టీ మీడియా సెల్ మాజీ ఇంచార్జ్ గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. కరీంనగర్ నగరానికి స్మార్ట్ సిటీ సాధనలో కానీ, స్మార్ట్ సిటీ అభివృద్ధికి నిధులు తేవడం కానీ ముమ్మడికి బోయినపల్లి వినోద్ కుమార్ పాత్రే ఉంది. అవిషయం కరీంనగర్ జిల్లా ప్రజలందరికీ తెలుసు మేయర్ సునీల్ రావు చేసిన వ్యాఖ్యలను వెంటనే వారు పసంహరించుకుకోవాలి.వారికి బండి సంజయ్ కి తొత్తుగా మారాలని ఉంటే ముందుగా సునీల్ రావు మేయర్ పదవీకి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరాలి. అంతే కానీ ఇప్పుడు ఉన్న పార్టీకీ బిఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడవాలని చూస్తే తెలంగాణ ఉద్యమకారులు ఎవ్వరూ చూస్తూ ఉరుకోరు.బండి సంజయ్ గారు మీరు రెండవ సారి కరీంనగర్ ఎంపిగా గెలిచానారు కేంద్ర మంత్రి కూడ అయినారు కనీసం ఇప్పటికైనా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కోసం పని చెయ్యాలని కోరుతున్నామని బిఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి, జిల్లా పార్టీ మీడియా సెల్ ఇంచార్జ్ గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## ఘనంగా సబ్బని వెంకట్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్):** ప్రముఖ సామాజికవేత్త, హెచ్‌సీఎల్ సీనియర్ డైరెక్టర్ సబ్బని వెంకట్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆయన అనుచరులు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. హుజూరాబాద్ మండల పరిధిలోని సిర్సపల్లిలో వెంకట్ స్వగృహంలో ఆయన్ను హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక స్పృహ కలిగిన వెంకట్ నాయకుడిగా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. పార్టీలకతీతంగా నియోజకవర్గ పరిధిలోని ప్రజలు, నాయకులు వెంకట్ కు బర్త్ డే విషెస్ చెప్పారు. సమాజసేవలో తన వంతు పాత్ర పోషిస్తూ..పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న వెంకట్‌ను గ్రామస్తులు అభినందించారు.

# సీజనల్ భయం



ఏప్రిల్, మే నెలల్లో రాజ్యమేలిన మండే ఎండలకు తెరదించుతూ జూన్‌లో తొలకరి పలకరిస్తుంది. నిప్పుల కుంపటిని తలపించే వాతావరణం.. నెమ్మదిగా చల్లబడుతుంది. అయితే వాతావరణంలో తేమ పెరిగి గాలి చల్లబడిపోవడం, వర్షాలకు మడుగులు, కుంటలు, చెరువులు, మురుగు కాలువలు నీటితో నిండిపోవడం వల్ల దోమలు, ఈగలు సహా రోగ కారక క్రిములు వృద్ధి చెందుతాయి. వీటివల్ల జలుబు, దగ్గు, జ్వరం, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు చుట్టుముడతాయి. చిన్నపిల్లలకు ఈ సీజనల్ వ్యాధులు ప్రమాదకరంగా పరిణమిస్తాయి. ఈ నేపథ్యంలో సీజనల్ వ్యాధులు అంటే ఏమిటి? ఎలాంటి రోగాలు వస్తాయి? వాటికి కారణాలేమిటి? రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి? తదితర అంశాలను చర్చించుకుందాం.

వేసవి సెలవులలో పిల్లలు దాదాపు రెండు నెలలపాటు ఇంటికే పరిమితమవుతారు. ఈ సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లలు సమయానికి తినేలా చూస్తారు. మిగిలిన రోజుల కంటే కొంచెం ఎక్కువగా తినిపిస్తారు. దీంతో పిల్లలు ఎక్కువ విశ్రాంతికి అలవాటు పడతారు. ఈ క్రమంలో రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. అంతలోనే జూన్ వచ్చేస్తుంది. బడులు తెరుచుకుంటాయి. ఇండ్లకే పరిమితమైన పిల్లలు ఒక్కసారిగా బయటి వాతావరణంలోకి వచ్చేస్తారు. పొద్దున్నే నిద్రలేచి బడికి పరుగెత్తాలి. సాయంత్రం ఇంటికి రాగానే టీవీ, మొబైల్, హోంవర్క్, ట్యూషన్లు.. రాత్రయిపోతుంది. తినడం, పడుకోవడం మళ్లీ ఉదయమే లేచి బడికి పరుగెత్తడం.. ఇలా పిల్లల జీవనశైలి మారిపోతుంది. అదనంగా, వేసవిలో వేడిగా ఉన్న వాతావరణం వర్షాల కారణంగా ఒక్కసారిగా మారిపోతుంది. దీనికితోడు అలవాట్లలో వచ్చిన మార్పులతో పిల్లల ఆరోగ్యం కొంత గందరగోళంగా ఉంటుంది. దీంతో రోగ నిరోధక శక్తి కూడా కొంతమేరకు తగ్గిపోతుంది. జబ్బుల బారినపడే ఆస్కారమూ ఉంటుంది. సీజనల్ వ్యాధులకు గాలి, నీరు, దోమలే ప్రధాన కారణం. వర్షాల వల్ల కొత్తనీరు వస్తుంది. నాలాలు, కుంటల్లో దోమలు, ఈగల వృద్ధి జరుగుతుంది. ఫలితంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతాయి.

**గాలి ద్వారా...** సాధారణంగా 1-5 ఏండ్ల వయసు పిల్లల్లో ఎడినాయిడ్స్ కండరాలు, టాన్సిల్స్ ఉంటాయి. ఎడినాయిడ్స్ కండరాలు గొంతు పైభాగంలో, ముక్కుకు కొంచెం వెనక ఉంటాయి. దుమ్ము, ధూళి ఊపిరితిత్తుల్లోకి వెళ్లకుండా ఇవి ముక్కులోనే అడ్డుకుంటాయి. ఇక టాన్సిల్స్ గొంతులో నోటి వెనకభాగంలో ఉంటాయి. పిల్లలు పెరిగే కొద్దీ ఎడినాయిడ్స్, టాన్సిల్స్ కనుమరుగైపోతాయి. వేసవికాలంలో వాతావరణంలో తేమ 20-30 శాతం లేదా అంతకంటే తక్కువే ఉంటుంది. అయితే, వర్షాకాలం ప్రారంభంతో ఒక్కసారిగా 80 శాతానికి మించి పెరుగుతుంది. చలిగాలులు వీస్తుంటాయి. ఆ గాలి పీల్చడం వల్ల పిల్లల ముక్కులో ఉండే ఎడినాయిడ్స్ కండరాలు, గొంతులో ఉండే టాన్సిల్స్ ఉబ్బుతాయి. దీంతో జలుబు, దగ్గు వంటి సమస్యలు వచ్చి, ఊపిరితిత్తులపై ప్రభావం పడుతుంది. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ పెరిగితే అది న్యుమోనియాకు దారితీసే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై బడికి వెళ్లే పిల్లలు చల్లగాలిని పీల్చుకునే అవకాశాలు ఎక్కువ. బస్సులు, కార్లలో వెళ్లే పిల్లలకు.. కిటికీలు మూసి ఉంచడం వల్ల ముప్పు కొంచెం తక్కువే! బడికి వెళ్లిన తరువాత కూడా జాగ్రత్తగా ఉండాలి. చల్లటి గాలి ఉండటం కూడా పిల్లల్లో జలుబు, దగ్గు, జ్వరం, న్యుమోనియా వంటి సీజనల్ వ్యాధులు వచ్చే ఆస్కారం ఎక్కువ. పాఠశాలల్లో పిల్లలు తుమ్మినా, దగ్గినా జలుబు, దగ్గు, కరోనా వంటివి గాలి ద్వారా ఒకరినుంచి మరొకరికి సోకుతాయి. తరగతి గదుల్లో పిల్లలు దగ్గర దగ్గరగా కూర్చోవడం, కలిసి ఆడుకోవడం వల్ల అంటువ్యాధులు ప్రబలుతాయి. కాబట్టి, పిల్లలను కంటికిరెప్పలా కాపాడుకోవాలి. బడికి వెళ్లేముందు తగిన జాగ్రత్తలు చెప్పాలి. మాస్క్ లాంటివి తప్పకుండా ఇచ్చి పంపాలి.


**పగటి దోమలు- రాత్రి దోమలు...** దోమలను రెండు రకాలుగా విభజిస్తారు. ఒకటి, రాత్రిపూట కుట్టే దోమలు. రెండు, పగటి వేళ కుట్టేవి. అనాఫిలిస్, క్యూలెక్స్ దోమలు రాత్రిపూట కుడతాయి. వీటి వల్ల మలేరియా, ఫైలేరియా (బోదకాలు), మెదడువాపు వంటివి వస్తాయి. బోదకాలు కోస్తాంధ్ర ప్రాంతంలో ఎక్కువ. దేశ రాజధాని ఢిల్లీ, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్నిప్రాంతాల్లో 'ఈడిస్ ఈజిప్టై' దోమల ప్రభావం అధికం. ఇవి పగలు మాత్రమే కుడతాయి.



**జాగ్రత్తలే శ్రీరామరక్ష...** బయటికి వెళ్లే ప్రతిసారీ పిల్లలు కాటన్ మాస్క్ ధరించేలా జాగ్రత్త వహించాలి. దీనివల్ల కరోనాతోపాటు సీజనల్ వ్యాధుల నుంచి కూడా 80 శాతం మేర రక్షణ పొందవచ్చు. కాచి చల్లార్చిన నీటినే తాగించాలి. మినరల్ వాటర్‌పై నమ్మకం పెట్టుకోవద్దు. కాచి చల్లార్చిన నీరు ఇవ్వడం వల్ల నీటితో వచ్చే వ్యాధుల నుంచి 100 శాతం దూరంగా ఉంచవచ్చు. ఇక రాత్రిపూట పిల్లలకు లేత లేదా తెలుపు రంగు దుస్తులను వేయాలి. ఎందుకంటే, ముదురు రంగు దుస్తులు దోమలను ఎక్కువగా ఆకర్షిస్తాయి. లేత రంగు దుస్తులైతే దోమల నుంచి కొంతవరకు రక్షణ పొందవచ్చు. బడికి వెళ్లేటప్పుడు పిల్లలు మోకాలి వరకు సాక్స్ ధరించడం ఉత్తమం.

**టీకాలతోరక్షణ...**
సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందడానికి కొన్ని రకాల టీకాలు అందుబాటు లోఉన్నాయి. ప్రతి సంవత్సరం వర్షాకాలానికి ముందు పిల్లలకు ఇన్‌ఫ్లుయెంజా వ్యాక్సిన్ వేయించడం మంచిది. దీనివల్ల పలురకాల ఫ్లూ జ్వరాల నుంచి రక్షణ లభిస్తుంది. ఐదేండ్ల లోపు పిల్లలకు టైఫాయిడ్ వ్యాక్సిన్ వేయించాలి. పసరికల (జాండిస్) నుంచి రక్షణ పొందడా నికి హెపటైటిస్-ఎ టీకా ఇప్పించాలి. ఇలాంటి ముందుజాగ్రత్త చర్యల ద్వారా పిల్లలను వానకాలం వ్యాధుల బారినుంచి కాపాడుకోవచ్చు.

## చిన్ని గదవను ఇలా సాగనంపుదాం..!




శరీరంలో కొవ్వు పెరిగితే లావుగా కనిపిస్తారు. అదే సమయంలో ముఖం కూడా మారిపోతుంది. అప్పటివరకు ఉన్న ఆకర్షణ తగ్గిపోతుంది. చుబుకానికి జతగా మరో గదవ పుట్టుకొస్తుంది. దాంతో వృద్ధాప్య ఛాయలు ఎక్కువవుతాయి. శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించేందుకు వ్యాయామాలు చేస్తూ ఉంటాం. అయితే, లిప్ పుల్ అప్స్, ఫిష్ లిఫ్, నెక్ కర్ల్ అప్, ఎయిర్ బ్లోయింగ్ వంటి చిన్నచిన్న వ్యాయామాలు చేస్తూనే ఈ నియమాలు కూడా ఫాలో అయితే ముఖంపై కొవ్వు పెరిగి ఏర్పడిన డబుల్ చిన్ దూరమవుతుంది.

**నీరు ఎక్కువ తాగాలి...** తగినంత నీరు శరీరానికి అందితే జీవక్రియ వేగవంతమవుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ముఖంపై పేరుకుపోయిన కొవ్వును తగ్గించుకోవాలంటే రోజుకు 6 నుంచి 8 గ్లాసుల నీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.

**ఉప్పు తగ్గించాలి...** సలాడ్స్, పండ్లలో ఉప్పు వేసి తింటే ముఖంపై కొవ్వు పెరిగిపోతుంది. ఉప్పును తక్కువగా తీసుకోవాలి. ఉప్పులో ఉండే సోడియం కారణంగా శరీరంలో నీరు చేరుతుంది. దీనివల్ల శరీరం డిటాక్సిఫై అవ్వదు. దీంతో కొవ్వు పేరుకుపోతుంది.

**ఆల్కహాల్‌కు దూరంగా...** బరువు పెరగడంతోపాటు, ఆల్కహాల్ తీసుకోవడం వల్ల కూడా ముఖంపై కొవ్వు పెరుగుతుంది. ఆల్కహాల్ వల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. శరీరంలో తయారైన విషపూరితమైన పదార్థాలు బయటకు పోవడానికి అవకాశం ఉండదు. ఊబకాయంతో పాటు ఫేస్ ఫ్యాట్ పెరుగుదలకు కూడా ఆల్కహాల్ కారణమవుతుంది.



## ఘనంగా మాదాడి జన్మదిన వేడుకలు

హైదరాబాద్, (నినాదం న్యూస్) :
ప్రముఖ సామాజిక కార్యకర్త, సమాజ సేవకుడు, రియల్టర్ ఐన మాదాడి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు నేడు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేణు గౌడ్, సాయి రెడ్డి, సంజీవరెడ్డి, లక్ష్మణ్ తదితరులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, సమాజానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## త్రి భాషల్లో తొలి టాకీ చిత్రాల్లో నటించిన ఎల్.వి.ప్రసాద్

### జూన్ 22... ఎల్.వి. ప్రసాద్ వర్ధంతి


భారతీయ సినిమాకు నడకలు నేర్పిన సినీ పరిశ్రమ ప్రజ్ఞాశాలి, తెలుగు సినిమాకు క్లాసిక్ అనదగ్గ సినిమాలు అందించిన దర్శకుడు ఆయన. సినీ నిర్మాతగా, దర్శకుడుగా, నటుడుగా సినీ నిఘంటువులో తనకంటూ కొన్ని పేజిలు సృష్టించుకున్న ఉద్దండుడు. మొట్ట మొదటి హిందీ టాకీ చిత్రం 'ఆలం అరా'తో పాటు తమిళ 'కాళిదాస్',తెలుగులో 'భక్త ప్రహ్లద' వంటి మూడు భాషల్లో తెరకెక్కిన తొలి టాకీ సినిమాల్లో నటించిన ఘనత ఆయనకే సొంతం. దర్శకుడిగా 1949లో వచ్చిన 'మన దేశం' సినిమాతో ఎన్టీఆర్‌ను, ఆయనతో పాటు షావుకారు జానకి, సావిత్రి లాంటి గొప్ప నటులను వెండి తెరకు పరిచయం చేసిన ఘనత వహించిన గొప్ప వ్యక్తి ఆయన. ఇంతకీ ఆయన ఎవరో తెలుసా!? భారతీయ సినీ రంగానికి ఎనలేని సేవలందించి నందుకు గాను దాదాసాహేబ్ ఫాల్కే అవార్డును అందుకున్న ఎల్.వి.ప్రసాద్. ఎల్.వి.ప్రసాద్ గా ప్రసిద్ధి చెందిన అక్కినేని లక్ష్మీవరప్రసాద రావు తెలుగు సినీ నిర్మాత, దర్శకుడు, నటుడు. ఎల్.వి. ప్రసాద్ చలన చిత్రరంగానికి ఎనలేని సేవ చేశారు. హిందీ, తమిళ, తెలుగు భాషలలో తొలి టాకీ చిత్రాలయిన ఆలం ఆరా, కాళిదాస్, భక్త ప్రహ్లాద మూడింటి లోనూ ఆయన నటించారు. తెలుగు వారిలో ఆయన ఒక్కరే ఈ ఘనత సాధించారు. హిందీ, తమిళ, తెలుగు, కన్నడ వంటి పలు భారతీయ భాషలలో 50 చిత్రాల వరకు ఆయన దర్శకత్వం వహించటం గానీ, నిర్మించటం గానీ, నటించటం గానీ చేసారు. ఎల్.వి.ప్రసాద్ దర్శకత్వంలో పల్నాటి యుద్ధం, ద్రోహి,సంసారం, మిస్సమ్మ, అప్పు చేసి పప్పు కూడు తదితర ఆణి ముత్యాల లాంటి సినిమాలు అందించారు. ఆయన జనవరి 17,1908లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఏలూరు తాలూకా లోని సోమవరప్పాడు గ్రామంలో అక్కినేని శ్రీరాములు, బసవమ్మ దంపతుల రెండవ సంతానముగా జన్మించారు. రైతు కుటుంబంలో పుట్టిన ప్రసాద్ గారాబంగా పెరిగారు. చురుకైన వారే అయినా చదువులో ఎప్పుడూ శ్రద్ధ చూపలేదు. ఉరూరా తిరిగే నాటకాల కంపెనీలు, డాన్సు ట్రూపుల డప్పుల చప్పుల్లు ప్రసాద్‌ను ఆకర్షించేవి. పాత అరిగి పోయిన సినిమా రీళ్ళను ప్రదర్శించే గుడారపు ప్రదర్శన శాలల్లో ప్రసాద్ తరచూ వాటిని ఆసక్తిగా చూసేవారు. స్థానిక నాటకాల్లో తరచుగా చిన్న చిన్న వేషాలు వేసేవారు. అదే ఆసక్తి పెద్దయ్యాక కదిలే బొమ్మలు, నటనపై ఆసక్తిని పెంచి సినిమా రంగంలో ప్రవేశించ డానికి పునాదులు వేసింది. 1908 జనవరి 17న జన్మించిన ఎల్.వి.ప్రసాద్ వివాహం సౌందర్య మనోహరమ్మతో జరిగింది. ఒకరోజు ఆయన సినిమాల్లో నటించాలనే కోరికతో జేబులో 100రూ.లతో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి ముంబయికి వెళ్లిన ఆయనకు ఎంతో కష్టపడగా చివరికి "ఆలం అరా" చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. ఆ చిత్రందేశం లోనే తొలి టాకీ సినిమా. అందులో ఎల్.వి.ప్రసాద్ ఓ పాత్ర చేశారు. ఈ చిత్రంలో నటించి నందుకు గాను ఎల్.వి.ప్రసాద్‌కు నెలకు 30 రూపాయలను అంద జేశారు. ముంబై వీనస్ ఫిల్మ్ కంపెనీలో చిన్న చిన్న పనులు చేసే సహాయకుడుగా జీవితాన్ని ప్రారంభించిన ప్రసాద్, శబ్ద చిత్రం "స్టార్ ఆఫ్ ది ఈస్ట్"లో చిన్న పాత్ర పోషించారు. ఆ తర్వాత హెచ్.ఎం.రెడ్డి దర్శకత్వంలో రూపు దిద్దుకున్న తమిళ చిత్రం కాళిదాస, తెలుగు చిత్రం భక్త ప్రహ్లాదలో ఆయన నటించారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగిన ఎల్.వి.ప్రసాద్ 1950లో విడుదలైన విజయ పిక్చర్స్ వారి "షావుకారు" సినిమాకు "దర్శకత్వం" వహించి పేరు తెచ్చుకున్నారు. ఎన్టీ రామారావు, జానకి నటిచిన ఈ చిత్రం ఘన విజయం సాధించింది. ప్రసాద్ ప్రొడక్షన్‌ను నెలకొల్పిన ఎల్.వి.ప్రసాద్ హిందీలో మిలన్, ఖిలోనా, ససురాల్, ఏక్ దూజే కె లియే వంటి సూపర్ హిట్ చిత్రాలను నిర్మించి ఎంతో పాపులారిటీ సంపాదించారు. 1931లో ఆలం ఆరా - మొదటి హిందీ టాకీ సినిమా, 1931లో కాళిదాస్ - మొదటి తమిళ టాకీ సినిమా, 1931లో భక్తప్రహ్లాద - మొదటి తెలుగు టాకీ సినిమా, 1933 లో సీతా స్వయంవర్ (హిందీ), 1940లో బోండాం పెళ్ళి (తెలుగు), 1940లో చదువుకున్న భార్య, 1982లో రాజా పార్వాయి (తమిళం), చిత్రాలలో ఆయన నటించారు. మిస్సమ్మ (1955), గృహ ప్రవేశం (1947), పల్నాటి యుద్ధం (1947), ద్రోహి (1948), మన దేశం (1949), సంసారం (1950), షావుకారు (1950) చిత్రాలకు దర్శకత్వం వహించారు. జూన్ 22 1994లో ఈ లోకాన్ని వీడి వెళ్లినా, తన చిత్రాలతో ప్రేక్షకుల మదిలో కొలువై ఉన్నారు. ఎల్వీ ప్రసాద్ స్మారకార్థం భారత తపాలా శాఖ 2006 సెప్టెంబరు 5న ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేసింది. ఎల్. వి. ప్రసాద్ హైదరాబాద్ లో నేత్ర వైద్యశాల స్థాపన కొరకు కోటి రూపాయల ధనం, బంజారా హిల్స్ లో ఐదు ఎకరాల స్థలం దానం చేశారు. ఆయన చేసిన త్యాగానికి గుర్తుగా ఆయన పేరును ఆ సంస్థ పేరు ముందు ఉంచారు.తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా ఎంతో మంది ప్రజలు ఇక్కడకు వచ్చి చికిత్స చేయించు కుంటారు. 34 ఏళ్ల క్రితం 1987లో చిన్న సంస్థగా మొదలై హైదరాబాదులో స్థాపించబడిన లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర నేత్ర వైద్యశాల. సమాజంలోని అన్ని వర్గాలకు సమానమైన, సమర్థవంతమైన కంటి సంరక్షణ సంస్థ లక్ష్యం కాగా...అంతర్జాతీయ ఖ్యాతిని సొంతం చేసుకుంది ఈ కంటి ఆసుపత్రి.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# నినాదం మార్కెట్

## గూగుల్ ప్లే స్టోర్ తో సై అంటే సై..

### ఇక కొత్త స్మార్ట్ ఫోన్‌లో 'ఇండస్ స్మార్ట్ స్టోర్'..!




మీరు కొత్త స్మార్ట్ ఫోన్ కొనుగోలు చేస్తున్నారా.. అయితే, అందులో గూగుల్ ప్లే స్టోర్ బదులు దేశీయంగా అభివృద్ధి చేసిన యాప్ స్టోర్.. 'ఇండస్ యాప్ స్టోర్ ప్రీ ఇన్‌స్టల్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థలను తమ స్మార్ట్ ఫోన్లలో 'ఇండస్ యాప్ స్టోర్ ప్రీ-ఇన్‌స్టల్ చేసుకోవాలని ప్రముఖ డిజిటల్ పేమెంట్స్ సంస్థ ఫోన్‌పే సంప్రదింపులు జరుపుతోంది. ఈ ఏడాది చివరికల్లా 150 మిలియన్ల యూజర్లను చేర్చుకోవాలని ఇండస్ యాప్ స్టోర్ లక్ష్యంగా పెట్టుకుందని సంస్థ కో-ఫౌండర్ ఆకాశ్ డోంగ్రే తెలిపారు. నొకియా, లావా సంస్థలతో పార్టనర్‌షిప్ ఒప్పందాలు చేసుకోగా, పలు ప్రధాన స్మార్ట్ ఫోన్ సంస్థలతో ఇండస్ యాప్ స్టోర్ యాజమాన్యం సంప్రదింపులు సానుకూల దశలో ఉన్నాయన్నారు. ఇప్పటికే గూగుల్, యాప్ డెవలపర్ల మధ్య బిల్లింగ్ పాలసీలు, కమిషన్ల విషయంలో విభేదాలు పెరుగుతున్నాయి. ఇదిలా ఉంటే, ఈ ఏడాది ప్రారంభంలోనే గూగుల్ ప్లే స్టోర్‌కు ఆల్టర్నేటివ్‌గా సొంతంగా ఆండ్రాయిడ్ మొబైల్ యాప్ స్టోర్ 'ఇండస్ యాప్ స్టోర్' ప్రారంభించింది. ఇండస్ యాప్ స్టోర్'లో బ్లింకిట్, మేక్ మై ట్రిప్, పేటీఎంతోపాటు డ్రీమ్ 11, నాజారా టెక్నాలజీస్, ఏ23, ఎంపీఎల్, జంగిల్ రమ్మీ, తాజ్ రమ్మీ, రమ్మీ పాషన్, రమ్మీ కల్చర్, రమ్మీ టైం, కార్డ్ బాజీ వంటి ప్రముఖ గేమింగ్ కంపెనీ యాప్స్ .. ఇండస్ యాప్ స్టోర్'లో ఆన్ బోర్డ్ యాప్స్ గా ఉన్నాయి. మరోవైపు దేశంలోని ద్వితీయ శ్రేణి నగరాల్లో రెండు మిలియన్ల మంది యూజర్లు ఇండస్ యాప్ స్టోర్ డౌన్ లోడ్ చేసుకున్నారు. దీని యూజర్ బేస్'లో 45 శాతం వీరే. ఇండస్ యాప్ స్టోర్'లో 2.50 లక్షలకు పైగా యాప్స్ ఉన్నాయని ఆకాశ్ డోంగ్రే చెప్పారు. తొలి ఏడాది లిస్టింగ్ ఫీజు, ప్లాట్ ఫామ్ ఫీజు మాఫీ చేశారు. ఇన్ యాప్ ట్రాన్సాక్షన్లను తొలగించారు. 12 భారత్ భాషలకు యాప్ స్టోర్ మద్దతుగా నిలుస్తుంది. ఫోన్‌పే సాయంతో సుస్థిర చెల్లింపు వ్యాపార విధానాన్ని రూపొందిస్తామని ఆకాశ్ డోంగ్రే చెప్పారు. ప్రారంభించిన మూడు రోజుల్లోనే యాప్ స్టోర్ లక్ష డౌన్ లోడ్లను దాటేసింది.


# నష్టాల్లోకి సూచీలు..

## లాభాల స్వీకరణకు మదుపర్లు మొగ్గు..!



దేశీయ స్టాక్ మార్కెట్లలో ఆరు రోజుల వరుస లాభాలకు శుక్రవారం బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చిత పరిస్థితుల్లో ఆయిల్ అండ్ గ్యాస్, క్యాపిటల్ గూడ్స్, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో బేరిష్ ధోరణి కనిపించింది. ఇటీవల విదేశీ పెట్టుబడుల రాకతో ఇండెక్స్ మేజర్లు భారతీ ఎయిర్ టెల్, ఇన్ఫోసిస్, టీసీఎస్ స్టాక్స్ నష్టాలను పరిమితం చేశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 269.03 పాయింట్ల నష్టంతో 77,209.90 పాయింట్ల నష్టంతో ముగిసింది. మరోవైపు నిఫ్టీ కూడా ఇంట్రాడే ట్రేడింగ్‌లో రికార్డు స్థాయి గరిష్టం 23,667.10 పాయింట్లకు దూసుకెళ్లింది. కానీ అద్యంతం అదే దూకుడును కొనసాగించలేకపోయింది. చివరకు ట్రేడింగ్ ముగిసే సమయానికి 65.90 పాయింట్ల పతనంతో ఎన్ఎస్ఈ నిఫ్టీ 23,501.10 పాయింట్ల వద్ద స్థిర పడింది. వారం రోజుల ట్రేడింగ్ లో బీఎస్ఈ సెన్సెక్స్ 217.13 పాయింట్లు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 25.5 పాయింట్లు లాభ పడ్డాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్‌లో అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్ అండ్ టీ, టాటా మోటార్స్, నెస్లే, టాటా స్టీల్, హిందూస్థాన్ యూనీ లివర్, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాక్స్ భారీగా నష్టపోయాయి. మరోవైపు భారతీ ఎయిర్ టెల్, ఇన్ఫోసిస్, జేఎస్ డబ్ల్యూ స్టీల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, విప్రో, ఎన్టీపీసీ భారీగా లబ్ధి పొందాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ 0.26 శాతం నష్టపోగా, స్మాల్ క్యాప్ 0.06 శాతం పుంజుకున్నాయి. సెక్టోరల్ ఇండెక్సుల్లో ఆయిల్ అండ్ గ్యాస్ 1.28 శాతం, ఎఫ్ఎంసీజీ 1.08, క్యాపిటల్ గూడ్స్ 0.71, కమోడిటీస్ 0.92, రియాల్టీ 0.75, ఆటో 0.71 శాతం నష్టపోయాయి. మరోవైపు ఐటీ, టెలికం, మెటల్, పవర్, టెక్నాలజీ, సర్వీసెస్ సెక్టార్లు లాభ పడ్డాయి.

## లేటెస్ట్ ఏఐ మోడల్ లాంచ్ చేసిన ఓపెన్‌ఏఐ ప్రత్యర్థి




2022 నవంబర్‌లో ఇంటరాక్టివ్ ఏఐ టూల్ చాట్‌జీపీటీని ఓపెన్‌ఏఐ లాంచ్ చేసిన అనంతరం ఈ ఏఐ చాట్‌బాట్‌పై టెక్ ప్రపంచంలో హాట్ డిబేట్ సాగింది. చాట్‌జీపీటీకి యూజర్ల నుంచి విశేష ఆదరణ లభించడంతో టెక్ దిగ్గజాలు సొంత ఏఐ టూల్స్‌ను డెవలప్ చేయడంపై దృష్టి సారించాయి. ఓపెన్‌ఏఐ మాజీ ఉద్యోగులు నెలకొల్పిన కంపెనీ ఆంత్రోపిక్ తాజాగా క్లాడ్ 3.5 సొనెట్ పేరిట తన నూతన ఏఐ మోడల్‌ను లాంచ్ చేసింది. క్లాడ్ 3.5 సొనెట్ ఇప్పటివరకూ తన అత్యంత సామర్థ్యంతో కూడిన మోడల్ అని ఆంత్రోపిక్ చెబుతోంది. క్లాడ్ 3.5 సొనెట్ టెక్స్ట్, ఇమేజ్‌లు, అనలైజ్ చేయడంతో పాటు వివిధ ఏఐ బెంచ్‌మార్క్‌లపై మెరుగైన సామర్థ్యంతో టెక్ట్స్‌ను జనరేట్ చేస్తుందని కంపెనీ తెలిపింది. పనితీరులో ముఖ్యంగా కోడింగ్, గణితం, విజన్, రీడింగ్ కాంప్రెహెన్షన్ విషయాల్లో లేటెస్ట్ మోడల్ క్లాడ్ 3 సొనెట్, క్లాడ్ 3 ఒపస్‌లను అధిగమిస్తుందని వెల్లడించింది. ఓపెన్‌ఏఐ జీపీటీ-4o సహా ప్రముఖ మోడల్స్‌ను మించి క్లాడ్ 3.5 సొనెట్ సామర్థ్యం ఉంటుందని ఆంత్రోపిక్ చేపట్టిన నిర్ధిష్ట పరీక్షల్లో వెల్లడైంది. క్లాడ్ 3 ఒపస్ కంటే రెండింతల వేగంతో లేటెస్ట్ మోడల్ పనిచేస్తుందని కంపెనీ తెలిపింది. కస్టమర్ సర్వీస్ చాట్‌బాట్స్ వంటి ప్రాంప్ట్ రెస్పాన్స్‌లకు సంబంధించిన యాప్స్‌కు ఈ మోడల్ ఉపకరిస్తుందని పేర్కొంది.

# ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి

- **కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాప్రతినిధి (నినాదం న్యూస్) :** రానున్న వర్షాకాలంలో వచ్చే ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు అధికారులు అందరు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, అదనపు ఎస్పి ప్రభాకర్ రావు లతో కలిసి జిల్లా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో భారీ వర్షాలు పడి,వరద పరిస్థితులు ఏర్పడే సందర్భాలలో గత అనుభవాల దృష్ట్యా అధికారులు సమన్వయంతో పని చేసి అప్రమత్తంగా ఉంటూ ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా లోని వాగులు, నదులు ప్రవహించే సమయంలో అకస్మాత్తుగా వరదలకు గురయ్యే గ్రామాలను గుర్తించి ఆ గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ప్రజల సౌకర్యార్థం వెంటనే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రహదారులు, వంతెనలు, కల్వర్టులు తెగిపోకుండా వెంటనే పనులు పూర్తి చేయాలని, ఆసిఫాబాద్ మండలంలోని గుండి వాగు, కాగజ్ నగర్ మండలంలోని అందవెల్లి వంతెనల స్థితిగతులను పరిశీలించి తగు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వంతెనలు, రహదారుల పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, అందువెల్లి వంతెన పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లు, బోట్లను అందుబాటులో ఉంచాలని, వరద ప్రభావిత ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా వేలాడే విద్యుత్ తీగలు, వంగిన, విరిగిన విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను తొలగించాలని, విద్యుత్ తీగలపై చెట్లు కూలినట్లయితే సంబంధిత అధికారుల సమన్వయంతో వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ పైపులైన్లలో ఏమైనా లీకేజీలు ఉన్నట్లయితే వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టారని, ప్రజలకు సురక్షితమైన తాగునీటి అందించాలని తెలిపారు. మరదల సమయంలో జిల్లా లోని సంబంధిత అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ పితామహుడు

## ప్రొఫెసర్ జయశంకర్

- జయశంకర్ ఆశయాలతో ముందుకు వెళ్తాం
- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని జూన్ 21 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుదిశ్వాస వరకు పోరాటం చేసిన ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ అని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కొనియాడారు.శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ సారధ్యంలో మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని ఆయన అన్నారు. పోరాట యోధుడే నాయకుడైతే పరిపాలన ఎలా ఉంటదో పదేళ్లు చూపించారని ఆయన గుర్తు చేశారు. ఆనాడు ఫ్లోరైడ్ వాటర్‌తో బొక్కలు వంగిపోయినోళ్లు, బోర్లు వేసి బొర్లపడ్డ రైతులను చూసి చలించిన మాజీ సీఎం కేసీఆర్ పదేళ్లలో ఆ బాధలు లేకుండా చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు, లక్ష్యాలతో పరిపాలన అందించారని అన్నారు. రోజు ఎదో ఒక దుష్ప్రచారం చేస్తూ కాలం వెల్లదీస్తున్నారే కానీ ప్రజా సమస్యలు, అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదన్నారు. జయశంకర్ ఉద్యమాలు, ఆశయాలను చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్లు తెరువాలన్నారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు మహనీయుల గురించి చెప్పే వాళ్లు కరువయ్యారని, మంథని నియోజకవర్గంలో మహనీయులను కనబడకుండా చేశారన్నారు. మహనీయులను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్తామని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగా అనేది ఒక ఆరోగ్య సంజీవని

- బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యారాణి
- ముఖ్య అతిథిగా పాల్గొన్న కందుల సంధ్యారాణి



**గోదావరిఖని జూన్ 21 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గోధావరిఖని ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్య సంఘం వారి ఆద్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలని 200 మందితో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్యఅతిధులుగ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ మానవ జీవితంలో యోగా అనేది ఆరోగ్య సంజీవని అని అన్నారు. ఆరోగ్యం అనేది ఒక శరీరానికే సంబందించినది కాదని నిజమైన ఆరోగ్యానికి మూలాలు మనసులో ఉంటాయన్నారు. మనసు నిర్మలంగా,నిశ్చలంగా ఉన్నచోట వ్యాదులకి ఆస్కారం తక్కువగా ఉంటుందన్నారు.మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే మనం సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్టేనని అన్నారు.మనస్సుని స్పర్శించి ,శరీరాన్ని మనసుని బ్యాలెన్స్ చేసే శక్తి ఒక్క యోగా బ్యాసానికి మాత్రమే ఉంటుందన్నారు.శరీరాన్ని మనస్సునిగాడిలో పెట్టి రెండింటిని సమతుల్యంలోకి తెచ్చేదే యోగా అని అన్నారు. యోగాకి ఉన్న సమగ్రత సంపూర్ణత్వం మరే ఇతర వ్యాయామాలకి ఉండదని అన్నారు.ప్రతీ రోజు కొద్దిసేపు యోగా చేస్తే ఆస్పత్రులకి పరుగులు తీయాల్సిన అవసరం ఉండదన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





**కాగజ్‌నగర్ జూన్ 21 (నినాదం న్యూస్):** కొమరంభీం జిల్లా కాగజ్‌నగర్ బాల భారతి ఎస్పీయం క్రీడా మైదానంలో పతాంజలి యోగ సేవా సమితి ఆధ్వర్యంలోప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం యోగా శిబిరం నిర్వహించారు. యోగా ప్రస్తుతం ప్రపంచానికి దిక్సూచిగా మరిందని ప్రతి ఒక్కరిని యోగా వైపుమళ్లించాడానికి దోహదం పడుతుందని మన దిన చర్యలో యోగా ఒక భాగం అని నిత్యం సాధన చేయడం వలన మంచి ప్రయోజనాలు పోందుతున్నారని ఆర్యోగానికి యోగా అవసరం అని యోగా నిర్వహకులు అన్నారు. కార్యక్రమంలో యోగ సేవా సమితి ప్రతినిధులు చంద్రశేఖర్ జవాన్, జినాగేశ్వరరావు, అనిల్ కుమార్ , యోగా గురువులు నిర్మలముదాని, శంకర్ మండల్ తది తరులు యోగ ఆసనాలా ఆవశ్యకతను వివరించారు.

## యోగా ద్వారా ఒత్తిడిని జయించ వచ్చు

యోగ గురువులు రాజేష్, చంద్రమౌళి





**సుల్తానాబాద్,జూన్ 21 (నినాదం న్యూస్):**ఒత్తిడిని జయించడానికి యోగా అవసరమని యోగ గురువులు రాజేష్, చంద్రమౌళి స్పష్టం చేశారు.10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా వేడుకలను ఘనంగా నిర్వహించారు.వారు మాట్లాడుతూ నేటి కాలంలో ప్రతిఒక్కరూ ఉరు కుల పరుగుల జీవితం గడుపుతూ నిత్యం ఏదో ఒక పనిఒత్తిడికి గురవుతూ మానసిక, శారీరక రుగ్మతల బారినపడుతున్నారన్నారు.ప్రతి రోజు యోగా, ప్రాణాయామం చేయడం వల్ల ఒత్తి డిని జయించి శారీరకంగా మానసికంగా ధృఢంగా తయారవుతారని తెలిపారు. పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్పవరం యోగా ఆసనాలు అని, చిన్నా, పెద్దా అనే వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరు రోజు వారి దైనందిన జీవితంలో గంటపాటు క్రమం తప్పక యోగా కోసం కేటాయిస్తే ప్రాణాంతక వ్యాధుల బారి నుంచి బయటపడతా మని అన్నారు. మనిషి సంపూర్ణ ఆరోగ్య వంతునిగా ఉండాలంటే శారీరక శ్రమ అవసరమన్నారు. మానసిక స్థితిని అదుపులో ఉంచుకోడానికి, వత్తిడిని అదుపులో ఉంచుకోడానికి,పరి పూర్ణతతో,ఉల్లాసంగా ఉండటానికి యోగా మంచి సాధనంగా పనిచేస్తుందని అన్నారు. నేడు మనిషి అనేక వ్యాధులతో బాధ పడుతూ మా నసికంగా కృంగి పోతున్నాం న్నారు. వ్యాధిని యంత్రణకు క్రీడలు, వ్యాయామం,యోగాలాం టివి అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, చొప్పరి సుమన్,కొమురవెల్లి భాస్కర్, సాదుల సుగుణా కర్, మల్లేశం, కొలిపాక రవి,కామనివెంకటేశం,నిట్టూరి శ్రీనివాస్,రామ్ చందర్,రామకృష్ణ,పల్ల శ్రీనివాస్,స్వామి, ఎల్లయ్య,ప్రవీణ్,ఉల్లంగుల శ్రీనివాస్,న్యాతరి శ్రీనివాస్, శ్రీకాంత్‌తోపాటు వాకర్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు శారీరక, మానసిక దృఢత్వానికి యోగ చేయాలి

- **జిల్లా విద్యశాఖ అధికారి అశోక్**



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 21 (నినాదంన్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున జరిగినటువంటి అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల్లో జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి క్రమం తప్పకుండా యోగ చేయాలని, యోగా చేయడం ద్వారా మానసిక ఒత్తిడి దూరం అవుతుందని, మానవ శరీరం లోని గ్రం ధులు ఉత్తేజితం కావడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, అదేవిధంగా మానవ శరీరానికి ,మెదడుకు సమన్వయం ఏర్పడుతుందని, విద్యార్థులు మతిమరుపు నుంచి కూడా దూరమ వుతారని, మలబద్ధకం, అజీర్ణము, షుగరు వంటి వ్యాధులనుంచి బయటపడవచ్చునని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ప్రతిరోజు సూర్య నమస్కారాలు చేయడం ద్వారా వృద్ధాప్యంలో వచ్చే మోకా ళ్ళ నొప్పులు, వెన్ను సమస్యలు వంటివి దూరమవు తాయని, శరీరంలో రక్తప్రసరణ వ్యవస్థ మెరుగుప డుతుందని, ఎముకలు బలంగా తయారవుతాయని కాబట్టి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రతిరోజు క్రమం తప్పకుండా లేదా కనీసం వారానికి 2 రోజు లైనా యోగా చేయాలని తద్వారా అనేకరకాల వ్యాధుల నుంచి బయటపడవచ్చునన్నారు. ప్రతిరోజుయోగా చేయడం ద్వారా విద్యా ర్థులు పరీక్షల భయం లేకుండా అత్యుత్తమ ఫలితాలు సాధించ వచ్చు అని విద్యార్థులకు సూచించారు.స్వయంగా జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ ,క్వాలిటీ కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్ సూర్య నమస్కారాలు చేస్తూ విద్యార్థులను ప్రేరేపించడం జరి గింది. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సుభాష్, యోగా టీచర్ అన్నపూర్ణ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 28న జడ్పీ సర్వసభ్య సమావేశం

**జడ్పీ సిఈఓ. కె.నరేందర్**

**పెద్దపల్లి ప్రతినిది, జూన్ 21( నినాదం):** ఈనెల 28న శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించ నున్నట్లు జెడ్పీ సీఈవో కె.నరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం ఎన్టీపీసీ మిలీనియం హాల్లో ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి గౌరవ సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు. అన్ని శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో రావాలని కోరారు.

## ఇసుక అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

తహసిల్దార్ కార్యాలయాలు తనిఖీ చేసిన కలెక్టర్ శ్రీ హర్ష





**పెద్దపల్లి ప్రతినిధి ,జూన్21(నినాదం):** ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శుక్రవారం ఆయన రామగుండం, పాలకుర్తి, అంతర్గాం మండల తహసిల్దార్ కార్యాలయాలను కలెక్టర్ శ్రీ హర్ష శుక్రవారం తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.ప్రతి మండలంలో అధికంగా సమస్యలు ఉన్న గ్రామాల వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి అనుసరించాల్సిన వ్యూహాలపై పలు సూచనలు చేశారు. మండలాల పరిధిలో ఎక్కడా అక్రమంగా ఇసుక, మట్టి తరలింపు జరగకుండా తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**పాఠశాలలు తనిఖీ..**

పాలకుర్తి మండలం బసంత్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ 4వ,5వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.గణితానికి సంబంధించి విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. పిల్లలు సరైన సమాధానాలు చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య 150పెరిగేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు డెంటల్ సమస్యలు అధికంగా ఉన్నాయని తెలుసుకున్న కలెక్టర్ శ్రీ హర్ష అవసరమైన వైద్య సహాయం సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాలలో ఉన్న వంటగదిని కలెక్టర్ పరిశీలించి పిల్లలకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో బోర్ సమస్యను పరిష్కరించాలని అధి.కారులకు సూచించారు. కలెక్టర్ వెంట మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు గాయత్రీ దేవి తదితరులు న్నారు.

## నాగండ్లకి గురు బ్రహ్మ అవార్డు...



**గోదావరిఖని జూన్ 21 (నినాదం న్యూస్):** కృష్ణవేణి వికాస్ జూనియర్ కళా శాల వ్యవస్థాపకులు డాక్టర్ రవి కుమార్ నాగండ్లకి అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురు బ్రహ్మ అవార్డుతో నేషనల్ యూత్ ప్రాజెక్ట్ తెలంగాణ యూనిట్ ఘనంగా సన్మానించారు. కేవలం విద్య అంటే వ్యాపారం కాదు.. ఒక సామాజిక బాధ్యత అని తలంచి రామగుండం పారిశ్రామిక ప్రాంతం చుట్టుపక్కల ఎంతోమంది పేదవిద్యార్థులకు చేయూతనిచ్చి విద్యలో ప్రోత్సహించి వారిని మునుముందుకు పోయే విధంగా తీర్చిదిద్దుతున్నందుకుగాను ఈఅవార్డును ఇవ్వటం జరిగిందని ఎన్‌వైపి రాష్ట్ర అధ్యక్షులు కె.యాదవరాజు తెలిపినారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నాగండ్ల జమున, ప్రిన్సిపల్ వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపల్.తిరుపతిరెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో నిత్యం ఆరోగ్యం: న్యాయమూర్తి ముఖేష్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 21 (నినాదం న్యూస్):** యోగా అంటే శ్వాస మీద ధ్యాస అని,యోగాతో మనల్ని మనం అదుపులో ఉంచుకోవడమేగాక నిత్యం ఆరోగ్యవంతంగా ఉంటామని బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ముఖేష్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర హైకోర్టు,జిల్లా న్యాయస్థానాల ఆదేశాల మేరకు శుక్రవారం బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యోగా మాస్టర్ రాజు బార్ అసోసియేషన్ సభ్యులను పలు ఆసనాలు చేయించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతు యోగా మనసునే కాకుండా శరీరాన్ని కూడా ఆరోగ్యంగా ఉంచుతుందని అన్నారు.ప్రతి ఒక్కరు ప్రతిరోజు కనీసం రోజు ఉదయాన్నే 30నిమిషాల సమయాన్ని యోగ కోసం కేటాయించినట్లయితే నిత్యం ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేన్ అధ్యక్షులు చిప్ప మనోహర్,లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు చేను రవికుమార్,న్యాయవాదులు గోపి కిషన్ సింగ్,శివ కుమార్,సబ్బని సాయికుమార్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ప్రొఫెసర్ జయశంకర్



**మంథని టౌన్ జూన్ 21 (నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ప్రొఫెసర్ జయ శంకర్ అని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మంథని విజయ్ కుమార్ అధ్యక్షులు జాడి జంపయ్యల ఆధ్వర్యంలోమంథనిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో ప్రొఫెసర్ జయశంకర్ పాత్రను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నూనె రాజేశం, పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మంథని డివిజన్ అధ్యక్షుడు మిర్యాల రాంరెడ్డి, గోగుల రాజిరెడ్డి, వేల్పుల గట్టయ్య, ముస్కె ఈశ్వరమ్మ, అక్కపాక లక్ష్మి, కందుల సదాశివ్, మంథని సంపత్, కాసిపేట సాంబయ్య, ఓడుపుల బక్కయ్య, దూడపాక సంపత్, రోడ్డ లింగయ్యలు పాల్గొన్నారు.

## పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్



**కొముురంభీమ్ ఆసిఫా బాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** కొముురంభీమ్ ఆసిఫా బాద్ జిల్లా,రెబ్బెన మం డలం గోలేటి గ్రామపం చాయతీ పరిధిలోని సోనాపూర్ రెవెన్యూ గ్రామంలో గత 40 సంవత్సరాలనుండి ఎస్టి.ఎస్సి.బిసిలు ప్రభుత్వ భూమి. పోడు వ్యవసాయం చేసి దానిపై వచ్చిన పంటతో కుటుంబ పోషణకు జీవనోపాధికి 40 కుటుంబాలు సాగు చేస్తు న్నారనీ ఆ భూమి వాస్తవానికి ప్రభుత్వ అసైన్డ్ భూమి అని దానిని రెవెన్యూ అధికారులు ఫారెస్ట్ కు అప్పగించినట్లు ఉందని అన్నారు. కేవలం ఎస్సీ బీసీలకు అటవీశాఖ అధికారులు ఎప్పుడు లేని విధంగా ఈరోజు రైతులందరికీ నోటీలు నోటీసులు ఇచ్చి సాగు చేయొద్దని చెప్పడం విడ్డూరంగా ఉందని రైతులను అన్యాయం చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్అన్నారు.సింగరేణి బొగ్గు గనుల కోసం స్వాధీన పరచడానికి అడ్డు లేకుండా రైతులను బెది రించి భూములను స్వాధీనపర్చుకోవడానికి భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. అన్నారు. అటవీశాఖ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ. బీసీలకు పోడు భూమి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందని అన్నారు.వెంటనే ప్రభుత్వం,రైతులందరికీ పట్టాలు ఇచ్చి హమిని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. అటవీశాఖ, రెవెన్యూ శాఖా అధికారులు రైతులకు న్యాయం చేసే విదంగా ఉండాలని ప్రతి రైతుకు ఒక్కొక్కరికి 5 ఎకరాలు పట్టా ఇస్తూ శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతా మని హెచ్చరించారుఈ కార్యక్రమం లో నోటీసులు అందుకున్న రైతులు,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి. రైతులు అరిగల మధుకర్ గౌడ్. పడాల శ్రీనివాస్. కాసర్ల సరస్వతి. జిట్ట వేణి మహేష్. జటంగుల సాయి తదితర రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జాతీయ అవార్డుకు లక్ష్మన్ దాస్ ఎంపిక



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 21 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త,స్వేరోస్ రాష్ట్ర నాయకులు,సింగరేణి కార్మికుడు బన్న లక్ష్మన్ దాస్ కు బహుజన సాహిత్య అకా డమీ వారి అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు.అంబెడ్కర్ జాతీయ అవార్డుకు ఎంపి కైన బన్న లక్ష్మన్‌దాస్‌కు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు,అకాడమీ ఫౌండర్ డాక్టర్ నల్లా రాధ కృష్ణ హైదరాబాద్ లో పత్రాలు అందజేశారు.జూన్ 25న హైదరా బాద్‌లో 7వ జాతీయ సదస్సులో అవార్డు ప్రదానం చేయనున్నట్లు వారు తెలిపారు.విద్యా వ్యాప్తికి,ఈచ్ వన్ టీచ్ టెన్ కార్యక్రమం, హరితహారం, పర్యావరణ పరిరక్షణ,సామాజిక అంశాలపై కృషి చేసినందుకుగాను ఆయనకు ఈ అవార్డును ఇవ్వనున్నట్లు తెలిపారు. అవార్డు పొందిన ఆయనను మాజీ మంత్రి,బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్,చెన్నూర్ శాసన సభ్యులు గడ్డం వివేక్‌లు అభినందనలు తెలిపారు.బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, ఎఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీత రామయ్య,ఐ ఎన్‌టియుసి క్రమశిక్షణ సంఘం చైర్మన్ కాంపెల్లి సమ్మయ్య,దాగం మల్లేష్,దేవి భూమయ్య,సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంశెట్టి నరేందర్, వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్ తదితరులు అభినందించారు.

## ఆకస్మికంగా ఇనుగుర్తిలో పత్తి, ఎరువుల దుకాణాల తనిఖీ

### సుమారు 16 లక్షల విలువ గల విత్తనాలు సీజ్ - వ్యవసాయ అధికారి వెంకన్న

**కేసముద్రము, జూన్ 21, (నినాదం న్యూస్):** శుక్రవారం రోజు విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ అడిషనల్ ఎస్పీ వరంగల్ యూనిట్ ఏ. బాలకోటి ఆదేశాల మేరకు మహబూబాద్ జిల్లా ఇనుగుర్తి మండలములోని ఇనుగుర్తి గ్రామంలో లక్ష్మీ నర సింహ ఎరువులు పురుగు మందులు విత్తనాల దుకాణాలను వరంగల్ నుంచి వచ్చిన విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, మండల వ్యవ సాయ అధికారి కేసముద్రం గారు తనిఖీలు నిర్వహించగా లైసెన్సు ఉన్నటువంటి విత్తన దుకాణంలో కాకుండా అనుమతి లేని గోధుమ లు నిల్వ ఉంచిన వరి మరియు పత్తి విత్తనాలను విత్తన చట్టం ప్రకారం సీజ్ చేయడం జరిగింది. కంపెనీకి సంబంధించినటువంటి ప్రిన్సిపల్ సర్టిఫికేట్ , ఇన్వైసులు ఉన్నప్పటికీ, విత్తన గోదాం ను విత్తనా లైసెన్స్‌లో పొందుపరచుకోకపోవడం వలన అటు వంటి వరి మరియు పత్తి విత్తన సంచులను సీజ్ చేసి 6ఏ కేసు నమోదు చేసి ఉన్నత అధికారులకు పంపించడం జరిగింది అని ఏఓ వెంకన్న తెలిపారు. సీజ్ చేసిన వరి సుమారు 14.14 క్విం టాలు వాటి విలువ సుమారు 1,35,950 రూపా యలు గాను అదేవిధంగా, పత్తి విత్తనాలు 23 పాకెట్లు అనగా 0.10 క్వింటాలు వాటి విలువ సుమారు 19 872, సీలు చేసిన మొత్తం వరి , పత్తి విత్తనాల విలువ సుమారు రూపాయలు 155822 ఉంటుందని మండల వ్యవసాయ గారికి వెంకన్న తెలిపారు ఈ కార్యక్రమంలో విజి లెన్స్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు మండల వ్యవసాయ అధికారి కేసముద్రం పాల్గొనడం జరిగింది.



## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**హైదరాబాద్, జూన్ 21 (నినాదం న్యూస్) :** 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) జోనల్ శిక్షణా కేంద్ర ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించింది. ఈ ఏడాది "స్వయం , సమాజం కోసం యోగా" అనే థీమ్‌తో ఈ వేడుకలు జరిగాయి. మానసిక మరియు శారీరక శ్రేయస్సును పెంపొందిం చుకోవడమే ఈ ఉత్సవాల ఉద్దేశ్యంగా ఎల్ఐసీ రీజనల్ మేనేజర్ జి.బి.వి. రామయ్య అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం అవగాహన పెంపొందించడం, సమ్మిళితతను ప్రోత్సహించడం, శ్రేయస్సును పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం, యోగా గురువు కరుణాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో అనుసరించే విధంగా సరళమైన యోగా క్రమాన్ని ప్రదర్శించారు. అన్ని వయసుల లోని ఉద్యోగులు, పాఠశాలలకు వెళ్ళే పిల్లలు సుల భంగా వీటిని అనుసరించవచ్చని వివరించారు. ఈ యోగా శిబిరంలో ఎల్ఐసి అధికారులు, ఉద్యోగులు, చుట్టుపక్కల ప్రాంతాల నివాసితులు పాల్గొన్నారు. కె. థామస్, రాజీబ్ బిస్వాస్, జి. మధుసుధన్, ప్రమోద్ కుమార్ సాహు మరియు ఆర్. శరవణన్ వంటి సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది కాకుండా, ఇందిరా పార్కులో భారతీయ యోగ సంస్థాన్ నిర్వ హించిన యోగా శిబిరానికి ఎల్ఐసి స్పాన్సర్ చేసింది. దేశవ్యాప్తంగా శాఖలు కలిగిన ఈ సంస్థ గత 31 ఏళ్లుగా ఇందిరా పార్క్‌లో ఉదయం 5.30 నుండి 6.30 వరకు ఉచిత యోగా తరగ తులను నిర్వహిస్తోంది. ప్రస్తుతం, సురేష్ అగ్ని హోత్రి, రమేష్, కృష్ణ బాబు ఈ తరగతులను నిర్వహిస్తున్నారు. వీటిలో చుట్టుపక్కల ప్రాంతాల నివాసితులు పాల్గొంటారు. ఇందిరా పార్కులో జరిగిన ఈ వేడుకల్లో పోలీస్ సూపరిం టెండెంట్ (రిటైర్డ్) నరసింహాచారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.




## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్



**ఖమ్మం, జూన్ 21, (నినాదం న్యూస్):** యోగ కొందరిది కాదని.. ఇది అందరిదని జిల్లా కలె క్టర్ ముజ మ్మిల్ ఖాన్ అన్నారు. యోగ ఒక కులం, మతం, వర్గం, భాషకు సంబంధించింది కాదని ఎన్నో ఏళ్ల నుంచి తరతరాలుగా వస్తుం దని పెద్దలు ఇచ్చిన ఆస్తిగా యోగాను కలెక్టర్ అభివర్ణించారు. 10వ అంత ర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, శుక్రవారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం లో జిల్లా ఆయు ష్, యువజన క్రీడల శాఖలు సంయుక్త ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం యోగ సాధకు లను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. మనమందరం ఆరోగ్యంగా ఉండాలంటే శారీరకమైన శ్రమ ఒక్కటే సరిపోదని, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఆందోళనలు మానసిక ఒత్తిడి తగ్గించు కోవడానికి యోగా ఆసనములు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఏ సమస్యకైనా పరిష్క రించే ధైర్యం యోగ మాత్రమే అన్నారు. వివిధ రకాల వ్యాయామాలతో మానసిక దృఢత్వాన్ని పొందుతామని తద్వారా పూర్తి ఆరోగ్యంగా జీవిస్తామన్నారు. సమయం కుదరడం లేదని అంటుంటారని పరిస్థి తిని బట్టి ఒకటి, రెండు నిమిషాలు కూడా యోగ చేయవచ్చన్నారు. ఒత్తిడిని జయించి మానసిక ప్రశాం తత పొంది శరీర దృఢత్వం రావాలంటే యోగ తప్పనిసరి అన్నారు. 2024 సంవత్సరానికి అంత ర్జాతీయ యోగా దినోత్సవమును యోగ ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ గా చెప్పడం జరిగింది కాబట్టి ప్రతి ఒక్కరు ఈరోజు నుండి తప్పకుండా ఎంతో కొంత సమయం యోగా కోసం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి సునీల్ రెడ్డి, లక్ష్మి నారాయణ, డా. రాంచందర్ రావు, డాక్టర్ రవికుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే

## కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీకి రంగం సిద్ధం
- ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీకి కేబినెట్ ఆమోదం
- సీఎం నిర్ణయంతో ప్రతిపక్షాల గుండెల్లో మొదలైన అలజడి
- హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్

**జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్):** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీకి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ ఆమోదం తెలిపిందని రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందేనని పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు అందించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని ఆయన అన్నారు. ముఖ్యంగా రైతులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రుణమాఫీకి సంబంధించి కేబినెట్ ఆమోదం తెలిపిందని త్వరలోనే రైతులకు శుభవార్త ముఖ్యమంత్రి అందించ నున్నారని ప్రణవ్ తెలిపారు. శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రుణ మాఫీపై సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారని 2023 డిసెంబర్ 9 కి ముందు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని మంత్రివర్గం తీర్మానించడం సంతోషకరమైన విషయమని అయన అన్నారు. రైతు రుణ మాఫీ కొరకు సుమారు 40,000 కోట్లు అవసరమవు తాయని అంచనా వేస్తున్నారని ఆయన తెలిపారు. వీటితోపాటు గతంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కూడా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. రైతు కంట నీరు పెట్టకుండా వారి వ్యవసాయానికి కావలసిన రుణాలను మళ్ళీ బ్యాంకులో నుండి తీసుకొని తమ పంటలను సంతోషంగా రైతులు వేసుకోవచ్చు అని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ విషయంలో ఎంత మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి హుజరాబాద్ నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నానని ప్రణవ్ అన్నారు.



## నిత్యం యోగా ద్వారా మన జీవనశైలిని మార్చుకోవచ్చు

### సెరినిటీ పాఠశాల ప్రధాన కార్యదర్శి నోముల వసంత




**కాప్రా, జూన్ 21 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాగారం సెరినిటి పాఠశాలలో యోగ సాధనను విద్యార్థులకు నిర్వహించారు. ప్రతి సంవత్సరం యోగా దినోత్సవం నిర్వహించడంలో భాగంగా ఒక నిర్దిష్టమైన థీమ్ ని తీసుకుంటారు. ఈ సంవత్సరంలో అంత ర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ అన్న థీమ్ ను తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన కార్యదర్శి నోముల వసంత మాట్లాడుతూ యోగను మనం ప్రతి రోజూ చేసినయెడల ఆధ్యాత్మిక, శారీరకంగా, మానసిక ఆరోగ్యాన్ని మెరుపు పరచడంలో ఒక అద్భుతమైన సాధనమని, నిత్యం యోగ సాధన ద్వారా మన జీవనశైలిని మార్చుకోవచ్చని అన్నారు. మన సమాజ శ్రేయస్సు కోసం అన్న థీమ్ తో ప్రతి ఒక్కరు యోగ సాధన చేయా ల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## డాన్-3లో రణ్‌వీర్‌తో జతకట్టిన కియారా



గతేడాది 'సత్యప్రేమ్ కీ కథా' సినిమాతోనే సరిపెట్టుకున్న బాలీవుడ్ కథానాయిక కియారా అద్వాణీ.. ఈ ఏడాది ఆ లోటును తీర్చడానికి వరుస సినిమాలతో రావడానికి ముస్తాబవుతోంది. త్వరలో 'గేమ్ ఛేంజర్'తో ప్రేక్షకులను పలకరించనున్న ఈ భామ.. రణ్‌వీర్ సింగ్‌తో 'డాన్ 3' కోసం జతకట్టిన సంగతి తెలిసిందే. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఫర్హాన్ అక్తర్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను వచ్చే ఏడాదిలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు దర్శకుడు. పరిశ్రమకు పరిచయ మవుతున్న ఈ నయా డాన్ పాత్రను మునుపెన్నడూ చూడని విధంగా తీర్చిదిద్దుతున్నా రట. మొదటి షెడ్యూల్‌లో భాగంగా ఈ సినిమాకే కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం 'సింగమ్ అగైన్' చిత్రీకరణలో బిజీగా ఉన్నారు రణ్‌వీర్‌సింగ్.

## శృతికి చిర్రెత్తించిన నెటిజన్ ప్రశ్న

ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నపై నటి శ్రుతి హాసన్ అసహనం వ్యక్తం చేశారు. 'మాలా ఉండేందుకు ప్రయత్నిం చకండి' అంటూ సదరు వ్యక్తికి సూచించారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే శ్రుతి తన సినిమాల విశేషాలతోపాటు అప్పుడప్పుడు అభిమానులు, నెటిజన్లతో ముచ్చటిస్తుంటారనే సంగతి తెలిసిందే. 'సౌత్ ఇండియన్ యాసలో ఏదైనా చెప్పండి' అంటూ సదరు నెటిజన్ కోరగా ఆమె స్పందించారు.ఓకే.. ఇలాంటి వివక్షలే వద్దు. మీరు మమ్మల్ని చూసి ఇడ్లీ, సాంబార్ అని అనడం సరైంది కాదు. మీరు మమ్మల్ని అనుకరిం చలేరు. మాలాగా ఉండేందుకు ప్రయత్నించొద్దని అన్నారు. బాలీవుడ్ నటులు.. దక్షిణాది నటులను చిన్న చూపు చూస్తుంటారని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ఆమె ఇలా సమాధానం ఇచ్చారేమోనని పలువురు అభిమా నులు అభిప్రాయం వ్యక్తంచేశారు. పలు సినీ వెబ్‌సైట్స్ సైతం ఈ కోణంలోనే కథనాలు రాశాయి. కొన్ని నెలల క్రితం జరిగిన ఓ పెళ్లి వేడుకలో బాలీవుడ్ హీరో ఒకరు.. దక్షిణాది హీరోను చులకనగా చూడడమే శ్రుతి అసహనానికి కారణమై ఉండొచ్చని పేర్కొన్నాయి. ఇటీవల తన రిలేషన్ స్టేటస్ గురించి తెలిపిన సంగతి తెలిసిందే. 'మీరు సింగిలా.. రిలేషన్‌లో ఉన్నారా?' అని సోషల్ మీడియా వేదికగా ఒకరు ప్రశ్నిం చగా తనకు ఆ తరహా ప్రశ్నలు నచ్చవంటూనే సింగిలే అని క్లారిటీ ఇచ్చారు. రిలేషన్ కోసం ఎదురు చూస్తున్నానన్నారు. సినిమాల విషయానికొస్తే.. 'డకాయిట్', 'చెన్నై స్టోరీ'ల్లో నటిస్తున్నారు. 'సలార్' సీక్వెల్ 'సలార్ 2' లోనూ సందడి చేయనున్నారు.



## నినాదం సినిమా



## కల్కి ప్రమోషన్స్ జోరు

### తాజాగా కైరా పాత్ర విడుదల

'కల్కి 2898 ఏడీ' విడుదల సమయం సమీపిస్తుండడంతో చిత్ర బృందం ప్రచారాన్ని వేగవంతం చేసింది. ఓవైపు వేడుకలు నిర్వహిస్తూ మరోవైపు.. సినిమాలో కీలక పాత్రలు పోషించిన వారి లుక్స్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటోంది. ఈ క్రమంలోనే 'ది లక్కీ రెబల్' అంటూ కైరా క్యారెక్టర్ ప్లే చేసిన నటిని గురువారం సాయంత్రం ప్రత్యేకంగా పరిచయం చేసింది. దీంతో, ఆమె గురించి తెలుసుకునేందుకు చాలామంది నెట్టింట తెగ వెతికేస్తున్నారు. ఈ మలయాళ నటి 'కల్కి'లోని ఓ పాత్రకు ఎంపికైనట్టు చాలా తక్కువమందికి తెలుసు. తాజా పోస్టర్‌తో ఆమె పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమె.. అన్నా బెన్. కొచ్చికి చెందిన బెన్ అక్కడే 'ఫ్యాషన్ అండ్ అపెరల్ డిజైనింగ్'లో పట్టా పొందారు. తన తండ్రి స్క్రీన్ రైటర్ బెన్నీ పి. నాయరాంబలం. మలయాళంతోపాటు తమిళ్ చిత్ర పరిశ్రమలో పనిచేశారాయన. సినీ నేపథ్య కుటుంబం కావడంతో అన్నాకు బాల్యంలోనే నటనపై ఆసక్తి కలిగింది. చదువు పూర్తయిన అనంతరం.. మలయాళ సినిమా 'కుంబలంగి నైట్స్' (2019)తో తెరంగేట్రం చేశారు. ఉత్తమ పరిచయ నటిగా 'సైమా', 'కేరళ స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్' సహా పలు పురస్కారాలు అందుకున్నారు. కమర్షియల్‌గానూ ఆ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. చేసింది తక్కువ సినిమాలే అయినా అన్నింటిలోనూ తనదైన ముద్ర వేసుకొంది. ప్రతీ సినిమాకి ఏదో ఒక అవార్డు సొంతం చేసుకోవడం ఆమెకు అలవాటుగా మారింది. ఈ బ్యూటీ నటించిన 'కొట్టుక్కాళి' చిత్రం 74వ బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమవడం విశేషం. ఆమె నటించిన తొలి తమిళ్ సినిమా ఇదే. ఇప్పుడు 'కల్కి'తో తెలుగు ఆడియన్స్‌ను నేరుగా పలకరించనున్నారు. 'దర్శకుడు నాగ్ అశ్విన్ 'కల్కి' గురించి చెప్పగానే ఎంతో ఆనందించా. ఇప్పటివరకూ నేను సైన్స్ ఫిక్షన్ సినిమా చేయలేదు. ఆ డ్రీమ్ 'కల్కి'తో నెరవేరింది. ప్రభాస్ , అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి ప్రతిభావంతులతో కలిసి నటించడం ఎప్పటికీ మర్చిపోలేని జ్ఞాపకం. ఇందులో నేను పోషించిన పాత్ర చిన్నదే అయినా ప్రేక్షకులపై మంచి ప్రభావం చూపుతుందని ఓ ఇంటర్వ్యూలో ఆశాభావం వ్యక్తంచేశారు.

## ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా రజనీకాంత్



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్, దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో 'కూలీ' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా నుండి ఒక చిన్న ప్రచార వీడియోని కూడా ఆమధ్య ఒకటి విడుదల చేశారు. అయితే తాజా సమాచారం ప్రకారం రజినీకాంత్ ఈ సినిమాలో ఎటువంటి పాత్ర చెయ్యబోతున్నారు అనే విషయంపై లీక్ అయింది. ఆ లీకైన సమాచారం ప్రకారం రజినీకాంత్ ఈ సినిమాలో ఒక ఎన్ కౌంటర్ స్పెషలిస్టు పాత్రలో కనిపించనున్నారని తెలుస్తోంది. ఆసక్తికరం ఏంటంటే రజినీకాంత్ ఇంకో సినిమా 'వెట్టయ్యాన్' లో కూడా పోలీసు పాత్రలోనే రజినీకాంత్ కనపడనున్నారు అని అంటున్నారు. ఇదిలా ఉంటే, రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ సినిమాలో మలయాళం సూపర్ స్టార్ ఫహాద్ ఫాజిల్ కూడా ఒక ముఖ్యమైన పాత్రలో కనపడనున్నారని తెలుస్తోంది. ఈ పాత్ర అనుకున్న వెంటనే ఫహాద్ అయితే బాగుంటారు అని అతనికి వెంటనే కథ చెప్పడం జరిగిందని, ఫహాద్ చెయ్యడానికి అంగీకరించారని తెలిసింది. ఈ సినిమాలో రజినీకాంత్ ఎన్ కౌంటర్ స్పెషలిస్టు అయితే, అతనికి ఒక ఆధునిక సాంకేతిక ప్రత్యేక అధికారిగా రజినీకాంత్ వెన్నంటే వుండే పాత్రలో ఫహాద్ కనిపించనున్నారని తెలుస్తోంది. కేవలం రజినీకాంత్ ఇందులో కథానాయకుడిగా చేస్తున్నారని, ఫహాద్ ఈ పాత్ర వొప్పుకున్నట్టుగా తెలిసింది. ఈ సినిమా చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం అవుతుందని కూడా తెలుస్తోంది. ఫహాద్ ప్రస్తుతం 'పుష్ప 2' సినిమా చిత్రీకరణలో వున్నారు. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకి సుకుమార్ దర్శకుడు. ఈ సినిమాలో ఫహాద్ పోలీసు ఆఫీసరుగా కనిపించనున్నారు.

## కల్కి చిత్రానికి సెన్సార్ పూర్తి

### మూవీ రన్‌టైమ్ 180 నిముషాలు

ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పడుకోణె, దిషా పటాని లాంటి నటీనటులు నటించిన 'కల్కి 2898 ఏడి' సినిమా ఈనెల 27న విడుదలవుతున్న సంగతి తెలిసిందే. నాగ్ అశ్విన్ ఈ సినిమాకి దర్శకుడు. ఇది ఒక సైన్స్ ఫిక్షన్ కథ అని ముందే చెప్పారు. ద్వాపర యుగం అయిన తరువాత, కలియుగం తరువాత కొన్ని సంవత్సరాలు ఇలా మూడు ప్రదేశాల్లో జరిగియే కథలు చూపించటానికి ప్రయత్నం చేశారు దర్శకుడు. వాటికే కాంప్లెక్స్, కాశీ, శంబాలా అని ఇలా మూడు పేర్లు పెట్టి ఈ మూడు పట్టణాల్లో జరిగే సంఘటనలు చూపించినట్టుగా తెలుస్తోంది. ఈ సినిమా సెన్సారు కార్యక్రమాలు హైదరాబాదులో పూర్తయ్యాయి అని తెలుస్తోంది. ఈ సినిమాకి ముందుగా వాయిస్ ఓవర్ లో డిస్క్రిమినేషన్ ఇవ్వవలసిందిగా సెన్సారు సభ్యులు కోరినట్టుగా తెలిసింది. ఈ సినిమా కల్పిత కథ అని సెన్సారు సభ్యులు వెయ్యమన్నారు అని తెలిసింది. అలాగే ఈ కథలో సినిమా కోసం సినిమా లిబర్టీ తీసుకున్నారని, అంతేకానీ ఏ మతాన్ని కించపరచాలని ఉద్దేశం తమకి లేదని కూడా వెయ్యమన్నట్టుగా సినిమా చూసిన సెన్సార్ సభ్యులు చెప్పినట్టుగా తెలిసింది. అలాగే ఎక్కువగా కట్స్ ఏమీ లేకుండానే ఈ సినిమాకి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చినట్టుగా తెలిసింది. సర్టిఫికెట్‌లో ఈ సినిమా నిడివి 180 నిమిషాల 56 సెకండ్స్ వున్నట్టుగా తెలిసింది. 180 నిముషాలు అంటే మూడు గంటల పాటు ఈ సినిమా ఉంటుంది. ఇది ప్రభాస్ సినిమాలు అన్నిటికన్నా చాలా ఎక్కువ నిడివి వున్న సినిమా అని తెలుస్తోంది. ప్రభాస్ ముందు సినిమా 'ఆదిపురుష్' నిడివి 179 నిముషాలు ఉంటే, ప్రభాస్ ఇంకో సినిమా 'సలార్' సినిమా నిడివి 175 నిముషాలు ఉంటుంది. ఇంకో సినిమా 'సాహో' కూడా 171 నిముషాల నిడివి వుంది. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'బాహుబలి', 'బాహుబలి 2' సినిమాలు కూడా వరసగా 159, 168 నిముషాల నిడివి ఉంటుంది. ఇప్పుడు వచ్చిన 'కల్కి 2898ఏడి' ఇప్పటివరకు విడుదలైన ప్రభాస్ సినిమాలలో ఎక్కువ నిడివి కలిగిన చిత్రంగా వుంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741